ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 238 పేజీలు : 10+4 వెల : 6.50

నేడు టెట్ ఫలితాలు ఉ॥ 10 తర్వాత అప్‌లోడ్ 3లో
30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: మోడీ 5లో



## 'ఫాల్కే' వహీదా

నాటి మేటినటి వహీదా రెహ్మాన్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

### భారతీయ సినిమాకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం

### 'పద్మభూషణ్' అందుకున్న జాతీయ నటి

### మహిళా బిల్లు ఆమోదించిన తరుణంలో మహిళకు ఫాల్కే అవార్డు విశేషం: కేంద్రమంత్రి అనురాగ్ ఠాకుర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** ప్రముఖ నటి వహీదారెహ్మాన్ 2021 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపిక అయ్యారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారతీయ సినిమాకు చేసిన విశిష్ట సేవలకు గాను వహీదారెహ్మాన్‌ను ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. చారిత్రక మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించిన తరుణంలోనే ఫాల్కే అవార్డుకు వహీదా రెహమాన్ ఎంపిక కావడం గర్వకారణమని ఒక ట్వీట్‌లో అభినందనలు తెలిపారు. వహీదారెహ్మాన్‌కు దాదాసాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. భారతీయ సినిమాకు ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ప్యాసా, కాగజ్‌కాఫూల్, చౌదిని కా చాంద్, సాహెబ్ బీబీ ఔర్ గులామ్, గైడ్, ఖామోసి వంటి పలు హిందీ చిత్రాలు చేశారు. ≫2

# విషంచిమ్మిన మోడీ

### పాలమూరుకు ఏం చేశారని వస్తున్నారు?

### అక్కడ అడుగుపెట్టే నైతిక హక్కు ఎక్కడిది?

### తమిళిసై గవర్నర్‌గా అన్‌ఫిట్, అసలు గవర్నర్ పోస్టు అవసరమా?: మీడియాతో మంత్రి కెటిఆర్



మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్26:** అమృతకాల సమావేశాల్లో ప్రధాని మోడీ తెలంగాణపై ఎందుకు విషం చిమ్మారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. తెలంగాణ అంటే చాలు.. బిజెపినేతలు విషం చిమ్ముతారని మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో గవర్నర్‌కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రవణ్, సత్యనారాయణలతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. అక్టోబర్ 1న మోదీ తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయనకు కొన్ని ప్రశ్నలు వేశారు. పాలమూరుకు ఏం చేశారని సభకు వస్తున్నారని నిలదీశారు. పాలమూరులో అడుగుపెట్టే నైతిక హక్కు మోడీకి లేదని వ్యాఖ్యానించారు. పదే పదే తెలంగాణ ఏర్పాటును మోదీ కించపరుస్తున్నారని, తెలంగాణపై పగబట్టినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని పదే పదే అంటున్నారని,14 ఏళ్ల కెసిఆర్ పోరాడితే తెలంగాణ వచ్చిందన్నారు.ప్రధాని చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ప్రజలకు తప్పకుండా వివరణ ఇవ్వాల్సిందే అని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి అనుమతులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, పాలమూరు పచ్చబడుతుంటే బిజెపి నేతల కళ్లు మండుతున్నాయని కెటిఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటుపై మోదీ ఎందుకు నిత్యం విషం చిమ్ముతున్నారు? సందర్భం లేకుండా ప్రతిసారి పగబట్టినట్లు మాట్లాడారన్నారు. పాలమూరులో కాలు పెట్టే నైతిక హక్కు ప్రధాని మోడీకి లేదన్నారు. నదీ జలాల్లో వాటా తేల్చాలని కెసిఆర్ అడిగి పదేళ్లు అయిందని, సిఎం అయిన నెల రోజుల్లోనే కెసిఆర్... మోదీని కలిసి విజ్ఞప్తి చేశారన్నారు. కృష్ణా జలాల్లో వాటా తేల్చే తీరిక ప్రధాని మోడీకి లేదా? అని ప్రశ్నించారు. అమరావతికి తట్టెడు మట్టి,తొట్టెడు నీళ్ల మాత్రమే ఇచ్చారని, ఖాళీ చేతులతో వచ్చి ఖాళీ చేతులతో వెళ్లడం మోడీకి అలవాటేనని వ్యాఖ్యానించారు. ఈసారి కూడా అసెంబ్లీలో 110 స్థానాల్లో బిజెపికి డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమన్నారు. తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇవ్వాలని అడిగామన్నారు. తొమ్మిదిన్నరేళ్ల తర్వాత అయినా ప్రధాని మోడీ పాప ≫2

## చంద్రబాబు అరెస్టయితే ఇక్కడ ధర్నాలెందుకు?

### హైదరాబాద్ ఐటి ఇండస్ట్రీని డిస్టర్బ్ చేయకండి: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్26:** ఆంధ్రప్రదేశ్‌లో రెండు పార్టీల మధ్య యుద్ధం జరుగుతోంది. ఆ రాష్ట్ర పంచాయతీలకు తెలంగాణను వేదిక కానివ్వం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన సందర్భంగా చంద్రబాబు అరెస్ట్ ఏపీకి చెందిన రాజకీయ సమస్య... చంద్రబాబు అరెస్ట్‌తో తెలంగాణకు ≫2



మంగళవారం మీడియాతో కవిత

## కవితకు 'సుప్రీం'లో ఊరట

### నవంబర్ 20 దాకా విచారణకు పిలవొద్దని ఇడికి ఆదేశం

### ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మహిళలను విచారించే పద్ధతిసరిగ్గాలేదని పేర్కొంటూ కవిత సుప్రీం కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఇంతకు ముందు పలుమార్లు కవితను లిక్కర్ స్కాంలో విచారించిన ఈడీ తాజాగా ఈ నెల 15వ తేదీన మరోదఫా విచారణకు రమ్మని కోరడం, దీనిపై కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం కవిత పిటిషన్‌పై ≫2

### 28 వేల మంది పోలీసులతో

## నిమజ్జనం బందోబస్తు



హైదరాబాద్‌లో గణేశ నిమజ్జనం సాగే మార్గాన్ని పరిశీలిస్తున్న సిపి ఆనంద్ బృందం

### ఊరేగింపు సాగే మార్గాన్ని పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారుల బృందం

### సిబ్బందికి సూచనలు చేసిన కొత్వాల్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గురువారం జరిగే గణేష్ నిమజ్జన ముగింపు వేడుకలకు పోలీసు, పౌర విభాగాలు భారీ ఏర్పాట్లు చేశాయి. జంట నగరాలలో దశాబ్దాలుగా కొనసాగుతున్న నిమజ్జనం ఊరేగింపు మార్గాన్ని సిటీ కొత్వాల్ ఆనంద్ ఆయన డిప్యూటీలుగా వున్న అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), సుధీర్ బాబు (ట్రాఫిక్), విశ్వప్రసాద్ (ఎస్‌బి), సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు తదితరులు మంగళవారం పరిశీలించారు. శివార్లలోని బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు 19 కిలోమీటర్ల రోడ్డు మార్గాన్ని కమిషనర్ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం నగరంలోకి ప్రవేశించే చాంద్రాయణగుట్ట నుంచి అలియాబాద్, చార్మినార్, మదీనా, అఫ్జల్‌గంజ్, బేగం బజార్, మోజంజాహీ మార్కెట్, అబి డ్స్, లిబర్టి తెలుగుతల్లి ఫ్లై ఓవర్, సచివాలయం, ట్యాంక్‌బండ్, పీపుల్స్ ప్లాజా వరకు గల మార్గాలలో ఆయా ప్రాంతాల డిసిపిలు, ఎసిపిలతో కమిషనర్ రహదారు లపైనే సమావేశమై సూచనలు చేశారు. నిమజ్జనం రోజున ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలు నిమజ్జనం కోసం తరలివచ్చే సమయంలో రహదారులపై వున్న కరెంటు వైర్లతో సహా భారీ చెట్లనుంచి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. నిమజ్జనం రోజున ట్యాంక్‌బండ్ వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే వీలున్నందున ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన ఆదేశించారు. నిమజ్జనం సాఫీగా సాగేందుకు 25,694 మంది పోలీసు బలగాలతో పాటు 125 ప్లాటూన్ల సాయుధ బలగాలను రంగంలో దించామని కమిషనర్ వెల్లడించారు. దీంతో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌కు చెందిన మూడు కంపెనీలు, మరికొంత కేంద్ర బలగాలు రంగంలో దిగాయని, ఐదు డ్రోన్ బృందాలు నిరంతరం పహారా కాస్తాయని కమిషనర్ తెలిపారు. కాగా నిమజ్జనం సాఫీగా సాగేందుకు వీలుగా 18 జంక్షన్లను గుర్తించినట్లు ఈ జంక్షన్లలో 24 గంటల పాటు షిఫ్టుల వారిగా పోలీసులు బందోబస్తులో వుంటారని ఆయన తెలిపారు. నిమజ్జనం సాగే మార్గాలలో ఇప్పటికే సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా నిరంతరం కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తామని ఆయన తెలిపారు. అసాంఘీక శక్తులను గుర్తించేందుకు పోలీసు జాగిలాలను రంగంలో దించుతామని, స్నాచర్లు, చిల్లర దొంగల భరతం పట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను నియమించామని, మహిళల రక్షణకు షీబృందాలు వుంటాయని ఆనంద్ తెలిపారు. పోలీసుతో పాటు బల్దియా, హెచ్ఎండిఎ, ట్రాన్స్‌కో, వాటర్ వర్క్స్, ఆర్టీఎ, వైద్య, ఆరోగ్య విభా గంతో కలిసి కమాండ్ కంట్రోల్‌లో జాయింట్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగిందని, 28న ఉదయం నుంచి నిమజ్జనం ముగిసేవరకు పనిచేస్తుందని ఆయన తెలిపారు. కాగా నిమజ్జనం రోజున ప్రజలు పోలీసులకు సహకరించాలని కమిషనర్ కోరారు.

## అలకలు.. బుజ్జగింపులు

### కుమారులకు టిక్కెట్ల కోసం సీనియర్ నేత జానారెడ్డి అలక

### బుజ్జగించిన మాణిక్ ఠాక్రే, రేవంత్

### అసెంబ్లీలో 34 టిక్కెట్లు కోరుతున్న బిసి నేతలు

### అధిష్ఠానంపై ఒత్తిడికోసం ఢిల్లీకి విహెచ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్‌లో టికెట్ల పంచాయతీ ముదురుతోన్నది. తెలంగాణ సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి తన కుమారుల టికెట్ల కోసం అలక వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జానారెడ్డి ఇంటికి వెళ్ళి మంగళవారం బుజ్జగించారు. త్వరలో జరుగబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో తన కుమారులను ఇద్దరిని పోటీకి నిలిపి వారి రాజకీయ భవిష్యత్‌కు మార్గం సుగమం చేయాలని జానారెడ్డి భావిస్తున్నారు. ఇందులో భాగంగా నాగార్జునసాగర్ నుంచి జయవీర్‌రెడ్డిని మిర్యాలగూడా నియోజకవర్గం నుంచి రఘువీర్‌రెడ్డి ఎన్నికల బరిలో నిలుపాలని ఆయన ఆశించారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తెరపైకి తెచ్చి తెలంగాణలో తమ ప్రత్యర్థులను ఇరుకునపెడుతున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరికి టికెట్టు నిరాకరణకు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ మినహాయింపు నియమావళి జానారెడ్డికి వర్తించినప్పటికి బిసి నినాదం మిర్యాలగూడ టికెట్టు పొందడానికి ఆటంకపరుస్తున్నది. జానారెడ్డి సొంత నియోజకవర్గం నాగార్జునసాగర్ కావడంతో జయవీర్‌కు ఈ నియోజక వర్గం టికెట్టు కేటాయించడానికి ఏలాంటి అభ్యంతరం లేదు. అయితే రఘువీర్‌రెడ్డి విషయంలో స్క్రీనింగ్ కమిటి మోకాలడ్డు పెట్టింది. దీనితో జానారెడ్డి అలకవహించడంతో ఆయన ఇంటికి కాంగ్రెస్ నాయకులు చేరుకొని మిర్యాలగూడ టికెట్టుకు బదులు పార్లమెంటు అభ్యర్థిగా ఎంపిక చేస్తామని హామి ఇస్తున్నారు. సూర్యాపేట నుంచి పటేల్ రమేష్ టికెట్టు కోసం పట్టుపడుతున్నారు. ఇది ఇలా వుంటే ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అనుసరించి ప్రతి పార్లమెంటుకు రెండు నియోజకవర్గాలను బిసిలకు కేటాయించాలని రేవంత్‌కు వినతి పత్రం అందజేశారు. పొన్నంప్రభాకర్, మహేష్‌కుమార్‌గౌడ్,అంజన్‌కుమార్ యాదవ్, షబ్బీర్ అలీలు రేవంత్ ఇంటికి వెళ్ళారు.స్క్రీనింగ్ కమిటీ వడబోత తరువాత 57 మంది బిసిలు పూర్తిగా పోటీకి అర్హులైన అభ్యర్థులుగా గుర్తించారని అయితే కనీసం 40 సీట్లు మాకు కేటాయించాలని వారు రేవంత్‌ను కోరారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ ఒత్తిడి పెరుగుతున్న కొద్ది కాంగ్రెస్‌లో ఎవరి సీటు గల్లంతు అవుతుందో అనిశ్చితి పెరుగుతుంది. ఇప్పటికే బిసిలు సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్కను కలిసి విన్నవించారు. ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ మాణిక్ రావ్ ఠాక్రే ను కూడా కలిసి బిసిలు విన్నపాలు చేశారు. ఇక బుధవారం బిసి నాయకులు తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ, పొన్నంప్రభాకర్, పొన్నాలలక్ష్మయ్య, అంజన్‌కుమార్ యాదవ్, గంటా రాములు యాదవ్ ఢిల్లీకి వెళ్ళి బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి కోరుతారు.అదేవిధంగా ఏఐసిసి కార్యదర్శి కెసివేణుగోపాల్‌కు వినతిపత్రం ఇస్తారు. సోనియా,రాహుల్‌ను ≫2



రియాన్ష్‌రెడ్డి (ఫైల్)

### 35వ అంతస్థు పైనుంచి దూకి

## టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

### ఆన్‌లైన్ గేమ్స్ కారణం?

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రాయదుర్గంలోని మైహోం భుజాలో గల 35వ అంతస్థు నుంచి దూకి ఓ 10వ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు వ్యక్తిగత కారణాలతో చనిపోతున్నానని తల్లికి ఫోన్‌లో మెసేజ్ చేసిన బాలుడు తాను నివాసం ఉంటున్న గేటెడ్ కమ్యూనిటీలో మరో భవనం మీద నుంచి కిందకు దూకి తనువు చాలించాడు. బాలుడి మృతికి ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసగా మారి, చదువుల్లో దృష్టి కేంద్రీకరించకపోవడంతో మనస్థాపానికిగురై ఆత్మహత్య చేసుకొని ఉంటాడనే అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. రాయదుర్గం ≫2

## మీ రూల్స్ మీరే పాటించరా?

### గ్రూప్-1 పరీక్షలో బయోమెట్రిక్ ఎందుకు వాడలేదని ప్రశ్నించిన హైకోర్టు

### పూర్తి వివరాలతో రావాలని టిఎస్‌పిఎస్‌సిని ఆదేశించిన డివిజన్ బెంచి




**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్‌ను ఎందుకు వాడలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ)ని ప్రశ్నించింది. మీ నోటిఫికేషన్‌ను మీరే అమలు చేయకపోతే ఎలా? అంటూ ప్రశ్నించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దుపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీఎస్‌పీఎస్‌సీ సోమవారం హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం విచారణ చేపడతామని చెప్పిన నేపథ్యంలో మంగళవారం హైకోర్టు డివిజన్ బెంచ్ విచారణ ప్రారంభించినప్పటికీ పూర్తి వివరాలు సమర్పించాలంటూ నేటి(బుధవారం)కి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ ఎందుకు ఉపయోగించలేదని డివిజన్ బెంచ్ ప్రశ్నించింది. ఇందుకు ఏజీసమాధానమిస్తూ సాంకేతిక కారణాలవల్లనే బయోమెట్రిక్‌ను అమలు చేయలేకపోయామని తెలిపారు.బయోమెట్రిక్ పాటించకపోవడం వల్ల అభ్యర్థులకు నష్టం లేదని చెప్పారు. అదొక్కటే కారణం చూపిం.. మొత్తం పరీక్షను రద్దు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. పరీక్ష రద్దుతో 2 లక్షల మంది విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. బయోమెట్రిక్ అమలు చేయడంవల్ల ఇబ్బందులేమిటని కమిషన్‌ను డివిజన్ బెంచ్ ప్రశ్నించింది. గతంలో అలా అమలు చేసిన పరీక్షల వివరాలను కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టు బయోమెట్రిక్ ఎందుకు అమలు చేయలేదన్న ధర్మాసనం.. మీ నోటిఫికేషన్‌ను మీరే అమలు చేయకపోతే ఎలా అని నిలదీసింది. ఇప్పటికే ఒకసారి పరీక్ష రద్ధయిన నేపథ్యంలో మరింత జాగ్రత్తగా ఉండాలి కదా అని ధర్మాసనం పేర్కొంది. నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత టీఎస్‌పీఎస్‌సీకి ఉందున్న హైకోర్టు.. అభ్యర్థుల భవిష్యత్తు, కమిషన్ ప్రతిష్ట ప్రశ్నార్థకంగా మారాయని ధర్మాసనం పేర్కొంది. పరీక్షకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని ఏజీని డివిజన్ బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణను నేటికి వాయిదా వేసింది.

## వచ్చే 1,3 తేదీల్లో మోడీ తెలంగాణ పర్యటన

### నిజామాబాద్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కిషన్‌రెడ్డి

2లో



### చంద్రబాబు 'క్వాష్'పై

## నేడు 'సుప్రీం' విచారణ

### ఎసిబికోర్టు విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితునిగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబునాయుడి క్వాష్ పిటిషన్ భారత అత్యున్నత న్యాయస్థానం ఈ నెల 27న విచారిస్తుంది.చంద్రబాబు తరపు న్యాయవాదులు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్ఎల్‌పీ)ని బుధవారం విచారించడానికి అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నిర్ణయం తీసుకున్నారు.ఎస్ఎల్‌పీని వాస్తవానికి నిన్న మెన్షన్ చేసేందుకు అనుమతినివ్వాలని సుప్రీం కోర్టును చంద్రబాబు న్యాయమూర్తి సిద్ధార్ద్ లూథ్రా అభ్యర్ధించారు. చంద్రబాబుపై ఏపీ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని సీజెఐ దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సీజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు.ఈ నెల 8న ఆయనను అరెస్ట్ చేసారని లూథ్రా ఆయనకు తెలిపారు.అయితే కేసును రేపు మెన్షన్ చేయాలని సీజెఐ ఆయనకు సూచించారు.మంగళవారం సుప్రీం కోర్టులో చంద్రబాబు కేసు మెన్షన్ కాకపోవడంతో తొలుత సందిగ్ధత నెలకుంది.దాంతో సీజెఐ దృష్టికి చంద్రబాబు క్వాష్ పిటిషన్‌కు మెన్షన్ మెమోను దాఖలు చేసినట్లు వివరించారు.కేసు విచారణ అత్యవసరంగా చేయాలని కోరారు.వారి అభ్యర్ధన మేరకు బుధవారం కేసు విచారణకు సీజెఐ అంగీకరించారు.ఈ పిటిషన్ విచారణ ఏ బెంచ్ పరిధిలోకి వస్తుందో ఈ సాయంత్రానికి వెల్లడి అయ్యే అవకాశం ఉంది.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కాగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెయిల్,కస్టడీ పిటిషన్లపై విచారణకు విజయవాడ ఏసీబీ కోర్టు బుధవారానికి వాయిదా వేసింది.ఈ కేసును ఇప్పటి వరకు విచారిస్తున్న న్యాయవాది ఒక రోజు శెలవుపై వెళ్ళారు,దాంతో ఆమె స్ధానంలో మెట్రోపాలిటన్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి ఇన్‌చార్జీ బాధ్యతలు తీసుకున్నారు.మంగళవారం ఈ కేసు విచారణకు వచ్చిన సందర్భంలో ఇన్‌చారీ ≫2



‘రోజ్‌గార్ మేళా’ సందర్భంగా మంగళవారం చెన్నైలో అర్హులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

# ‘ఫాల్కే’ వహీదా

≫ అయిదు దశాబ్దాల నట చరిత్రలో ఎన్నో గొప్ప పాత్రలు చేశారు. ఆమె నటించిన రేహ్మా ఔర్ షెర చిత్రానికి జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు వచ్చింది. పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు ఆమెను వరించాయి. కఠోర పరిశ్రమ, వృత్తి నిబద్ధతతో భారతీయ మహిళా శక్తిని వహీదా చాటుకున్నారు. నారీ శక్తి వందన్ బిల్లును పార్లమెంటు ఆమోదించిన తరుణంలోనే ఆమెకు జీవిత సాఫల్య పురస్కారం రావడం అందరూ గర్వించదగిన విషయం. సినిమాలు, ఫొటోగ్రఫీ, సమాజసేవ వంటి రంగాలలోనూ వహిదా తమ ప్రతిభను, సేవాభావాన్ని చాటుకున్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు పేరు ప్రతిష్టలు తెచ్చిన వారిలో ఒకరైన వహిదా రెహ్మాన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేసుకుంటున్నాను అని అనురాగ్ ఠాకూర్ తన ట్వీట్‌లో తెలిపారు. వహీదా రెహ్మాన్‌కు ఈ ఏడాది చివర్లో దాదాసాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఆమెకు ముందు భారత చలనచిత్ర పరిశ్రమ నుంచి ఆశాపరేఖ్ ఈ అవార్డును అందుకున్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు: లోకేశ్‌ను ఎ- 14గా చేర్చిన సిఐడి

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను సీఐడీ నిందితునిగా నిర్ధారించింది.ఈ కేసులో ఆయన ప్రమేయాన్ని,అధికార దుర్వినియోగాన్ని ఉటంకిస్తూ సంబంధిత విచారణ పరిధిలో 14వ నిందితుడిగా చేర్చింది.ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను సీఐడీ కోర్టులో అధికారులు మెమోగా ఫైల్ చేస్తున్నారు.ఈ కేసులో ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిందితునిగా ఉన్నారు.అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి మంత్రి పి,నారాయణతో కలిసి చంద్రబాబు అవినీతికి పాల్పడ్డా రని సీఐడీ ఆరోపణ.ఆయనపై పీటీ వారెంట్ ఏసీబీ కోర్టులో పెండింగ్‌లో ఉంది.ఈ కేసులో నిందితునిగా ఉన్న నారాయణ హైకోర్టు క్వాష్ పిటిషన్ వేసారు.విచారణను అక్టోబరు3కు హైకోర్టు వాయిదా వేసింది.ఈ క్రమంలో ఇన్నర్‌రింగ్‌లో అక్రమాల పరిధిలో విచారణ చేస్తున్నట్లు సీఐడీ ప్రకటించారు.ఇప్పుడు ఆయనను నిందితునిగా ఈ కేసులో చేరుస్తూ కోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. ప్రస్తుతం లోకేష్ తన తండ్రి కేసు విషయమై న్యాయవాదులతో సమాలోచనలు చేస్తూ ఢిల్లీలో ఉన్నారు.లోకేష్ తాను వారం రోజుల తరువాత ఆపేసిన యువగళం పాదయాత్రను ప్రారంభిస్తానని ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఆయనపై ఇన్నర్ రింగ్‌రోడ్డు అక్రమాల వ్యవహారంలో నిందితునిగా చేరుస్తూ కోర్టులో పిటిషన్ నమోదు చేసింది. ఈ అంశంపై ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసేందుకు లోకేష్ తరపు న్యాయవాదులు ప్రయత్నిస్తున్నారు.

# వచ్చే 1,3 తేదీల్లో ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన

## నిజామాబాద్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్26:** ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. అక్టోబర్ 1,3 తేదీల్లో ఆయన పర్యటనకు సంబంధించి బిజెపి నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 1న మహబూబ్‌నగర్,3వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్న ప్రధాని అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. తెలంగాణలో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల సమర శంఖాన్ని పూరించనున్నట్లు సమాచారం. అక్టోబర్ 1న మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రధాని మోడీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,ప్రారంభోత్స వాలు చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మహబూబ్‌నగర్‌కు వెళ్తారు. భూత్పూర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగు పయనమవుతారు.అయితే,ప్రధాని మోడీ అక్టోబర్ 3న తెలంగాణలో పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా తెలియరాలేదు. మరోవైపు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం నిజామాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రధాని సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. జీజీ గ్రౌండ్‌లో ప్రధాని మోడీ సభ ఉండవచ్చునని తెలుస్తోంది.

# కవితకు ‘సుప్రీం’లో ఊరట

≫ జరిగిన విచారణకు ప్రాముఖ్యత ఏర్పడింది. తన పిటిషన్‌తో పాటు నళిని చిదంబరం సహా పలు ఉదంతాలను కవిత సుప్రీం కోర్టుకు సమర్పించారు. కాగా కవిత పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అక్టోబర్ 18వ తేదీన మనీ లాండరింగ్ నిరోధక చట్టానికి సంబంధించిన కేసుల ప్రత్యేక విచారణ జరగనున్న నేపథ్యంలో వాటి విచారణ పూర్తయిన తరువాతే ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచార ణను పరిశీలిస్తామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పటి వరకు కవిత విచారణ విషయంలో ప్రస్తుతం అమల్లో వున్న మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయని ధర్మా సనం వెల్లడించింది. మహిళలను విచారణకు పిలవరాదని అనడం సరికాదని, అయితే రక్షణ వుండాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. కాగా సుప్రీం ధర్మాసనం ఆదేశా ల మేరకు నవంబర్ 20వ తేదీ వరకు కవితను విచారణకు పిలవబోమని ఈడీ తరపు న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు. మహిళల విచారణ సందర్భంగా ఈడీ అ ధికారులు ఎక్కడా చట్టాలను ఉల్లంఘించలేదని, నిబంధనలను బేఖాతరు చేయలేదని ఆయన తెలిపారు. లిక్కర్ స్కాం ఢి ల్లీలో జరగడం, దీనికి సంబంధించిన పత్రాల న్నీ ఇక్కడే వుండడం వల్లే విచారణ ఢిల్లీలో సాగుతోందని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు.

# టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

≫ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ ఆవరణలోని మైహోం భుజా గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంటు హెచ్ బ్లాక్ 6వ అంతస్థులోని ప్లాట్‌నెంబరు 604లో ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి తన కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. సురేష్‌కుమార్ ముంబయిలోని ఓ సంస్థలో ఫైనాన్షియల్ ఎనలిస్టుగా పనిచేస్తూ గత సంవత్సరం క్రితం నగరానికి వచ్చి మైహోం భుజాలో నివాసం ఉంటున్నాడు. నగరంలో సురేష్‌రెడ్డి భార్య స్వరూప, ఇద్దరు కుమారులు నివాసం ఉంటుండగా, సురేష్‌రెడ్డి వారాంతాల్లో, అవసరమైన సమయంలో ముంబయి నుంచి వచ్చి కుటుంబంతో గడిపి వెళ్తుంటాడు. కాగా సురేష్‌రెడ్డి పెద్దకుమారుడు ఎం.రియాన్ష్‌రెడ్డి(14) ఖాజాగూడలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 10వ తరగది చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం 7.45 గంటల ప్రాంతంలో రియాన్ష్‌రెడ్డి ప్లాట్ నుంచి బయటకు వెళ్లి తన తల్లి ఫోన్‌కు వ్యక్తిగత కారణాలతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని మెసేజ్ పెట్టి అద ృశ్యమయ్యాడు. మెసేజ్ చూసిన తల్లి స్వరూప మైహోం పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టినా, స్నేహితులను సంప్రదించినా ఫలితం లేకపోయింది. దీంతో వెంటనే తండ్రి సురేష్‌రెడ్డికి ఫోన్ చేయడంతో పాటు రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించింది. రాయదుర్గం పోలీసులు మైహోం భుజాకు చేరుకొని అన్ని గేట్ల సిసి కెమెరాలను పరిశీలించారు. రియాన్ష్‌రెడ్డి బయటకు వెళ్లినట్లు ఆధారాలు లభించకపోవడంతో అపార్టుమెంటు సరిసరాల్లో గాలింపు చేపట్టారు. రియాన్ష్‌రెడ్డి తాము నివాసం ఉంటున్న హెచ్ బ్లాక్ నుంచి జె బ్లాక్‌వెళ్లి, 35వ అంతస్థుకు లిఫ్టులో వెళ్లి అక్కడి నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. జె బ్లాక్ పక్కనే ఉన్న డక్ యార్డ్‌లో రియాన్ష్‌రెడ్డి తల ఛిద్రమై మ ృతదేహం లభించింది. మరోవైపు భార్య ఇచ్చిన సమాచారంతో ముంబయిలో ఉన్న సురేష్‌రెడ్డి సైతం హుటాహుటిన నగరానికి చేరుకున్నాడు. రాయదుర్గం పోలీసులు పంచనామా నిర్వహించి, రియాన్ష్ మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రియాన్ష్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, ప్రాథమిక విచారణలో చదువుల్లో ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకొని ఉంటాడని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రియాన్ష్ స్నేహితులు, టీచర్లు, కుటుంబ సభ్యులను పూర్తి స్థాయిలో విచారిస్తే ఆత్మహత్యకు గల కారణాలు తెలుస్తాయని మాదాపూర్ ఏసిపి తెలిపారు. మరోవైపు గతకొంత కాలంగా ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడిన రియాన్ష్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసగా మారాడని, అందులో భాగంగానే చదువులపై శ్రద్ధ చూపకపోవడంతో తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకొని ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# సిఎం కెసిఆర్‌కు స్వల్ప అస్వస్థత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్26:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. గత వారం రోజులుగా వైరల్ ఫీవర్,దగ్గుతో బాధపడుతున్నారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఈమేరకు మంగళవారం సోషల్ మీడియా అనుసంధాన వేదిక ద్వారా వెల్లడించారు. సిఎం కెసిఆర్‌కు ఇంటి వద్దనే వైద్యులు చికిత్స అందిస్తున్నారని, ఆయన ఆరోగ్యాన్ని వైద్యుల బృందం నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. కొద్దిరోజుల్లోనే ఆయన కోలుకొని సాధారణ స్థితికి చేరుకుంటారని వైద్యులు చెప్పారని కెటిఆర్ ట్వీట్ చేశారు.



జల్ జిలాని ఏకాదశి సందర్భంగా మంగళవారం సూరత్‌లోని స్వామినారాయణ్ గురుకులంలో స్వామి వారికి పవిత్ర స్నానం నిర్వహించిన దృశ్యం

# విషంచిమ్మిన మోడీ

≫ పరిహారం చేసుకోవాలని సూచించారు. పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం తెలంగాణలో మేజర్ ప్రాజెక్టులు అని, ఒకటి కృష్ణా నదిపై మరొకటి గోదావరి నదిపై ఉన్నాయని, ఈ రెండింటిలో ఎక్కడానినైనా జాతీయ హోదా ఇవ్వండీ అని ప్రధానిని కోరామన్నారు. జాతీయ హోదాపై ఒక్క మాట కూడా మాట్లాడరని,కానీ పక్కనే ఉన్న కర్ణాటకలో అప్పర్ భద్రకు,కెంబెత్వాకు,ఏపీలో పోలవరం ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చి పాలమూరును మాత్రం పక్కన బెట్టారన్నారు. తెలంగాణ జాతిని దగా చేసిన బిజెపికిమ పుట్టగతులుండవని హెచ్చరించారు.

**గవర్నర్ పదవికి తమిళిసై అర్హురాలు కాదు**

ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తులనే ఎమ్మెల్సీలుగా కేబినెట్ సిఫార్సు చేసిందన్నారు. గవర్నర్ మనసుతో ఆలోచించి ఉంటే తిరస్కరించేవారు కాదని, రాజకీయాల్లో ఉన్నవారిని సిఫారసు చేయొద్దని గవర్నర్ అన్నారు. ఈ నియమం ఆమెకు వర్తించదా? గవర్నర్ అయ్యే ముందు వరకు తమిళిసై తమిళనాడు బిజెపి అధ్యక్షురాలిగా ఉన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న వారు గవర్నర్‌గా వ్యవహరించకూడదని సర్కారియా కమిషన్ స్పష్టంగా చెప్పిందన్నారు. గవర్నర్లు మోదీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని, జోతిరాధిత్య సింధియా కూడా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.గవర్నర్ ఇప్పటికీ బిజెపి నేతగా వ్యవహరించట్లేదా? తెలంగాణలోని కాదు అన్ని రాష్ట్రాల్లోనూ గవర్నర్లు మోదీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. మీకో న్యాయం ఇతరులకో న్యాయమా? గవర్నర్ పదవికి తమిళిసై అర్హురాలు కాదు, ఆమె ఈ పదవికి అన్‌ఫిట్ అని వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు చెందిన ఇద్దరు వ్యక్తులను శాసనమండలికి తీసుకొస్తామంటే మీకేంటీ ఇబ్బంది. ఎవరు అర్హులు. ఎవరు అనర్హులో?ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం? అని కెటిఆర్ అన్నారు. ఆమె ఒక గవర్నర్‌లా కాకుండా మోడీ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల హడావుడి మొదలైన తర్వాత వీరి హడావుడి మరీ ఎక్కువైందన్నారు. ఈ దేశంలో గవర్నర్ పోస్టు అవసరమా? అని కెటిఆర్ ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలను అప్రతిష్టపాటు చేయడం సరికాదన్నారు.మ జాతీయ పార్టీలుగా చెప్పుకునే కాంగ్రెస్,బిజెపికి ఒక నీతి, పరస్పరం సహకరించుకుంటాయని, కర్ణాటకలో కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్సీలుగా చేయడంలో అక్కడ బిజెపి గవర్నర్ సహకరించారన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణపై పగబట్టాయన్నారు.

# చంద్రబాబు అరెస్టయితే ఇక్కడ ధర్నాలెందుకు?

≫ సంబంధం లేదు అని తేల్చి చెప్పారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే హైదరాబాద్‌లో ఆందోళనలు ఏంటీ? చంద్రబాబు అరెస్ట్‌పై విజయవాడ, రాజమండ్రి, అమరావతిలో ఆందోళనలు చేసుకోవాలి అని స్పష్టం చేశారు. ఆంధ్రాలో పంచాయతీ... ఆంధ్రాలో తేల్చుకోవాలి అని కెటిఆర్ సూచించారు. హైదరాబాద్‌లో ఆందోళనలకు అనుమతిపై లోకేశ్ ఓ మిత్రుడి ద్వారా తనకు ఫోన్ చేయించి అడిగారని కెటిఆర్ తెలిపారు. ఒకరికి అనుమతిస్తే వేరే పార్టీకి అనుమతి ఇవ్వాల్సి వస్తుందని చెప్పారు. పోటా పోటీ ఆందోళనలు జరిగితే శాంతి భద్రతల పరిస్థితి ఏంటీ? అని ప్రశ్నించారు. వేల మంది ఆంధ్రా సోదరులు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నారని,హైదరాబాద్‌లో ఐటీ దెబ్బ తినకూడదని మేం ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఐటీ సెక్టార్‌లో ఆందోళనలు జరగలేదని కెటిఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ వాసులను టిడిపి,వైసీపీ ఇబ్బంది పెట్టడం సరికాదని కెటిఆర్ అన్నారు. వైసీపీ, టిడిపికి తెలంగాణలో ప్రాతినిధ్యం లేదని, తెలంగాణలో అన్ని ప్రాంతాల వారు కలిసిమెలిసి ఉంటున్నారని పేర్కొన్నారు. మా పార్టీ నేతలు స్పందిస్తే అది వారి వ్యక్తిగత అభిప్రాయం, మేం తటస్థంగా ఉంటున్నామని తెలిపారు. నేను లోకేశ్,జగన్,పవన్‌కు మిత్రుడిని అని కెటిఆర్ తెలిపారు. ఏపీలోని రెండు రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశమైతే ఇక్కడ ర్యాలీలు చేయడం ఏంటని ప్రశ్నించినట్లు తెలిపారు. ఇక్కడ ర్యాలీలు ఎందుకు... ఏపీలో చేసుకోండి అని కెటిఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ డిస్టర్బ్ కావడానికి వీల్లేదని, తెలంగాణలో వద్దు, ఏపీలో చేసుకోమన్నానని వెల్లడించారు. ఇక్కడి ఉద్యోగులు అవసర రాజకీయాల్లోకి వచ్చి కెరియార్ పాడు చేసుకోవద్దని, తెలంగాణకు ఏపీ రాజకీయాలు తెచ్చి అంటించొద్దని కోరారు. రాజకీయాల కంటే శాంతిభద్రతలే మాకు ముఖ్యమని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

**27-9-2023, బుధవారం**
**శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్లపక్షం**
త్రయోదశి రా.10.07,
ధనిష్ఠ ఉ.9.02, శతభిష తె.5.29,
వ.మ.1.33-2.59,
దు.ఉ.11.34-12.22,
శుభసమయం - ఉ.6.00-6.40,
రాహుకాలం - మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు. సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది.

**వృషభం :** ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు అమలు చేస్తారు. న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికి అందుతుంది.

**మిథునం :** చర్చలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మరింతగా వృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**కర్కాటకం :** అవసరాలకు సరిపడా ధనాన్ని కలిగి ఉంటారు. దూర ప్రాంతంలో నివసిస్తున్న మీ వారి యోగక్షేమాలను తెలుసుకుంటారు.

**సింహం :** వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు. ఆహార ఆరోగ్య నియమాల పట్ల దృష్టిని సారించడం మంచిది.

**కన్య :** వత్తిడిని తగ్గించుకోవడానికి గాను బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తారు. దేవాలయాలను సందర్శిస్తారు.

**తుల :** దురలవాట్లకు స్వస్తి చెప్తుతారు. నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుదనాన్ని తీసుకువస్తారు.

**వృశ్చికం :** నూతన పంథాలో వినూత్న వ్యూహాలను అమలు పరుస్తారు. ఆత్మవిమర్శ చేసుకుంటారు.

**ధనుస్సు :** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది.

**మకరం :** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**కుంభం :** ప్రయాణాలలో మెలకువలు అవసరం. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు ‘క్వాష్’పై నేడు ‘సుప్రీం’ విచారణ

≫ జడ్జి రేపటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.బెయిల్ పిటిషన్‌పై ఈ రోజు తమ వాదనలను వినాలని బాబు తరపు న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు.బెయిల్ విషయంలో విచారణలో తాత్సర్యంపై వారు ఆందోళన వ్యక్తం చేసారు.రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు న్యాయవాదులు ఏసీబీ కోర్టు న్యాయమూర్తిని కోరారు.ఒక్క రోజు వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం కష్టమని ఏసీబీ కోర్టు జడ్జి అభిప్రాయపడ్డారు.బుధవారం నుంచి తాను సెలవులపై వెళ్ళనున్నట్లు తెలిపారు.బుధవారం రెగ్యులర్ కోర్టులో వాదనలు వినిపించాలని ఏసీబీ కోర్టు ఇన్‌చార్జి జడ్జి సూచించారు.సీఐడీ చంద్రబాబును మరో అయిదు రోజులకు కస్టడీ కోరుతూ వేసిన పిటిషన్‌పై నిర్ణయం కూడా బుధవారం తీసుకుంటారు.ఇన్నర్ రింగ్‌రోడ్డు,ఫైబర్‌నెట్ స్కామ్‌పై సీఐడీ పీటీ వారెంట్లపై పిటీషన్లను ఏసీబీ కోర్టులో దాఖలు చేసింది.వీటిపై విచారణ రేపు జరిగే అవకాశం ఉంది.సోమవారం బెయిల్ పిటిషన్ విషయంలో ఏసీబీ కోర్టు న్యాయమూర్తి చంద్రబాబు న్యాయవాదులకు ఒక స్పష్టతను ఇచ్చారు.కస్టడీ పిటిషన్ తరువాత మాత్రమే తాను బెయిల్ పిటిషన్ విచారిస్తామని, ఈ రెండు పిటిషన్లను మంగళవారానికి వాయిదా వేస్తున్నామని వివరించారు.బెయిల్‌పై పలు పిటిషన్లు దాఖలు చేసిన అంశంపై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.నేడు కొందరు న్యాయవాదులు చంద్రబాబుకు బెయిల్‌పై పిటిషన్లు వేసినట్లు సమాచారం.ఈ క్రమంలో బెయిల్,కస్టడీ పిటిషన్‌పై నిర్ణయాన్ని ఇన్‌చార్జ్ న్యాయమూర్తి వాయిదా ఒక రోజు వాయిదా వేసారు.

# అలకలు.. బుజ్జగింపులు

≫ కలుస్తారు. పిసిసి మాజీ చీఫ్ వి.హనుమంతరావు ఇప్పటికే ఢిల్లీకి చేరి బిసిల టికెట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బహుజనుల ఓట్లతో కాంగ్రెస్‌అధికారంలోకి రావాలంటే అధికంగా సీట్లు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:26/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 923418
2nd Prize Rs.7000/- 88391
3rd Prize Rs.3500/-
01598 12584 13448 26383 32745
38320 57258 64608 74276 85278
4th Prize Rs.200/-
2585 2866 3648 4309 6279 6721 6939
7294 8253 9380
5th Prize Rs.100/-
0744 1918 2191 4219 4483 4808 4840
4915 5222 7422
6th Prize Rs.50/-
0076 1469 3095 4025 5328 6964 8713
0294 1530 3105 4067 5499 7038 8894
0356 1646 3113 4074 5571 7729 8959
0413 1875 3196 4256 5729 7770 9106
0693 2030 3203 4272 5761 7785 9298
0704 2251 3214 4436 5952 7873 9536
0733 2253 3225 4699 6062 7989 9572
0763 2349 3284 4747 6083 8030 9575
0854 2473 3313 4827 6233 8133 9595
0894 2484 3335 4905 6262 8193 9708
0961 2701 3387 4944 6348 8302
1089 2847 3411 4949 6473 8471
1168 2868 3620 5039 6783 8505
1265 2931 3632 5063 6784 8526
1276 3074 3912 5095 6875 8642

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 829240
2nd Prize Rs.7000/- 24018
3rd Prize Rs.3500/-
16803 21893 42721 54498 56021
60807 67208 77426 83200 95796
4th Prize Rs.200/-
0040 1311 1318 1751 2230 2533 3393
5758 6011 6338
5th Prize Rs.100/-
0519 0773 1508 2625 6373 6697 6985
7627 8512 8583
6th Prize Rs.50/-
0130 1471 3243 5443 6933 8011 9416
0324 1557 3308 5471 6951 8042 9430
0373 1802 3435 5636 7074 8129 9450
0388 1975 3480 5690 7114 8511 9545
0430 2064 3690 5751 7181 8532 9625
0435 2080 3791 6053 7205 8688 9628
0483 2183 3819 6063 7235 8769 9735
0486 2194 3869 6079 7254 8797 9838
0524 2408 4085 6193 7267 8874 9858
0596 2413 4141 6212 7612 9023 9954
0602 2874 4243 6245 7700 9130
0955 2917 5192 6470 7777 9163
1297 2923 5233 6610 7791 9317
1347 3005 5344 6704 7838 9344
1373 3036 5421 6862 7956 9375

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:26/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 557583
2nd Prize Rs.7000/- 00427
3rd Prize Rs.3500/-
03111 03942 25985 48240 49466
49846 63147 72301 88007 95604
4th Prize Rs.200/-
0044 0406 1111 3251 3882 5047 5787
6683 6978 7175
5th Prize Rs.100/-
1214 2822 3054 4413 6983 8500 9107
9182 9229 9747
6th Prize Rs.50/-
0035 0688 2601 4128 5851 7008 8548
0038 0722 2703 4194 5889 7147 8571
0057 0861 2746 4201 6076 7215 8914
0130 1125 2867 4209 6173 7260 8933
0174 1223 2897 4331 6293 7420 8999
0182 1434 3120 4402 6348 7426 9093
0191 1442 3158 4547 6403 7468 9460
0275 1605 3289 4835 6419 7686 9575
0355 1635 3506 4957 6528 7779 9780
0429 1706 3859 5092 6535 8043 9806
0563 1891 3887 5150 6580 8113
0574 2085 3941 5212 6764 8128
0578 2203 4002 5284 6863 8153
0615 2223 4046 5695 6881 8355
0661 2288 4079 5696 6966 8409

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 483834
2nd Prize Rs.7000/- 22619
3rd Prize Rs.3500/-
11217 16083 24864 34374 61659
63951 67811 76341 78051 81939
4th Prize Rs.200/-
0595 0759 2238 3092 3940 5491 7389
7527 7661 7998
5th Prize Rs.100/-
3376 3444 3604 4025 5630 5965 6431
7161 7881 9125
6th Prize Rs.50/-
0036 1155 2664 4362 5356 6593 7904
0149 1495 2685 4478 5365 6596 8193
0153 1799 2697 4520 5372 6606 8877
0279 1843 2830 4527 5439 6639 9048
0289 1975 2909 4563 5502 6851 9089
0499 2065 3094 4614 5549 6892 9406
0581 2066 3166 4636 5732 6933 9567
0618 2174 3267 4718 5748 6956 9661
0636 2219 3290 4849 5827 7008 9879
0704 2253 3327 4929 5830 7058 9896
0847 2254 3703 4991 5890 7088
0848 2423 3832 5138 5977 7131
0982 2513 3933 5149 6004 7375
0992 2534 3974 5166 6054 7689
1150 2554 4177 5320 6217 7748

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:26/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 923100
2nd Prize Rs.7000/- 94883
3rd Prize Rs.3500/-
03985 04006 09543 13617 14020
17768 41407 45098 76809 82257
4th Prize Rs.200/-
0306 0394 0904 1063 1721 2353 5511
7403 7480 9796
5th Prize Rs.100/-
0005 1180 3589 3702 4110 6065 7604
7676 8544 9896
6th Prize Rs.50/-
0084 0982 2143 3539 4485 6779 8981
0138 1067 2151 3662 4597 6884 9096
0197 1174 2291 3693 5000 7083 9195
0247 1284 2514 3877 5172 7247 9204
0353 1293 2640 3885 5457 7852 9242
0494 1299 2663 3928 5665 7890 9427
0608 1365 2791 4095 6151 8058 9666
0613 1396 2814 4096 6174 8280 9692
0622 1416 3023 4115 6178 8297 9854
0641 1512 3168 4117 6246 8307 9929
0711 1573 3237 4137 6282 8474
0814 1634 3362 4241 6411 8673
0850 1933 3374 4282 6529 8685
0930 1992 3496 4306 6630 8884
0933 2102 3510 4382 6639 8947

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 139294
2nd Prize Rs.7000/- 51048
3rd Prize Rs.3500/-
10405 20764 60415 64834 66693
68196 81106 82713 84828 90470
4th Prize Rs.200/-
0381 0497 0664 3268 3715 3756 5467
7700 8101 9858
5th Prize Rs.100/-
2750 3794 4223 4790 5221 6305 7341
8050 9372 9419
6th Prize Rs.50/-
0011 2328 3558 4324 5596 7752 8945
0223 2349 3601 4458 5697 7762 8976
0249 2403 3666 4521 5812 7987 9148
1045 2597 3742 4553 6104 8041 9210
1210 2619 3792 4691 6152 8090 9228
1285 2641 3838 4906 6198 8122 9477
1397 2801 3872 4943 6504 8134 9491
1442 2876 3878 4997 6692 8198 9513
1604 2933 3899 5030 6935 8413 9778
1613 3150 3912 5222 7051 8415 9891
1698 3152 3973 5364 7057 8545
1770 3170 3990 5388 7080 8609
1831 3307 4294 5480 7093 8617
1889 3373 4295 5499 7337 8791
2046 3459 4322 5518 7439 8836

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:26/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 837238
2nd Prize Rs.7000/- 78362
3rd Prize Rs.3500/-
08270 26361 37679 39488 39869
61487 70401 86814 87849 95218
4th Prize Rs.200/-
2160 3405 7370 7530 8710 9526 9762
9801 9923 9924
5th Prize Rs.100/-
1268 1579 4062 4853 5378 7281 8131
8245 8492 9932
6th Prize Rs.50/-
0195 1424 3358 4607 6069 7486 8726
0205 1453 3372 4830 6124 7563 8891
0267 1468 3522 4859 6240 7675 8949
0426 1758 3609 5245 6252 7777 9321
0560 1856 3759 5344 6393 7815 9328
0586 1877 3783 5349 6436 7921 9399
0759 2308 3828 5366 6611 8006 9431
0947 2394 3937 5464 6629 8185 9816
0999 2415 3952 5519 6991 8230 9908
1014 2558 4146 5644 7123 8265 9977
1178 2983 4149 5775 7195 8447
1258 3037 4164 5817 7256 8455
1278 3132 4271 5932 7312 8486
1331 3318 4343 5982 7473 8668
1381 3344 4438 5991 7484 8669

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 685775
2nd Prize Rs.7000/- 34913
3rd Prize Rs.3500/-
14686 26217 32378 41819 42259
42944 53595 54620 66840 75460
4th Prize Rs.200/-
0030 2720 3112 5282 5629 5720 6019
7800 9199 9627
5th Prize Rs.100/-
0246 0796 5047 6051 7376 7401 7649
7965 9405 9871
6th Prize Rs.50/-
0040 1479 2194 3482 5184 6433 8085
0139 1611 2200 3791 5246 6515 8496
0181 1632 2316 3831 5427 6564 8498
0207 1697 2325 3856 5450 6779 8579
0211 1714 2365 3862 5539 6787 8702
0262 1723 2367 4054 5541 7102 9192
0424 1768 2374 4215 5696 7134 9711
0435 1814 2625 4217 5718 7464 9865
0691 1815 2637 4342 5742 7478 9932
0802 1923 2717 4460 5852 7578 9983
0846 1997 2757 4485 6150 7605
0863 2022 2851 4502 6164 7717
0886 2038 3139 4906 6264 7932
1260 2112 3389 4970 6329 8043
1290 2182 3470 5001 6342 8045

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:26/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 172701
2nd Prize Rs.7000/- 66665
3rd Prize Rs.3500/-
16025 20529 40008 67025 71454
72498 83630 86691 89715 98161
4th Prize Rs.200/-
2346 2406 3573 4760 4926 5979 6224
8530 8689 9587
5th Prize Rs.100/-
1807 1864 2169 3343 4670 5278 7669
8072 8273 9762
6th Prize Rs.50/-
0081 1620 3807 5018 6098 7161 9259
0139 1978 3837 5022 6173 7315 9364
0192 2000 3925 5060 6185 7472 9381
0389 2299 3972 5221 6240 7481 9426
0609 2348 4169 5551 6474 7651 9498
0693 2424 4273 5560 6593 7677 9536
0750 2459 4326 5613 6605 7892 9542
0819 2473 4347 5631 6682 7900 9593
0884 2839 4451 5659 6734 8003 9701
0887 2854 4566 5834 6866 8024 9766
0890 3301 4642 5907 6954 8203
1047 3433 4647 5981 7029 8205
1418 3541 4888 6004 7086 8473
1468 3633 4940 6038 7119 8498
1474 3763 4964 6061 7151 8592

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 758632
2nd Prize Rs.7000/- 38720
3rd Prize Rs.3500/-
01927 17401 22873 28726 28927
65232 69798 71953 80900 99009
4th Prize Rs.200/-
2270 4316 4321 5091 5488 7333 9357
9406 9473 9741
5th Prize Rs.100/-
0138 0831 1284 3763 4214 4353 5278
7343 7469 8411
6th Prize Rs.50/-
0029 1627 3189 4780 6909 7952 9296
0045 2122 3220 4958 7021 8211 9301
0174 2352 3287 5023 7022 8264 9377
0334 2505 3800 5071 7073 8301 9487
0344 2523 3988 5186 7154 8410 9554
0359 2531 4252 5258 7159 8480 9634
0482 2617 4267 5308 7161 8545 9737
0491 2702 4277 5703 7254 8594 9814
0543 2722 4288 5728 7310 8608 9818
0796 2834 4363 5861 7525 8752 9903
0856 3016 4373 6101 7678 8775
0892 3019 4516 6176 7742 8786
1019 3025 4530 6516 7836 8889
1344 3088 4714 6618 7859 8925
1573 3159 4767 6717 7897 9096

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:26/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 564203
2nd Prize Rs.7000/- 97206
3rd Prize Rs.3500/-
18627 29511 31632 42646 53637
64804 75446 75736 86386 86945
4th Prize Rs.200/-
0338 3313 5447 6131 6607 6881 8252
9064 9338 9807
5th Prize Rs.100/-
0628 1164 2644 3889 5243 5375 6149
6277 6508 7930
6th Prize Rs.50/-
0008 1299 2782 4505 5848 7198 9247
0064 1498 3102 4528 5961 7400 9323
0065 1597 3182 4547 5979 7592 9380
0099 1624 3184 4655 5993 7748 9428
0146 1704 3188 4716 6092 7802 9433
0169 1725 3233 4817 6279 8005 9599
0196 1911 3238 4854 6338 8076 9622
0204 2024 3468 4919 6369 8166 9802
0349 2039 4086 5018 6373 8282 9924
0566 2096 4119 5175 6535 8501 9972
0765 2351 4207 5216 6575 8579
0844 2354 4246 5502 6617 8829
0995 2560 4381 5815 6715 8919
1082 2671 4395 5818 6908 8923
1169 2772 4433 5839 7001 9174

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 728961
2nd Prize Rs.7000/- 41338
3rd Prize Rs.3500/-
17562 28335 39680 39904 41781
52494 63384 74883 85344 96607
4th Prize Rs.200/-
0744 0931 1015 1171 2858 3890 4119
4862 6334 9280
5th Prize Rs.100/-
1068 1370 1966 3119 5622 5814 7378
7519 8166 8403
6th Prize Rs.50/-
0102 1618 3071 4740 6382 7859 9232
0214 1705 3114 4776 6399 8278 9335
0336 1750 3158 4903 6510 8308 9554
0425 1783 3223 5011 6609 8364 9571
0563 1897 3381 5047 6626 8457 9768
0615 1901 3473 5102 6865 8546 9862
0756 2322 3601 5318 6886 8556 9902
0832 2362 3681 5348 7035 8583 9915
0947 2405 3819 5388 7066 8649 9960
1008 2435 4131 5673 7196 8766 9975
1173 2444 4148 5782 7210 8874
1267 2485 4330 5894 7271 8920
1369 2512 4443 6195 7402 9059
1471 2673 4671 6232 7484 9107
1484 2929 4716 6271 7659 9180

# నేడు టెట్ ఫలితాలు

## ఉదయం 10 గంటల తరువాత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్

## ప్రకటించిన టిఎస్ టెట్ కన్వీనర్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పరీక్ష ఫలితాలు నేడు(బుధవారం) విడుదల చేయనున్నారు. టెట్ ఫలితాలను నేడు ఉదయం 10 గంటలకు టెట్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నట్లు టెట్ కన్వీనర్ ప్రకటించారు. ఉదయం 10 గంటల తరువాత టెట్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు వారి ఫలితాలను చూసుకోవచ్చని ప్రకటించారు. ఈ నెల 15న రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో టెట్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో టెట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 22,572 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పేపర్-1కి రాష్ట్ర వ్యాప్తంగా 1139 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2,69,557 మంది దరఖాస్తు చేసుకోని వారిలో 2,26,744 మంది (84.12 శాతం) పరీక్షకు హాజరయ్యారు. పేపర్-2కి సంబంధించి 913 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 2,08,498 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకుంటే వారిలో 1,89,963 మంది (91.11 శాతం) పరీక్షకు హాజరైనట్టు అధికారులు ప్రకటించారు. టెట్ పేపర్-1కి 84.12 శాతం .. పేపర్-2కి 91.11 శాతం హాజరయ్యారు.

# మహిళా బిల్లును ఆమోదించని యుపిఎ

## కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్క గూటి పక్షులు

## కాళేశ్వరం వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీలేదు

## బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి లక్ష్మణ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** "నవ భారత నిర్మాణంలో భాగంగా నూతన పార్లమెంట్ భవనంలో మొట్ట మొదటి బిల్లు మహిళా రిజర్వేషనై ఆమోదం తెలుపడం ఒక చరిత్ర.ప్రధాని నరేంద్ర మోడీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి లక్ష్మణ్

ఉభయ సభల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించారు.ఈ ఘనత బీజేపీ ప్రభుత్వానిది.కాంగ్రెస్ పార్టీతో సహ ఇతర ప్రతిపక్షాలు ఈ బిల్లును సమర్థిస్తూనే కూని రాగాలు తీస్తున్నాయి.ఏదో ఒక రకంగా బిల్లును అడ్డుకునే కుట్ర చేశాయి. ఓబీసీల పట్ల రాహుల గాంధీ ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు.ఎవరెన్ని కుట్రలు చేసి మోడీ అనుకున్నది సాధించారు" అని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 1న ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా మంగళవారం పార్టీ లీడర్లు,కార్యకర్తలతో సన్నాహక సమావేశ నిర్వహించారు. సమావేశానికి ముందు తొలిదశ తెలంగాణ ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గత పాలకులు చాకలి ఐలమ్మను విస్మరించారని చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2010 లో యూపీఏ ప్రభుత్వ హయాంలో సోనియా గాంధీ మహిళా బిల్లు ప్రవేశపెట్టారని,రాజ్యసభలో ఆమోదం పొందిన తర్వాత లోక్ సభలో యూపీఏ ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న ప్రాంతీయ పార్టీలే అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నిలువరించే ప్రయత్నం చేయకుండా బిల్లును పాస్ కావడానికి చొరవ తీసుకోలేదని విమర్శించారు. ఎన్నికల కోసమే పాలమూరు ప్రాజెక్టులో ఒక్క మోటారు ప్రారంభించి షో చేశారని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఇవ్వాలని అప్పుడు తమ మద్దతు తప్పకుండా ఇస్తామన్నారు, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమి లేదన్నారు. మిషన్ కాకతీయ కూడా కమీషన్లు దండుకోవడం తప్పా ఏమీ ఉపయోగం లేదన్నారు. అక్టోబర్ 1న జరిగే మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధ్యాయుల బదలీలకు

# 28, 29 తేదీల్లో వెబ్ ఆప్షన్లు

## ఉపాధ్యాయులకు చెప్పాలని

## డిఇఒలకు పాఠశాల డైరెక్టర్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్లను ఈ నెల 28, 29 తేదిల్లో అకాశం కల్పించారు. వారిచ్చిన వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకోవడానికి ఈ నెల 30న అవకాశం కల్పించినట్టు పాఠశాల విద్య డైరక్టర్ జిల్లా విద్యాధికారుల(డీఈవో)కు సూచించారు. ఈ విషయాలను బదలీలు కోరు కునే ఉపాధ్యాయులకు తెలియజేయాలని డైరక్టర్ డీవోలను ఆదేశం చారు. స్పౌజ్ పాయింట్లు పొందేవారు తమకు దగ్గరలో ఉన్న ప్రాంతాలను ఎంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని ప్రభుత్వ పాఠ శాలల ఉపాధ్యాయులు.. అలాగే మల్టీజోన్-1లోని 19 జిల్లాల్లో లోకల్‌బాడీ పాఠశాలల ఉపాధ్యాయులు బదలీలకు అర్హులని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1223 మంది స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులుగా పదోన్నతులు పొందారు. పదోన్నతులు పొందిన వారు మంగళవారం ఆయా పాఠశాలల్లో చేరారు.

# 7న జిఎస్టీ కౌన్సిల్ సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)కి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ అద్యక్షతన, రాష్ట్రాల మంత్రులతో కూడిన సమావేశం అక్టోబరు 7వ తేదీన జరగనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి జీఎస్టీ కౌన్సిల్ మంగళవారం ఒక ప్రకటనలో వీటి వివరాను తెలిపింది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగనున్న ఈ 52వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి అన్ని రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు హాజరు కానున్నారు. వచ్చే నెలలో జరుప తలపెట్టిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏయే అం శాలపై చర్చ ఉండనుందనే అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ ఇంకా ధృవీకరించాల్సి ఉంది. కాగా అగస్టు నెలలో జరిగిన 51వ సమావేశంలో ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో, గుర్రపు పందేలపై 28 శాతం జీఎస్టీ విధిస్తూ కౌన్సిల్ సమావేశం నిర్ణయం తీసుకుంది. ఇది అక్టోబరు 1వ తేదీ నుండి అమల్లోకి రానుంది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## మూడు రోజులపాటు భారీ వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో తెలంగాణలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలకు చాన్స్ ఉందని తెలిపింది. ఈ నెల 27వ తేదీన రాష్ట్రంలోని 10 జిల్లాలు, 28, 29 తేదీల్లో 20 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. సూర్యాపేట్, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వనపర్తి, నారాయణ్‌పేట్, గద్వాల, నల్లగొండ, ఖమ్మం, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, సిద్దిపేట్, మెదక్, వికారాబాద్, జనగామ, హన్మకొండ, వరంగల్, కొత్తగూడెం జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే వీలుందని వివరించింది. చాలా చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని చెప్పింది. అలాగే హైదరబాద్‌లోనూ మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ప్రభుత్వం



**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీజనల్ వ్యాధులపట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. అయితే వాతావరణంలో వచ్చిన

- వాతావరణంలోని మార్పులతో స్వల్పంగా పెరుగుతున్న ఫీవర్ కేసులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

మార్పుల కారణంగా గడిచిన వారం, 10 రోజుల్లో ఫీవర్ కేసులు స్వల్పంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని సీజనల్ వ్యాధుల పరిస్థితిపై మంత్రి హరీష్ రావు మంగళవారం సమీక్ష నిర్వహించారు.

జూమ్ ద్వారా జరిగిన సమీక్ష సమావేశంలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డీహెచ్ శ్రీనివాసరావు, డీఎంఈ రమేష్‌రెడ్డి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌తోపాటు జిల్లాల వైద్యాధికారులు పాల్గొన్నారు. గత ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 7,988 డెంగీ కేసులు నమోదు కాదా.. ఈ ఏడాది ఇప్పటి వరకు 5,263 కేసులు నమోదైనట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముందుచూపుతో అమలు చేసిన పల్లె, పట్టణ ప్రగతి, మిషన్ భగీరథ వంటి పథకాల వల్ల రాష్ట్రంలో పరిసరాల పరిశుభ్రత పెరిగి సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి ఎలాంటి నష్టం జరగకుండా చూసుకోవడం సాధ్యమవుతుంద న్నారు. మలేరియా, డెంగీ కేసుల విషయంలో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. డెంగీ, మలేరియాతో ఒక్కరు కూడా మరణించకుండా వైద్య, ఆరోగ్య శాఖ జాగ్రత్తలు తీసుకుంటుందని మంత్రి హరీష్ స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు డెంగీ చికిత్స పేరుతో ప్రజలను మభ్యపెడుతూ.. ప్లేట్‌లెట్స్ ఎక్కించాలంటూ భయపెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్టు ఆరోగ్య శాఖ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. అటువంటి ఆసుపత్రులపై వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.

## రూ.10వేల కోట్ల స్పెషల్‌డెవలప్‌మెంట్ ఫండ్

# వివరాలు వెల్లడించాలి

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 2023...24 బడ్జెట్‌లో పది వేల కోట్ల రూపాయల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు బహిరంగ పరిచే విధంగా సర్కారును ఆదేశించాల ని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్‌కు లేఖ రాసింది. సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి దీనికి సంబంధించిన లేఖను మంగళవారం మీడియాకు వెల్లడిస్తూ ఈ తరహా స్పెషల్ డెవలప్ ఫండ్ ఇదివరకెప్పుడూ బడ్జెట్‌లో కేటాయించలేదని తెలిపారు. ఈ పది వేల కోట్ల రూపాయలు ఏ శాఖకు ఇస్తారు...? ఎలా ఖర్చుచేస్తారు...? వంటి వివరాలను సర్కారు ఇప్పటి వరకు వెల్లడించలేదని ఆయన తెలిపారు.

సాధారణంగా బడ్జెట్‌లో బడులు, ఆసుపత్రులు, రోడ్లు, విద్యుత్, వ్యవసాయం, తాగునీరు వంటి పథకాలకు నిధులు కేటాయిస్తారని, అయితే దీనికి సంబంధించిన పద్దును శాసన సభలో చర్చించి ఆమోదించాల్సి వుందని ఆయన తెలిపారు. అయితే ఇవేవి లేకుండా సర్కారు ఏక పక్షంగా పది వేల కోట్ల రూపాయలను స్పెషల్ డెవల ప్‌మెంట్ ఫండ్ కింద ఏకంగా సిఎం కార్యాలయంలో వుంచారని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ డబ్బులను ఎన్నికలు జరిగేందుకు కొద్ది నెలల ముందు ఎంఎల్ఎలకు విడుదల చేసేందుకు జిల్లా కలెక్టర్ల ఆధీనంలో వుంచ డం జరుగుతుందని, ఆ తరువాత ఎంఎల్ఎల సూచనల మేరకు కలెక్టర్లు పనులు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. ఈ పనులను అధికార పార్టీ నాయకులు, కార్య కర్తలకు నామినేషన్ పద్ధ తిలో ఇస్తారని, ఇలా చేయడం చట్ట విరుద్ధమని పద్మనాభ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల వేళ ఎంఎల్ఎలకు ఎలాంటి విధి విధానాలు లేకుండా డబ్బులను పంచడం అంటే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకేనని, ఇది అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని ఆయన విమర్శించారు.

దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద సర్కారు మంజూరు చేసిన పది వేల కోట్ల రూపాయల నిధులు ఎన్నికలు ముగిసే వరకు జప్తు చేయాలని ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌ను ఆయన కోరారు. ఇలా చేయడం వల్ల ప్రజాస్వామ్యం బతుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల కోసమే మంత్రి కెటిఆర్ శంకుస్థాపనలు చేస్తున్నారు

## జేబులు నింపుకోవడమే కెసిఆర్ సర్కారుకు టార్గెట్

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం జేబులు నింపుకోవడమే టార్గెట్‌గా మారిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం పార్టీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ సర్కార్ చివరి క్షణం వరకు ఖజానా ఎలా కొల్లగొట్టాలి, జేబులు నింపుకోవాలనే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఒకవైపు ఖజానా ఖాళీ అయి, జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. గుత్తేదారులకు సంబంధించిన బిల్లులను మాత్రమే ప్రభుత్వం చెల్లిస్లుందన్నారు. ఎన్నికల కోసం మంత్రి కెటిఆర్ మూసి బ్రిడ్జిలు శంకుస్థాపన చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నియామకాలపై నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. తెలంగాణ అంటే 119 నియోజకవర్గాలంలన్న విషయాలను కెసిఆర్ మరిచిపోయారన్నారు. కేవలం మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఒక్క కుటుంబం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అన్నారు. గవర్నర్ కోటా ఫైల్‌ను తిరిగి పంపడంపై బిఆర్ఎస్ నేతలు బిజెపిపై మాట్లాడుతున్నారన్నారు. రాజ్యాంగబద్ధంగా గవర్నర్ వ్యవహరించడంపట్ల అనేక కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని ప్రభాకర్ అన్నారు.

# ఐసెట్ తుది విడత సీట్ల కేటాయింపు పూర్తి

## 25,733 సీట్ల కేటాయింపు

## 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల భర్తీ

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించిన తుది విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. రాష్ట్ర వ్యాప్తంగా 23,994 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యే సరికి 25,733 సీట్ల కేటాయింపు చేశారు. 27,803 సీట్లకు గానూ 25,773 సీట్ల కేటాయింపు జరగగా.. మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఐసెట్-2023లో 61,092 మంది అర్హత సాధించగా వారిలో 34,985 మంది సర్టిఫికెటన వెరిఫికేషన్‌కు హాజరయ్యారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారిలో తుది విడతలో 19,831 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 258 కాలేజీల్లో మొత్తం ఎంబీఏ, కోర్సుల్లో 24,487 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 22,422 సీట్లు కేటాయించగా మరో 2065 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 52 కాలేజీల్లో 3316 ఎంసీఏ సీట్లు ఉండగా వాటిలో 3311 సీట్లను కేటాయించారు. మరో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లు 27,803 సీట్లలో 25,733 సీట్లను కేటాయించారు. మరో 2070 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 96 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయించినట్టు అధికారులు తెలిపారు. సీటు పొందిన విద్యార్థులు ఈనెల 29లోపు ఫీజు చెల్లించాలని 30 తేదీల్లో కాలేజీల్లో చేరవలసి ఉంటుందని అధికారులు ప్రకటించారు.

# తెలంగాణ ఆస్తి చాకలి చిట్యాల ఐలమ్మ

## బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్

## వైభవోపేతంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




సభలో ప్రసంగిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, వకుళాభరణం కృష్ణమోహన్, అక్కిరాజు శ్రీనివాస్, గెల్లి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణ గడ్డమీద పుట్టి, తెలంగాణ సాయుధ పోరాటకాలంలో నిరుపేద, బడుగు బలహీన వర్గాలు దోపిడీకి గురవుతుంటే ఆ ధారుణాలు, దౌర్జన్యాలు, అన్యాయాలు చూడలేక హక్కులు, సమస్యల పరిష్కారం, భూమి, భుక్తి కోసం రాజీలేని సాయుధపోరాటం చేసి ఆనాడే తెలంగాణ సత్తాను భావిప్రపంచానికి చూపించిన వీరవనిత, మహాతల్లి చాకలి చిట్యాల ఐలమ్మ యావత్ తెలంగాణ జాతి ఆస్తి, సంపదని, ఆమె ను కేవలం చాకలి కులానికే పరిమితం చేయడం బాధాక రమని, ఐలమ్మ విగ్రహాలు వివిధ 56 ప్రాంతాలలో ప్రతిష్టించి ఆమె స్మృతిని ముందుతరాలకు అందిస్తున్నామని బిసి సంక్షేమ, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాలశాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రవీంద్రభారతిలో మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి ఛైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన స్త్రీ ధైర్యశాలి వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 128వ జయంతి వేడుకలు ప్రభుత్వపరంగా వైభవోపేతంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి గంగుల కమలాకర్, విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, గౌరవ అతిథులుగా రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు సిహెచ్.ఉపేంద్ర, కె.కిషోర్‌గౌడ్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లి శ్రీనివాసయాదవ్, రమేష్, సంపత్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించి ప్రసంగించారు. రాష్ట్రమేర్పడిన తర్వాత తెలంగాణ మహనీయుల జయంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అక్కిరాజు శ్రీనివాస్ అధ్యక్షోపన్యాసంలో గత 3సంవత్సరాలు ప్రభుత్వ నిర్వహణలో ఐలమ్మ జయంతి జరుపుకుంటున్నామన్నారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వెట్టిచాకిరికి, లింగవివక్షకు వ్యతిరేకంగా భూమి భుక్తి విముక్తి సమానత్వం కోసం పోరాటంచేసి ఉద్యమాలకు ఆయువుపట్టుగా నిలిచిందన్నారు.

# డబుల్ సెంచరీ చేసిన కంది పప్పు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** నిత్యావసర ధరలు సామాన్యులను ఆందోళనలకు గురిచేస్తున్నాయి. ఒకటి తగ్గితే మరొకటి పెరుగుతోంది. మొన్నటి వరకూ టమాటా ఠారెత్తించగా, ఇప్పుడు కంది పప్పు వంతు వచ్చింది. రోజు రోజుకూ కంది పప్పు ధర పెరుగుతోంది. తాజాగా కంది పప్పు ధర అమాంతం ఆకాశానికి పెరిగిపోయింది. ప్రస్తుతం కందిపప్పు ధర డబుల్ సెంచరీ చేసింది. ఇప్పటి వరకూ కిలో కంది పప్పు 150 రూపాయలు ఉండగా, ఇప్పుడు ఏకంగా 50 రూపాయలు పెరిగింది. దీంతో కిలో కంది పప్పు మార్కెట్‌లో 200 రూపాయలకు చేరింది. ఫలితంగా సామాన్య, పేద్కప్రజలకు కంది పప్పు అందని ద్రాక్షలా తయారైంది. గతంలో కంది పప్పు ధర పెరిగినప్పుడు రేషన్ షాపుల ద్వారా రాయితీతో అందించారు. ఇప్పుడు కూడా అలాగే రాయితీ ధరకు సమాన్యులు, పేదలకు అంద చేయాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# విస్తరిస్తున్న జ్వరాల నియంత్రణకు చర్యలు అవసరం

## సిఎం కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విస్తరిస్తున్న జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ్మినేని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. రాష్ట్రంలో కురిసిన వర్షాలు, వాతావరణ మార్పుల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. డయేరియా, వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులకు గురై ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలోలన పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, భూపాలపల్లి వంటి జిల్లాల్లో ప్రజలు జ్వరాలతో అల్లాడుతున్నారని తమ్మినేని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఊర్లకు ఊర్లే జ్వరాలు, వ్యాధులతో మగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా వ్యాధుల తీవ్రత పెరుగుతోందన్నారు. పారిశుధ్యం సక్రమంగా ఉండటం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేకంగా వైద్య బృందాలను పంపించాలని కోరారు. సంచార వైద్యశాలలు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గ్రామీణ ప్రాంతాలకు వైద్యాన్ని అందించాలని లేఖలో పేర్కొన్నారు. అవసరమైన టెస్టులను ఉచితంగా బాధిత ప్రాంతాల్లో చేయడానికి చర్యలు తీసుకోవాలని.. అవసరం అయిన చోటన దోమ తెరలను అందించాలని .. వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్న జిల్లాల్లో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ రాశారు.

# మంత్రి దిష్టిబొమ్మ ఊరేగింపు

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ దిష్టి బొమ్మతో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నేతలు మాట్లాడుతూ ఇకనైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. లేనిచే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రైవేట్‌రంగ కార్మికల వేతనాల పెంపునకు జిఒ సవరణ



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర కనీసవ వేతనాల సలహామండలి ఛైర్మన్ పి.నారాయణ

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ నారాయణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్‌రంగంలోని వివిధ పరిశ్రమల్లో, వివిధ సంస్థల్లో పనిచేసే కార్మికుల వేతనాల పెంపుకు అవసరమైన జీవో సవరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర కనీసవ వేతనాల సలహామండలి ఛైర్మన్ పి.నారాయణ అన్నారు. మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో మండలి రెండవ సమావేశం ఛైర్మన్ నారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో బోర్డు కార్యదర్శి, జాయింట్ కమిషనర్ శ్యాసుందర్ జాజు, బోర్డు సభ్యులు నిరంజన్‌రావు, దుర్గాప్రసాద్,మంచె నరసింహా, శివశంకర్, నర్సయ్య, శంకర్‌రెడ్డి, మల్లికార్జున్, అధికారులు బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేయడం ద్వారా కార్మికవర్గానికి ఉపాధి భరోసా పెరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలకన్నా ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఉద్యోగభద్రత పెరిగిందని, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ పరిధిలో పనిచేసే వివిధ పథకాల్లో, సంస్థల్లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఊహించిన దానిక్న ఎక్కువగా వేతనాలు పెంచారని అన్నారు. కార్మిక, ఉద్యోగ పక్షపాతిగా సిఎం కెసిఆర్ ఎంతో పేరును సంపాదించారన్నారు. ప్రైవేట్‌రంగంలో వివిధ షెడ్యూల్‌లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు జీవోలు సవరించి వేతనాలు పెంచాలల్సిన అవసరం ఉందన్నారు. వేతనాలు పెంపుకు సంబంధించినర ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్మికవర్గమంతా సిఎం కెసిఆర్‌పై భరోసా ఉందన్నారు.

# ఆపరేషన్ చిరుతను నిరంతరాయంగా కొనసాగిస్తున్న టిటిడి

**తిరుమల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా నడకదారిలో చిరుతలసంచారం కనిపిం చకపోవడంతో నడకదారి భక్తులుకు కొంత ఉరట లభించింది. టిటిడి ఇఓ ధర్మారెడ్డి ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఆపరేషన్ చిరుతలో భాగంగా ఆరు చిరుతలను బంధించారని, చిరుతల కదలికలను గుర్తించేందుకు నడకదారిలో 300 ట్రాప్ కెమరాలు ఏర్పాటుచేసారు. 19వ తేది నుంచి చిరుత, ఎలుగు బంట్ల సమాచారం కనిపించడం లేదు. నడకదారికి సమీపంలో సంచరిస్తున్న చిరుతలను అన్నింటిని ట్రాప్‌చేసినట్లు అటవిశాఖ అధికార్లు భావిస్తున్నారు. భక్తుల భద్రత దృష్యా నడకదారిలో ట్రాప్ కెమె రాలు ద్వారా నిరంతర పర్య వేక్షణ కొనసాగించాలని ఇఓ ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి రెండు నడక దారిలో ఇనుపకంచే ఏర్పాటుకి వైల్డ్ లైఫ్ అనుమతులు కోరారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
టెండరు ప్రకటన
క్ర.సం.1. టెండరు ప్రకటన నం: మరియు తేదీ: నం.T1/టెండర్లు/26/2022-23, తేదీ: 25.09.2023. పనిపేరు: మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్ల నియోజకవర్గం WTP మల్లెబోయినపల్లి వద్ద క్లోరిన్ విధానం యొక్క స్థాపన మరియు సరఫరా, క్లోరిన్ భవనం యొక్క నిర్మాణం. అంచనా ధర (రూ. లక్షలలో) 42.00. గ్రాంట్: O&M స్టేట్ ప్లాన్- 2023-24. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్‌లో టెండర్ డాక్యుమెంట్లు అందుబాటులో ఉన్నాయి. 29.09.2023 నుండి 05.10.2023 మ. 3.00గం.వరకు. టెండర్లు తెరచు తేదీ: 06.10.2023, ఉ.11.00గం.వద్ద. ఇ.మెయిల్:ID: sembmbnr@gmail.com.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు
DIPR.No. 1822-DP/CL/Advt/1/2023-24
తేదీ: 26.09.2023

వార్త

తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.

-చాణక్యుడు

# తెలుగుపై 'ఆచరణ' కావాలి!


భారతదేశంలో అమలులో ఉన్న చట్టాలను అందరికి సులభంగా అర్థమయ్యే రీతిలో భారతీయ భాషల్లోకి మార్చేందుకు ప్రభుత్వం త్రికరణశుద్ధిగా కృషి చేస్తున్నదని మొన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. గత శనివారం ఢిల్లీలో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సును ఆయన ప్రారంభిస్తూ చట్టాలు, న్యాయప్రక్రియల్లో వాడే భాష న్యాయం అందించడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వపరంగా చట్టాలు రెండు విధాలుగా అందుబాటులో ఉండాలని తమ ఆలోచన అని, ఒకటి న్యాయవ్యవస్థలోని వారు సులభంగా ఉపయోగించుకునేలా ఉండాలి, మరొకటి సామాన్యులు సైతం అర్థంచేసుకునేలా రూపొందించాలని భావిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవస్థ పుట్టుక, చట్టాల రూపకల్పన, సంక్లిష్టత నుంచి బయటకు రావాలని ప్రయత్నిస్తున్నాం కానీ దీనికి ఎంతో సమయం పడుతుందని, అయినా ప్రయత్నాలు కొనసాగిస్తూనే డేటా రక్షణ చట్టంతో ఈ ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రధాని వెల్లడించారు. వలసకాలం నాటి భారతీయ శిక్షాస్మృతి, సాక్ష్యాధారాల చట్టాలను మారుస్తున్నట్లు ప్రకటించారు. వాటిస్థానంలో భారతీయ న్యాయం సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యాబిల్లులను ప్రవేశపెట్టినట్లు కూడా తెలిపారు. దేశవ్యాప్తంగా స్థానిక భాషల్లోకి ఈ చట్టాలను, న్యాయపరంగా జరుగుతున్న ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా ప్రాంతాలవారికి అర్థమయ్యే విధంగా రూపొందించాలనే డిమాండ్ ఎంతో కాలంగా ఉన్నా ఇన్నాళ్లకు అమలుకు శ్రీకారం చుడుతుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. మన దేశానికి సంబంధించి ఇంకా ఇంగ్లీషును వదలలేకపోతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ ఆప్రయత్నం జరగడం లేదనే చెప్పొచ్చు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత,ఆనందం మరెందులోనూ లభించదనేది తెలియని విషయం కాదు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ,ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీషుతోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది.మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకున్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగుభాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలగక తప్పదు. ఇదంతా పరాయిప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారినమాట వాస్తవమే కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులుపెట్టొద్దని చెప్పడం లేదు. అన్యభాషలను ద్వేషించమని అనడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయనే చెప్పొచ్చు. ఇంగ్లీషు చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు అప్పట్లో దేశంలోనే రెండోఅతిపెద్ద భాషగా గుర్తింపుపొందింది. తమిళ,కన్నడ, మళయాలం వంటి వాడుకల్లోఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలు ఏలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీకు, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. ఎన్నోదేశాలు తమతమ మాతృభాషల్లోనే విద్యాబోధన చేసుకుంటున్నాయి. ఆంగ్లభాషలోకి భావాలను అనువదించుకుంటూ తల్లిభాషను కాపాడుకుంటున్నాయి. జపాన్, సింగపూర్,కంబోడియా,వియత్నం, థాయిలాండ్, మలేషియా లాంటి ఎన్నో దేశాలు విద్యాబోధన పాఠశాల స్థాయిలో మాతృభాషలోనే జరుగుతున్నది. ఇక రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగురాష్ట్రాల్లో తెలుగులోతమ భావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం నామోషిగా భావించే రోజులు దాపురించాయి.తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అవి అమలుకు నోచుకోవడం లేదు. న్యాయస్థానాల్లో జరిగే వాదోపవాదనలు, తీర్పులు ఆంగ్లంలోనే ఉండడం వల్ల కక్షిదారులకు అవి అర్థంకాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేసులు వీగిపోతున్నాయి. ఇప్పటికైనా ఆలోచించాలి. కేంద్రపాలకులే కాదు రాష్ట్రాల పాలకులు కూడా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. సభలు, సమావేశాలు పెట్టి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే సరిపోదు. ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన రాష్ట్రాల్లో తెలుగు భాషకు ద్రోహం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జ్ ఆర్వెల్

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

# మహిళా బిల్లు సరే! మరి ఒబిసి బిల్లు ఎక్కడ?

దేశ జనాభాలో ఒబిసిలు యాభైరెండు శాతానికిపైగా ఉన్నారు.కులవృత్తులు ఆధారంగా ఈఒబిసిలు జీవనం సాగిస్తుంటారు.అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరాచేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవనప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి.ఒబిసిలకు విద్య,ఉద్యోగాలలో మూడుదశాబ్దాల క్రితం 1992లో ఇరవైఏడుశాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటినుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండురెట్లు పెరిగింది. అయినా విద్య,ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం.

కైలసాని శివప్రసాద్

మహిళలు దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ బిల్లు పార్లమెంటు ఉభయసభలలో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.ఈ పరిణామం వెనుక భారతీయ జనతాపార్టీ అగ్రనాయకత్వం చొరవ,కృషి అధికంగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ మహిళా బిల్లులో ఎస్సీ,ఎస్టీలకు ముప్పై మూడు శాతం కోటా కల్పించారు. అదే సమయంలో మహిళా బిల్లులో ఒబిసిల గురించి విస్మరించడం జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి దేశంలోని ఒబిసిలు తమకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు, ఒబిసిల జనాభా లెక్కించడం, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగ, పంచాయతీ రాజ్‌సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం, ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలలో, ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో, జడ్జీల నియామకాలలో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి అనేక విజ్ఞప్తులు చేశారు. వాటిలోఒక్క దానిపై కూడా నరేంద్రమోడీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. అదేవిధంగా ప్రస్తుత నారీశక్తి వందన్ బిల్లులో కూడా ఒబిసిలకు స్థానం కల్పించకపోవడంతో భారతీయ జనతాపార్టీ వ్యవహారశైలిపై రెండు తెలుగు రాష్ట్రాలతోపాటూ దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు రగిలిపోతున్నారు. దేశ జనాభాలో పురుషులతోపాటు సమానంగా మహిళలు యాభైశాతం ఉన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా దూసుకుపోతున్నారని కచ్చితంగా చెప్పవచ్చు. అయినా దేశానికి స్వాతంత్య్రం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచినా మహిళల్లో అత్యధిక భాగం ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా నిరాధరణకు గురి అవుతూ సమాజంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విధంగా నిరాధరణకు గురవుతున్న మహిళలకు రాజ్యాధికారంలో వాటా కల్పించినప్పుడు మాత్రమే మహిళలు పురుషులతోసమానంగా సమాజంలో మనుగడ సాగించే అవకాశం ఉంటుందని ప్రముఖ సామాజికవేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందబడింది. ఇది నిజంగా శుభపరిణామం. ఈ బిల్లును ప్రతి ఒక్కరూ ఆహ్వానించవలసిందే. అదే విధంగా దేశ జనాభాలో ఒబిసిలు యాభై రెండు శాతానికిపైగా ఉన్నారు. కులవృత్తులు ఆధారంగా ఈ ఒబిసిలు జీవనం సాగిస్తుంటారు. అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరా చేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవన ప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి. ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో మూడు దశాబ్దాల క్రితం 1992లో ఇరవై





ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటి నుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండు రెట్లు పెరిగింది. అయినా విద్య, ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం. గత కొద్ది కాలంగా విద్య, ఉద్యోగాలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసి రిజర్వేషన్లు పెంచమని అధికార పార్టీలకు ఒబిసి సంఘాలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వపెద్దలు ఈ విషయంలో నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బిసిల సంక్షేమం కొరకు స్థానిక రాష్ట్రాలు నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నాయి. యాభైరెండు శాతం పైగా జనాభా ఉన్న ఒబిసిలు ఇప్పటివరకు కేవలం పద్నాలుగు శాతం మాత్రమే రాజకీయంగా అవకాశాలు పొందారు. రాజ్యాధికారంలో వాటా లభించినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడడంతోపాటూ అణగారిన తమ బతుకులు బాగుపడతాయని ఒబిసిలు అందరూ భావిస్తుండడం గమనార్హం. అందుకు అనుగుణంగా ఒబిసిలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల సాధన కొరకు గత నాలుగు దశాబ్దాలుగా అన్ని రకాల ఒబిసి సంఘాలు నిర్విరామ పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. అయినా కేంద్రంలోని పెద్దలు ఒబిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విషయంలో నామమాత్రంగా కూడా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. ఒబిసిల జనగణన చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. ప్రస్తుత నారీశక్తి వందన్‌మహిళా బిల్లులో ఒబిసి మహిళలకు కోటా కల్పించమని అధికార, ప్రతిపక్షం, తటస్థంగా ఉన్నపార్టీలలో అత్యధిక భాగం పార్టీలు పార్లమెంటు ఉభయ సభల్లో స్పష్టం చేశాయి. ఈ విషయంపై కేంద్రప్రభుత్వం గుంభనంగా వ్యవహరిస్తూ తన అభిప్రాయాన్ని ఇంతవరకూ బహిర్గతం చేయకపోవడం చర్చనీయాంశం. అదే సమయంలో ఇదే కేంద్రప్రభుత్వం అగ్రవర్ణాల వారిలో పది శాతం లేని ఆర్థికంగా వెనుకబడినవారికి విద్య, ఉద్యోగాలలో పదిశాతం రిజర్వేషన్లు కల్పించింది.ఒబిసిల సమస్యల పరిష్కారంలో కేంద్రప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో మేధావులకు సైతం అంతుచిక్కడం లేదు. కేంద్రప్రభుత్వ పెద్దలలోని అత్యధికభాగం సభ్యులలో అగ్రవర్ణ భావజాలం ఉవ్వెత్తున ఎగిసిపడుతుండడంతోనే తమ సమస్యల పట్ల ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నట్లు దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లులో ఒబిసిలకు కోటా కల్పించకపోయినట్లయితే అన్నివర్గాల ప్రజలు అదేవిధంగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. చట్టసభల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తున్నట్లు? ఒబిసిలంటే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు భయమా?చులకనా? లేక తమకుగడ్డం గీసేవాళ్లు,బట్టలు ఉతికేవాళ్లు, కల్లు తెచ్చేవాళ్లు, బట్టలు నేసేవాళ్లు ఇంటికి ఇటుకలు మోసే వాళ్లు భవిష్యత్తులో దొరకరని భావిస్తున్నారా?లేక వీళ్లచట్టసభల్లో కూర్చోవడం ఇష్టంలేకనా?ఒబిసిలు చట్టసభల్లో రిజర్వేషన్లు అడిగేది రాజ్యాలు ఏలేందుకుకాదు,తమ బతుకులు బాగు చేసుకునేందుకు మాత్రమే అనేవిషయాన్ని కేంద్రప్రభుత్వ పెద్దలతోపాటు చట్టసభల్లో ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిఒక్కరూ గ్రహించాలి. మహిళాబిల్లు ఆమోదించి ఒబిసిబిల్లును విస్మరిస్తే బిజెపి,ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిరాజకీయ పార్టీరాబోయే ఎన్నికల్లో ఒబిసిల ఆగ్రహానికి గురిఅవుతాయని కచ్చితంగా చెప్పవచ్చు. ●

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!

వాసిలి సురేష్

రెండువేల నాలుగుసంవత్సరంలో కేంద్రంలో, రాష్ట్రంలో పాత పింఛను విధానం స్థానంలో ప్రవేశపెట్టబడిన సిపిఎస్ విధానం ఉద్యోగుల పెన్షన్‌హక్కుని హరించివేసి ప్రమాదకర పథకమని నేడుసర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సిపిఎస్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తంచేస్తూ ఉద్యోగులు అసంతృప్తిని తెలియచేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లోసిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలుచేస్తున్నారు. కానీ రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లో సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలుచేస్తామన్న రాష్ట్రప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అనే మరో కొత్తవిధానం ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని మరోప్రత్యామ్నాయ మార్గాలు ఏవైనా ఒప్పుకునే ప్రసక్తే లేదని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరసన కార్యక్రమాలు, కలెక్టరేట్లవద్ద ధర్నా కార్యక్రమాల కార్యాచరణ ప్రకటించాయి.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షన్ విషయంలో మరొక మారు పునరాలోచన చేయాలి.ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం వారి జీవితాలను మెరుగుపరిచే జీవితభద్రతనిచ్చే పాతపెన్షన్ పథకంఅమలుపరచాలి. పాతపెన్షన్ విధానంవల్ల కలిగేలాభాలు ఏమిటంటే ప్రభుత్వంతో జీవితాంతం సంబంధంఉంటుంది. అంటే సంవత్సరానికి రెండు డిఏలు,ఐదేళ్లకు ఒకసారి పీఆర్సీతో పెన్షన్ పెంపు సౌలభ్యం ఉంటుంది.పదవీవిరమణ తరువాత కూడా హెల్త్‌కార్డులు వర్తిస్తాయి. ఉద్యోగులు పెన్షన్ కోసం నిర్వహణ ఛార్జీలు చెల్లించనక్కర్లేదు. పెన్షన్ కొరకు ఉద్యోగి ప్రతినెలా చందా చెల్లించనవసరం లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణించినా కూడా వారి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా ఉంటుంది. జీవితాంతం పెన్షన్ సౌకర్యం కమ్యూటేషన్ సౌలభ్యం ఉంది. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉంటుంది. ఫ్యామిలీ పెన్షన్ కొరకు ఉద్యోగి ఒక్కరూపాయి చెల్లించనవసరం లేదు. కాంట్రి





బ్యూటరీ పెన్షన్ పథకం విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పదవీ విరమణ తరువాత ఉద్యోగికి, ప్రభుత్వానికి సంబంధం ఉండదు.పదవీ విరమణ తరువాత డిఏలు, పీఆర్సీ వర్తించవు. ఉద్యోగి ప్రతినెలా బేసిక్ పే, డిఏపై పదిశాతం అమౌంట్ చెల్లించాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఏకు ఉద్యోగి, ప్రతి సంవత్సరం నిర్వహణ ఛార్జీలు చెల్లించాలి. పదవీ విరమణ తరువాత హెల్త్‌కార్డులు వర్తించవు. షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్. అది కూడా 70 సంవత్సరాల వరకే. పదవీ విరమణ తరువాత తీసుకునే అరవై శాతం అమౌంట్‌కు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.మిగిలిన నలభై శాతం అమౌంట్‌తో అన్యూటీ ప్లాన్‌లు కొనవలసి ఉంటుంది. పెన్షన్‌కు ఎటువంటి గ్యారంటీ లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణిస్తేవారి కుటుంబానికి దిక్కులేదు. ఫ్యామిలీ పెన్షన్ వర్తించదు.ఉద్యోగం చేస్తూ మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి మాత్రమే ఫ్యామిలీ పెన్షన్‌వర్తిస్తుంది.అయితే అప్పటివరకు సిపిఎస్ ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలి. పదవీ విరమణ తరువాత కూడా ప్రభుత్వ పథకాలకు అనర్హులు. గ్రాట్యుటీ వర్తిస్తుంది.గ్యారంటీ పెన్షన్ స్కీమ్ విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పెన్షన్ కొరకు పది శాతం చందా తప్పకుండా చెల్లించాలి.పెన్షన్ అంటే ఉద్యోగికి రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వం చెల్లించే భరణంలేదా జీవనభృతి.ఉద్యోగి నుండి చందా తీసుకుంటే దానిని పెన్షన్ అనిఎలా పిలుస్తారు? రిటైర్మెంట్ తరువాత యాభైశాతం పెన్షన్ కావాలంటే ఉద్యోగి తనప్రాన్ అకౌంట్‌లో అప్పటివరకు దాచుకున్న మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. సిపిఎస్ ఉద్యోగి డబ్బును మొత్తం ప్రభుత్వం తీసుకుని నెలసరివాయిదాలు చెల్లించినట్లు నెలనెలా అకౌంట్‌లోవేస్తారు. పూర్తియాభైశాతం పెన్షన్‌కావాలంటే 33 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి ఉండాలి. యాభైశాతం పెన్షన్ కావాలంటే పాక్షిక ఉపసంహరణ చేసి ఉండకూడదు. డిఏలు వర్తిస్తాయి. పీఆర్సీ వర్తించదు.మినిమం పెన్షన్ పదివేలరూపాయలుగా ఉంటుంది.ఫ్యామిలీ పెన్షన్ వర్తిస్తుంది.అయితే ఉద్యోగి ప్రాన్ అకౌంట్‌లోని మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. రిటైర్మెంట్ తరువాత హెల్త్‌కార్డుల అమలు గురించి క్లారిటీ లేదు. అడిషనల్ క్వాంటంఆఫ్ పెన్షన్‌వర్తించదు. పదవీవిరమణ తరువాత సిపిఎస్ ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ వర్తింపు గురించి క్లారిటీలేదు.సిపిఎస్ జిపిఎస్ వద్దు. 1980 పెన్షన్ రూల్స్‌ప్రకారం ఉన్న పాతపెన్షన్ మాత్రమే ఇవ్వాలి. ●

# జి-20 విజయంతో పెరిగిన భారత్ కీర్తి!



పుప్పల నరసింహం
సీనియర్‌జర్నలిస్టు

ప్రతిష్టాత్మక జి-20 శిఖరాగ్ర సదస్సు అత్యంత వైభవంగా గతవారం సంపన్నమైంది.అధ్యక్ష స్థానంలోని భారత్ తనను తాను ఎంతో గొప్పగా ఆవిష్కరించుకుంది. కూటమి చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో శిఖరాయమానంగా సదస్సు నిర్వహించి సభ్యదేశాల మన్ననలు పొంది, మనసులు గెలుచుకుంది. కేవలం బాహ్య అలంకరణ, సౌందర్యమే గాక, భారత తాత్వికత, దార్శనికత అడుగడుగునా ఆహుతులను అబ్బురపరిచింది. విశ్వశ్రేయస్సు విశ్వకల్యాణమే శ్వాసగా భావించే భారతీయ ఆత్మను ఎంతో శక్తిమంతంగా భారత్ ప్రదర్శించింది. ఇక అన్నిదేశాల ఏకాభిప్రాయ సాధనతో రూపొందించిన 'ఢిల్లీ డిక్లరేషన్'నూ అది ప్రతిఫలించడం మహాద్భుతం. ఒకే భూమి, ఒకే కుటుంబ, ఒకే భవిష్యత్,వెరసి వసుధైక కుటుంబమ్ అన్న మానవీయ పరిమళం సదస్సు ప్రాంగణమంతా గుబాళించింది. ఇదేకదా భారతీయత అంటే, ఇదే కదాగాయపడిన దేశాలకు విశ్వసనీయత ఓదార్పు మలాం రాయడమంటే.భూగోళపు ఉత్తర, దక్షిణ ప్రాంత దేశాలమధ్య అంతరాలు అంతరించి సమస్త మానవాళి వికాసనమే కీలకమని అందరి గుండెలకు హత్తుకునేలా భారత్ వివరించి చెప్పిన వైనం. విశ్వకళ్యాణానికి బీజం వేసినట్లయింది. ఇది యుద్ధాల శకం కాదు. అణుయుద్ధాల కాలం అసలే కాదన్న భారత్ మాట ప్రపంచానికి శిరోధార్యం కావడం భారత తాత్వికత సాధించిన తాజా ఘన విజయం. ప్రకృతి ప్రకోపాలు, ఆర్థిక సంక్షోభాలు, విశ్వాసలేమితో ఏర్పడే ఉద్రిక్తతలు, ఇలాగే కొనసాగితే అంతిమంగా మిగిలేదేమిటి? అని ఆత్మపరిశీలన చేసుకుని సరైన నిర్ణయం తీసుకునేందుకు ప్రధాని మోడీ ప్రదర్శించిన చాణక్యం,నైపుణ్యం, దౌత్య బలం ఎంతో గొప్పఫలితాల్ని ఇచ్చింది.ప్రపంచంలోని అధిక జనాభా, 85శాతం జిడిపి గల ఈ కూటమికి జవసత్వాలు అందించడమేకాక, దిశానిర్దేశం చేస్తూ అరుదైన ఉత్ప్రేరక మంత్రంలా 'డిక్లరేషన్' రూపొందించడం అత్యంత కఠినమైన కసరత్తు అయినప్పటికీ దిగ్విజయంగా పూర్తిచేసి భారత విద్వత్‌ను, విశిష్ట,విశేష మేధస్సును ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. తాజాగా ఆఫ్రికా దేశాల యూనియన్ (ఏయూ)కు శాశ్వత సభ్యత్వం అందరి ఆమోదంతో కల్పించడంతో భారత్ దౌత్యనైపుణ్యం అంకితభావం మరింతగా ద్యోతకమైంది. ఆఫ్రికాలోని పేదదేశాలకు అన్ని విధాలా అండగా నిలవాల్సిన ఆవశ్యకతను గుర్తించి అటుగా బలమైన అడుగులు వేయడం భారత తాత్వికతకు మరో గొప్ప నిదర్శనమే చెప్పాలి. ఆర్థిక అంతరాలు, వెనుకబాటుతనం, వివక్ష, వెలివేత 21వ శతాబ్దపు ప్రజాస్వామ్యయుగంలో ఏమాత్రం అభిలషణీయం కాదని మొత్తం ప్రపంచంపై దానిప్రభావం నకారాత్మకంగా పడుతుందని చాటిచెప్పి దాఖలాలు చూపి ఆయా దేశాలను ఆర్థికంగా, సాంకేతిక పరిజ్ఞానంతో ఆదుకోవడానికి అనుసంధానం చేయడానికి భారత్ అందరిని ఒప్పించింది. నిజమైన స్వాతంత్య్రం తమకు ఇప్పుడే లభించినట్లుగా 'ఏయూ'లోని పలు దేశాలు సంతోషంగా సంబరాలు చేసుకోవడమంటే ఇది భారత్ సాధించిన ఘన విజయంగా భారతీయతలోని చెదిరిపోని చెరిగిపోని మానవీయ లక్షణమని భావించాలి. అగ్రరాజ్యం అమెరికాసైతం భారత ప్రతిపాదనలకు, దృక్పథానికి ఎక్కడా అడ్డంకులు సృష్టించకుండా సహకరించడమంటే భారత్ విలక్షణ శక్తి, సంపన్నతే అందుకు కారణమన్నా అతిశయోక్తి అవదు.రుణవితరణ, ఆర్థిక సంస్థ పునర్వ్యస్థీకరణ సంస్కరణలకు సైతం అమెరికాతోసహా అన్నిదేశాలు అంగీకరించడం గమనార్హం. దీనివల్ల పేదదేశాలకు ఎంతో మేలుకలుగుతుంది. వాటి ఆర్థిక వికాసానికి బాటలు పడతాయి. సమ్మిళిత వృద్ధి జరుగుతుంది. అంతిమంగా మానవ వికాసం కొత్తఉషస్సులా తేజోవంతమవుతుంది. కూటమి లక్ష్యం ఇదేకదా. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలం విమానాశ్రయం నుంచి నేరుగా ప్రధాని మోడీ అధికార నివాసానికి చేరుకుని అక్కడ ద్వైపాక్షిక చర్చలు జరిపి జి-20 సదస్సు చక్రం కదలికకు అంకురార్పణ చేయడం, అనంతరం అప్రతిహతంగా ప్రపంచం అబ్బురపడేలా, విరోధులు సైతం ఊపిరి బిగపట్టి వీక్షించేలా భారతమంటపం కళకళలాడింది. తళుకులీనింది. తాండవమాడే అంతెత్తు నటరాజమూర్తిని దాటుకుని, పచ్చికబయళ్లు, ఫౌంటేన్లు, భారతీయ సంగీత ఝరిని ఆస్వాదిస్తూ లోపలికి అడుగిడి మయసభను చూస్తున్నామా? అన్న విస్మయంతో అతిథులు ఉత్తేజితులయ్యారంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. మంటపం అంటేనే శుభసూచకం, భారతీయ సంస్కృతికి పర్యాయపదంగా ధ్వనించే శోభస్కర మాట. దాన్ని మరింత శోభాయమానం చేసేలా ఐదువేల ఏళ్ల భారతీయ, ప్రజాస్వామ్య, సంప్రదాయ సాంస్కృతిక, కుడ్యచిత్రాలు, వర్ణచిత్రాలు, ఆధునిక కృత్రిమ మేధ(ఏఐ) మాధ్యమంలో చరిత్రను,సమాచారాన్ని పొందుపరిచి ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని సభ్యదేశాలకు చూపడంతో, భారతీయ ఆత్మఎంత విశిష్టమైనదో, ఇక్కడి నీరు, గాలి ఎంత పవిత్రమో చాటిచెప్పడంతో ప్రతినిధుల జ్ఞానచక్షువులు విప్పారాయన్నా పొరపాటవదు. కోణార్క్ సూర్యదేవాలయానికి చెందినరథచక్రం బ్యాక్‌డ్రాప్‌గా (నేపథ్యంలో) ప్రధాని ఆహుతులకు స్వాగతం పలికి ఆ శిల్పకళ విశిష్టతను, చారిత్రక వైభవాన్ని వివరించడం,అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిథుల కిచ్చిన విందు సందర్భంలో వేల ఏళ్లనాటి నలంద విశ్వవిద్యాలయం ఆనవాళ్ల బ్యానర్‌ను బ్యాక్ డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, జ్ఞానానికి, పరిశోధనలకు, భారత్ క్రీస్తు పూర్వం నుంచే పెద్దపీట వేసి ప్రపంచాన్ని ఆకర్షించిన అంశాన్ని ప్రధాని అందరికి దగ్గరుండి క్లుప్తంగా వివరించడం,ఇక రెండవరోజు రాజ్‌ఘాట్‌లో జాతిపితకు ప్రపంచప్రముఖ నాయకులు పుష్పాంజలి ఘటించే సందర్భంగా సబర్మతీ ఆశ్రమం బ్యానర్‌ను బ్యాక్‌డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, దానిగూర్చి వివరించడంతో సంపూర్ణత సమకూరినట్లయింది. వైవిధ్యభరిత అనుభూతిని అతిథులు పొందారు.ఇక బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ ఢిల్లీలోని అక్షరధామ్ మందిరాన్ని సందర్శించి సాష్టాంగ ప్రణామం చేయడం భారతీయ సంస్కృతికి,సంప్రదాయానికి ఆయనిచ్చే విలువ,గౌరవం మరోసారి రుజువైంది. సదస్సు సందర్భంగా ఇది హైలైట్‌గా నిలిచింది. అలాగే జపాన్ ప్రధాని సతీమణి కంచిపట్టుచీరకట్టి భర్తతోపాటు వేదికపైకి రావడం అందరిని అబ్బురపరిచిన మరో అంశం. భారతీయత పట్ల అనురక్తి, ఆసక్తిని ఆమె అలా వ్యక్తపరిచారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఉన్నతాధికారి గీతాగోపీనాథ్ కూడా చీరకట్టుతో మన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కనిపించారు. 'భారతీయత' అతిథులను కమ్మేసిందంటే ఏమాత్రం పొరపాటు అవదు. సదస్సుల్లో కీలక పరిణామం భారత్ మిడిల్‌ఈస్ట్ (అరబ్బు దేశాలు) మీదుగా యూరప్-ఇజ్రాయిల్‌కు రైలు సముద్ర మార్గం కారిడార్ ఏర్పాటుకు అంగీకారం కుదరడం. దీంతో అనేక పేద దేశాలు వాణిజ్యపరంగా ఇతరత్రా లబ్ధిపొందడమే గాక ప్రధాన స్రవంతిలో చేరిన భావన వారిలో కలుగుతుంది. ఇలాంటిదే చైనాకు చెందిన 'బిల్డ్‌రోడ్డు' ప్రాజెక్టునుంచి ఇటలీ వైదొలుగుతున్నట్టు, ఈ సందర్భంగా ప్రకటించడంతో ఆ ప్రాజెక్టుపూర్తిగా అయోమయంలో పడినట్లు పరిశీలకుల భావన.భారత ప్రతిపాదిత ప్రాజెక్టు పెద్దఎత్తున స్వాగతం పలుకుతున్నారు. ఏదిఏమైనా ఇంతటి చారిత్రాత్మక అపురూప సదస్సునిర్వహణ, కత్తులు దూసుకునే వారిని కలహాలతో కాలంగడిపే వారిని ఏకాభిప్రాయానికి తీసుకొచ్చి విజయవంతంగా డిక్లరేషన్ రూపొందించడం వెనుక మన విదేశాంగ మంత్రుల అవిశ్రాంత శ్రమ దాగిఉంది. ప్రధాని వారందరికి వేదికపై నుంచే ధన్యవాదాలు పలికి వారిలో నూతనోత్సాహం నింపారు. ఏ ప్రమాణంతో చూసినా, ఏ కొలమానంతో కొలిచినా ఇదో మిలినీయం మిరాకిల్ అని చెప్పకతప్పదు. దీనివెనుక 'భారతీయ ఆత్మ' దాగి ఉందని జగత్ అంతటికీ భారత కీర్తి వ్యాపించిందని మరువరాదు. ●

# ప్రజావాక్కు



## సీనియర్ సిటిజన్లకు ఊరట

ఎపి ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు మరింత సులభతరమైన ప్రయాణానికి వీలు కల్పించింది. ప్రస్తుతం 60ఏళ్లు దాటిన వారికి టిక్కెట్‌పై 25శాతం రాయితీ అందిస్తున్నారు. అందుకు ప్రయాణ సమయంలో ఆధార్‌కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడికార్డు వంటి గుర్తింపుకార్డును కండక్టర్‌కు చూపాల్సివచ్చేది. వృద్ధులు ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డును తమవెంట తీసుకువెళ్లడం మరిచిపోయేవారు. కండక్టర్ అడిగినప్పుడు గుర్తుకువచ్చేది. కార్డు లేకపోవడంతో పూర్తి ఛార్జీ చెల్లించాల్సివచ్చేది.దీంతో వారికి రాయితీలభించేదికాదు. ఇకపై ఈ గుర్తింపుకార్డును ఫోన్లోడిజిటల్ రూపంలో ఉన్నా రాయితీకి అనుమతించేలా ఆర్టీసీకి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వేషన్ చేసుకునే సందర్భంలోనూ ఈ నిబంధన వర్తిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అడ్డాకూలీల భవన్ ఏర్పాటు చేయాలి

ఎటువంటి నిర్మాణంచేపట్టాలన్నా,మరమ్మతులు చేయాలన్నా, రోడ్డు వేయాలన్నా ఏ పనికైనా అడ్డాకూలీలు తప్పక అవసరం ఉంటారు. ఒక విధంగా చెప్పాలంటే మనదేశానికి వీరే అసలైన బలమైన పునాదులు. ఈ అడ్డ కూలీలు చౌరస్తాల వద్ద ప్రతి ఉదయంనుండి సాయంత్రం వరకు పనికోసం ఎదురు చూస్తూ ఉంటారు. ఎదురుగా వస్తున్న ప్రతి మనిషి తమ కోసమే వస్తున్నారని గంపెడు ఆశతోఎదురు వెళుతుంటారు. ఈ అడ్డాకూలీలకురోజుకు మగవారికి రూ.800ఆడవారికి రూ.700 చొప్పున కూలీ పైసలు ఇస్తారని తెలుస్తున్నది. ఆ రోజు పని దొరికితే వారి జీవితంలో ఆ రోజు గడిచినట్టే. అయితే వీరుప్రతిరోజూ ఏ కాలమైనా కాళ్లపై నిలుచోని రోజువారి పనికోసం గంటల తరబడి ఎదురుచూస్తుంటారు. అడ్డాకూలీలు గౌరవంగా తమ దైనందిన జీవనయానం కొనసాగించడానికి వసతులు ఏర్పాటు చేస్తూ ఒక భవనం ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## ప్రజల చేతుల్లో పార్టీల భవిష్యత్తు

ఎన్నికల సమయంసమీపిస్తుండటంతో రాజకీయపార్టీల్లో హడావిడి మొదలైంది.అన్ని ఎన్నికలుఒకేసారి జరిగేఅవకాశం ఉంది. కాబట్టి ఎవరికి వారు తమ తమ పార్టీల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారం అందుకోవాలని దృఢసంకల్పంతో అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఏపార్టీ అయితే అధికారంలోకి వస్తుందో ఆపార్టీ ప్రజలకు మంచి పాలనను అందించాలి. లేకుంటే తిరగబడతారు.

- రామరాజు, హైదరాబాద్

## మనుషులు మారాలి

మనుషులందరూ ఒకేలా ఉండరు.కొందరు ఎదుటివారికి ఉపకారం చేయాలని చూస్తారు.మరికొందరేమో అపకారం చేయడంలో ముందుంటారు. మంచి స్వభావం ఉన్నవారు ఇతరులను గౌరవిస్తారు. అహంకారపూరిత వ్యక్తులు ఎవ్వరినీ లక్ష్యపెట్టరు. ఒక మంచి పనిచేస్తే అది ప్రచారంలోకి రావడం కష్టం. వచ్చినా ఆదిఆలస్యంగా ప్రచారంలోకి వస్తుంది. అదే చెడు పని మాత్రం అతి శీఘ్రంగా అంతటా వ్యాపిస్తుంది.ఇది లోకస్వభావం. మనిషిలో ఎన్ని మంచి గుణాలున్నా అవి లెక్కలోకిరావు. ఒక్క చెడు గుణం ఉంటేచాలు. దాన్ని భూతద్దం పెట్టి చూస్తారు. అహంకారంతో తమ ఆధిక్యతను నిరూపించుకుంటారు. అందుకే ఎవరు ఏమనుకున్నా మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవారిపట్ల కరుణ చూపి మంచి మనసుతో వారికి సహాయం చేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## నామినేషన్ ఫీజులు తగ్గించాలి

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు వార్డుమెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి, జిల్లా పరిషత్ ఛైర్మన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ్యులు,రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి, దేశంలో ప్రధాన మంత్రి పదవికి నూతన అభ్యర్థులు రానున్నారు. 2024వ సంవత్సరంలో ఎన్నికలు చాలా జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న నామినేషన్ ఫీజులను చాలా వరకు తగ్గించాలి. సామాన్య ప్రజలు ప్రజాస్వామికవాదులు పోటీ చేసే విధంగా దరఖాస్తు ఫీజులు ఉండాలి. జనరల్‌స్థానాలు, ఎస్సీ,ఎస్టీ, బిసి మహిళలు, వికలాంగులు అభ్యర్థులు పోటీ చేసే స్థానాలలో నామినేషన్ ఫీజులను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## రిజర్వేషన్‌ను అమలు చేయాలి

ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం హర్షణీయం.దాదాపుగా పార్లమెంటులోని అన్ని పార్టీలు ఈ బిల్లును బలపరచడం మహిళా లోకం చారిత్రాత్మక విజయం అని అభివర్ణించకతప్పదు. ఆ తరువాత కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు దీనిని ఆమోదించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఎంత త్వరగా పూర్తయితే అంత మంచిది. బిల్లు చట్టరూపం దాల్చితేలోక్‌సభతోపాటు రాష్ట్రాలశాసనసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు దాఖలుపడతాయి.ఇది ఒక్కరోజులో చోటుచేసుకున్న పరిణామం ఏమీకాదు. దశాబ్దాల తరబడి మహిళాలోకం చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాడుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల దారుణ హత్యతో వేడెక్కిన మణిపూర్: పెల్లుబికిన నిరసనలు



**ఇంఫాల్, సెప్టెంబరు 26:** ఇప్పుడిప్పుడే ఆంక్షల చట్రం నుండి బయటపడుతోన్న మణిపూర్‌లో తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలు సంచలనంగా మారాయి. దాంతో ఒక్కసారిగా నిరసనలు పెల్లుబికాయి. రాజధాని నగరం ఇంఫాల్‌లో వందలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆ దారుణాన్ని నిరసించారు. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్ల సమయంలో చోటుచేసుకున్న ఈ దారుణం ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చింది. మృతులు మైతేయ్ వర్గానికి చెందిన 17 యేళ్ల అమ్మాయి, 20 యేళ్ల అబ్బాయిగా గుర్తించారు. వారిని సాయుధులు కిడ్నాప్ చేసి, హత్య చేసినట్లుగా తెలుస్తోంది. పొదల మధ్యలో విద్యార్థుల మృతదేహాలను పడేసిన మరో ఫొటో కూడా వైరల్ అయింది. దీంతో ఈ ఘటన మరోసారి దుమారం రేపింది. ఇది తోటి విద్యార్థుల ఆగ్రహానికి దారితీసింది. దాంతో వందలాది మంది విద్యార్థులు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నివాసంవైపు దూసుకెళ్లేందుకు యత్నించగా భద్రతా సిబ్బంది వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ షెల్స్, స్మోక్ బాంబ్స్‌ను వాడాల్సి వచ్చింది. పోలీసులు లాఠీ చార్జి చేయడంతో 30 మంది గాయపడ్డారని, వారిలో ఎక్కువ మంది బాలికలే ఉన్నారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడినవారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. జులై 6వ తేదీన ఆంక్షలు సడలించడంతో అమ్మాయి నీట్ కోచింగ్ నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. పరిస్థితులు సద్దుమణిగాయని భావించిన ఆమె తర్వాత తన స్నేహితుడితో బైక్‌పై లాంగ్ డ్రైవ్‌కు వెళ్లింది. ఇక అప్పటి నుంచి వారి జాడలేకుండా పోయింది. వారు ఇంఫాల్‌కు సమీపంలోని నంబోల్‌వైపు వెళ్లినట్లు సిసిటివి కెమెరాల్లో రికార్డ్ అయిందని పోలీసులు అప్పట్లో వెల్లడించారు. ఈ క్రమంలోనే సాయుధులు వారిని కిడ్నాప్ చేసి హత్య చేసి ఉండవచ్చని భావిస్తున్నారు.

# బెంగళూరు బంద్, వెయ్యిమందికి పైగా అరెస్టు



**బెంగళూరు, సెప్టెంబరు 26:** కావేరీ నీటిని తమిళనాడుకు విడుదల చేయరాదంటూ కన్నడనాట ఆందోళనలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. తమిళనాడుకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్న కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆదేశాలపై రైతు సంఘాలు భగ్గుమంటున్నాయి. మంగళవారం బెంగుళూరు బంద్‌కు పిలుపునిచ్చిన రైతు సంఘాలు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బెంగళూరులోని విధాన సౌధ నుంచి రాజ్‌భవన్ వైపు నిరసనకారులు ప్రదర్శన చేపట్టగా నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న కారణంగా దాదాపు 1000 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక జలసంరక్షణ సమితి సారథ్యంలో రైతు సంఘాలు, కన్నడ అనుకూల సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కు బిజెపి, జెడిఎస్ మద్దతు ప్రకటించాయి. ఈ బంద్ నేపథ్యంలో కన్నడ అనుకూల సంస్థలు ఫ్రీడమ్ పార్కు, రాజ్‌భవన్, టౌన్‌హాల్ వద్ద నిరసనలు చేపట్టాలని రైతు, పలు కన్నడ సంఘాలు భావించగా పోలీసులు మాత్రం ఫ్రీడమ్ పార్కులో మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా కాటన్‌పేట బద్ద భారీగా పోలీసులను మోహరించారు. అత్యవసర సర్వీసులు మినహా మిగతా దుకాణాలన్నింటినీ మూసివేశారు. మరోవైపు నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ బెంగళూరు అర్బన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కెఎ దయానంద్ ఆదేశాలు ఇచ్చారు. అయితే క్యాబ్ సర్వీసులు ఈ రోజు యథాతథంగా నగరంలో నడుస్తాయని, ఓలా, ఉబర్ డ్రైవర్లు, ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తన్వీర్ పాషా ఇప్పటికే స్పష్టం చేశారు. నగరంలో హోటళ్లు, రెస్టారెంట్లు తెరిచే ఉన్నప్పటికీ బెంగళూరు హోటళ్ల సంఘం తమ బాధ్యతగా ఈ బంద్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపింది. శుక్రవారం నాటి రాష్ట్రవ్యాప్త బంద్ నేపథ్యంలో హోటళ్లు మూతపడే అవకాశం ఉంది. ఆటో డ్రైవర్లు సైతం నేటి బెంగళూరు బంద్‌కు మద్దతు తెలిపినట్లు సమాచారం, అటు, వాల్‌మార్ట్, గూగుల్, ఐబిఎం, యాక్సెంచర్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు బెంగళూరులోని తమ ఉద్యోగులు ఈ రోజు ఇంటి నుంచే పనిచేయాలని సూచించాయి. కర్ణాటక, తమిళనాడు మధ్య కావేరీ జలాల కోసం జగడం బ్రిటిష్ కాలం నుంచే కొనసాగుతోంది.

# అరుణాచల్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని కేంద్ర క్రీడలశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. దీనిపై వెనక్కితగ్గే ప్రసక్తేలేదని ఆయన అన్నారు. హాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అథ్లెట్లకు చైనా వీసా నిరాకరించడంపై ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒలింపిక్ చార్టర్ ప్రకారం ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్న దేశం అందులో పాల్గొనే అథ్లెట్లకు ఖచ్చితంగా వీసా మంజూరు చేయాలన్నారు. కానీ, ప్రస్తుతం ఆసియా క్రీడలకు ఆతిథ్యమిస్తున్న చైనా ఉద్దేశపూర్వకంగానే ఆ ముగ్గురు అథ్లెట్లకు వీసా, అక్రిడిటేషన్ నిరాకరించిందని విమర్శించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలుస్తున్న డ్రాగన్, ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన ముగ్గురు అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించడంపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఉద్దేశపూర్వకంగానే చైనా ఈ చర్యలకు దిగిందని అధికారికంగా ఫిర్యాదు చేసింది. భారత్ అథ్లెట్లపై వివక్ష చూపడం సరికాదన్న అనురాగ్ ఠాకూర్ తన చైనా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు.

# అయోధ్య రామమందిరం డిసెంబర్‌లో పూర్తి, జనవరిలో ప్రారంభోత్సవం

## రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా



**లక్నో, సెప్టెంబరు 26:** అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మూడంతస్తుల ఈ ఆలయం గ్రౌండ్ ఫ్లోర్ డిసెంబర్ చివరి కల్లా పూర్తవుతుందని రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 22న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఉండవచ్చని అన్నారు. జనవరి 20 నుంచి 24 మధ్య ఏరోజైనా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటారని, ఖచ్చితమైన తేదీని ప్రధానమంత్రి కార్యాలయం ఇంకా తెలియజేయలేదని చెప్పారు. ఆలయ నిర్మాణ పనులపై మిశ్రా మాట్లాడుతూ, ఆలయ శిఖరానికి సంబంధించిన డిజైన్ వర్క్ జరుగుతోందని, ఏటా శ్రీరామనవమి రోజున గర్భాలయంలోని దేవతావిగ్రహాలపై సూర్యకిరణాలు ప్రసరించేలా దీన్ని డిజైన్ చేస్తున్నారని చెప్పారు. బెంగళూరులో శిఖర నిర్మాణం జరుగుతోందని, సైంటిస్ట్‌ల పర్యవేక్షణలో డిజైన్‌వర్క్ జరుగుతోందన్నారు. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పుణెలోని మరో ఇన్‌స్టిట్యూట్ కలిసి కంప్యూటరైజ్డ్ ప్రోగ్రాం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. కాగా, అయోధ్యరామాలయం రామ్‌లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రాణప్రతిష్ఠ చేసే కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీని శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు లాంఛనంగా ఆహ్వానించనుంది. జనవరి 14వతేదీ మకరసంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ ప్రక్రియ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనుంది.

పదిరోజుల పాటు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఉంటాయి. ప్రాణప్రతిష్ఠ అనంతరం జనవరి 24 నుంచి భక్తులకు దర్శనానికి అనుమతించే వీలుంది. కాగా, ప్రాణప్రతిష్ఠకు ఎందర్ని ఆహ్వానించనున్నారని అడిగినప్పుడు సాధువులు, సంతులు, రామాలయ ఉద్యమంతో ముడిపడిన వ్యక్తులతో సహా 10,000 మందితో ప్రాథమిక జాబితా సిద్ధం చేస్తున్నామని మిశ్రా తెలిపారు.

# బకాయిల వివాదం, 50 లక్షల లెటర్లతో తృణమూల్ సిద్ధం!

**కోల్‌కతా, సెప్టెంబరు 26:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల విడుదల విషయంలో పశ్చిమబెంగాల్, కేంద్రప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని పశ్చిమబెంగాల్ పోరాడుతుంది అని తృణమూల్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించడంతోపాటు మరుసటి రోజు నగరంలో



డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో తృణమూల్ కాంగ్రెస్ భారీ నిరసనకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 50 లక్షల లెటర్లను కేంద్ర మంత్రికి పంపించనున్నట్లు తెలిపింది. ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్నప్పటికీ బకాయిలు మాత్రం విడుదల చేయడంలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిశ్చయించాం. ఇప్పటివరకు 50 లక్షల లేఖలను సేకరించాం. ప్రధాని మోడీ కార్యాలయంతోపాటు కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు వీటిని పంపిస్తాం. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఉపాధి హామీ పథకంతోపాటు గ్రామీణ్ ఆవాస్ యోజనకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.50వేల కోట్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలుపుదల చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీంతో దేశ రాజధానిలో నిరసనలకు సిద్ధమైంది. ఇందుకు అనుమతికోసం ప్రయత్నించినప్పటికీ ఇప్పటివరకు రాలేదని సమాచారం. ఈ క్రమంలోనే కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు లేఖలను పంపిస్తామని తృణమూల్ కాంగ్రెస్ వెల్లడించింది.

# ఆధారాలు లేకుండా ట్రూడో ఆరోపణలా?: భారత్‌కు మద్దతుగా శ్రీలంక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కెనడాతో వివాదం విషయంలో భారత్‌కు పొరుగుదేశమైన శ్రీలంక నుంచి మద్దతు లభించింది. ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి అలీ సబ్రీ తాజాగా ఓ ఆంగ్ల వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జస్టిన్ ట్రూడో ఎటువంటి ఆధారాలు ఇవ్వకుండా దారుణమైన ఆరోపణలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. కొందరు ఉగ్రవాదులకు కెనడా సురక్షితమైన అడ్డాగా మారింది. ఎటువంటి ఆధారాలు లేకుండానే కెనడా ప్రధాని దారుణమైన ఆరోపణలతో ముందుకొచ్చినట్లు అనిపిస్తోంది. ఇలాంటి ఆరోపణలనే శ్రీలంకపై కూడా వేశారు. మా దేశంలో ఎటువంటి హత్యాకాండ జరగలేదని అందరికీ తెలుసు. బలహీనమైన ఆరోపణలతో ట్రూడో ముందుకు రావడాన్ని చూసి నేనేమీ ఆశ్చర్యపోలేదు. నాజీలతో కలిసి పనిచేసిన వారికి ట్రూడో స్వాగతం పలకడం నిన్న చూశాను. అందుకనే ఆయన చర్యలు ప్రశ్నార్థకం అని వ్యాఖ్యానించారు. చైనా పరిశోధన నౌక షియాన్ 6 అక్టోబర్‌లో శ్రీలంకకు రానుంది. ఈ నేపథ్యంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై శ్రీలంక మంత్రి అలీ సబ్రీ మాట్లాడుతూ తాము అనుమతులు ఇవ్వడానికి ఓ విధానం ఉందని పేర్కొన్నారు. తాము భారత్ సహా మిత్రదేశాలను సంప్రదిస్తామన్నారు. గతంలో కూడా ఇటువంటి చర్చ చాలాకాలం జరిగింది. మేము ఒక ఎస్‌వోపి తో ముందుకు వచ్చాం. దీనిని తయారు చేసే సమయంలో మేము మిత్రులను సంప్రదించాము. వీటిల్లో భారత్ కూడా ఉంది. ఈ నేపథ్యంలో చైనా నౌక మా నిబంధనలు పాటిస్తే ఎటువంటి సమస్య లేదు. పాటించకపోతే మాత్రం మాకు అభ్యంతరాలున్నాయి. నాకు తెలిసినంతవరకు షియాన్ 6కు అనుమతులు ఇవ్వలేదు. చర్చలు జరుగుతున్నాయి. భారత్ ఆందోళనలు వాస్తవమైనవి. మాకు అవి చాలా ముఖ్యం. మా ప్రదేశాన్ని శాంతియుతంగా ఉంచాలని మేము ఎప్పుడూ చెబుతుంటాం అని పేర్కొన్నారు. విదేశీ నౌకలు, విమానాలు శ్రీలంక పరిధిలో ప్రయాణించే సమయంలో ఎస్‌వోపిని పాటించాల్సిందేనన్నారు. చైనాకు చెందిన పరిశోధన నౌక షియాన్6 అక్టోబర్‌లో శ్రీలంక తీరంలో లంగరేయనుంది. ఇక్కడ ఆ నౌక పలు పరిశోధనలు నిర్వహించనుంది. మరోవైపు అమెరికా అండర్ సెక్రటరీ విక్టోరియా నూలాండ్ ఇటీవల శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రితో భేటీ అయిన సమయంలో ఈ నౌక విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు.

# కేసు విచారణకు 40 యేళ్లు, 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మేనకోడలిపై హత్యాచారం కేసు విచారణలో 40 యేళ్ల తీవ్ర జాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పశ్చిమబెంగాల్‌కు చెందిన 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన అప్పీలుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిదిగా కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. దోషికి విధించిన శిక్షను రద్దు చేసేందుకు నిరాకరిస్తూ మే 2023లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా. జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. విచారణ పూర్తి చేసేందుకు ఇంత జాప్యం ఎందుకని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హత్యాచార ఘటన 1983లో జరిగితే 40ఏళ్ల తర్వాత కస్టడీకి తీసుకోవడంపై ఆశ్చర్యం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సునీల్ ఫెర్నాండెజ్ వాదనలు వినిపించారు. ఈ కేసును హైకోర్టుకు బదిలీ చేయాలని కోర్టుకు విన్నవించారు. కేసు నమోదైన నాటి నుంచి అతడు బెయిల్‌పైనే ఉన్నాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా అతడిని మళ్లీ బెయిల్‌పై విడుదల చేయాలన్న ఆలోచనని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. 1983, 1988 మధ్య కాలంలో ఈ కేసుపై పూర్తి స్థాయిలో విచారణ జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే అప్పీలుదారు తన వద్ద ఇతర ఆధారాలు న్నాయంటూ కోర్టును ఆశ్రయించారని, బాధితురాలు సూసైడ్ లేఖ రాసిందంటూ కొత్త వాదనను తెరమీదకు తెచ్చారని అన్నారు. అయితే ఎఫ్ఐఆర్‌లో సూసైడ్ నోట్ ప్రస్తావన లేకపోవడంతో ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత 1988 నుంచి 2018 వరకు దీనిపై విచారణ జరగలేదని వివరించారు. దీనిపై జస్టిస్ అభయ్ ఓకా స్పందిస్తూ స్టే కోసం దరఖాస్తు చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బెయిల్‌పొందేందుకు ఖచ్చితంగా ఇంతకాలంపాటు జైలుశిక్ష అనుభవించాలని నియమం ఏమీలేదని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వ న్యాయవాది రెండు వారాల గడువు కోరగా ధర్మాసనం తిరస్కరించింది. సంబంధిత అంశాలన్నీ ఇప్పటికే ట్రయల్ కోర్టు రికార్డుల్లో ఉన్నాయంటూ పిటిషనర్‌కు బెయిల్ మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన విచారణను వేగవంతం చేయాలని హైకోర్టును ఆదేశించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 40 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,565కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,078మంది కోలుకోగా 456 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణం గా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,480కి చేరగా, 80,22,747మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,286కి చేరింది. అందులో 68,35,226మంది కోలుకున్నారు. 72,042 మంది మరణించారు.

# గత 30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** గత 30 రోజుల్లో భారత దౌత్యం సరికొత్త శిఖరాగ్రాలను అందుకుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ వ్యవధిలో తాను 85 మంది ప్రపంచ నేతలను కలిసినట్లు చెప్పారు. జి20 సదస్సులో భాగంగా తీసుకున్న కొన్ని నిర్ణయాలు 21వ శతాబ్దపు ప్రపంచ దిశను మార్చే శక్తి కలిగి ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులను, వివిధ వృత్తుల్లోని యువ నిపుణులను అనుసంధానం చేసేందుకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన జి20 యూనివర్సిటీ కనెక్ట్ తుది వేడుకను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. అంతర్జాతీయంగా భిన్న పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఇన్ని దేశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం చిన్న విషయం కాదు అని ఇటీవల జి20 సదస్సును గుర్తుచేస్తూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి ప్రయాణం కానసాగాలంటే స్పష్టమైన, స్థిరమైన పాలన అవసరమని స్పష్టం చేశారు. చంద్రయాన్ 3 విజయాన్ని ప్రస్తావిస్తూ ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవంగా దేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. గత 30 రోజుల్లో భారత దౌత్యం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. జి20 సదస్సు ఢిల్లీ కేంద్రీకృత కార్యక్రమమే అయినప్పటికీ భారత్ దీన్ని దేశవ్యాప్త ఉద్యమంగా మలిచినట్లు చెప్పారు. భారత్ చొరవతో బ్రిక్స్ కూటమిలో కొత్తగా ఆరు దేశాలు చేరినట్లు ప్రధాన మోడీ తెలిపారు. ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం ప్రపంచ హెడ్‌లైన్‌లలో నిలిచిందన్నారు. గత నెల రోజుల్లో పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, ఒబిసిలు, మధ్యతరగతి వర్గాల సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పిఎం విశ్వకర్మ యోజన, రోజ్‌గార్ మేళా, కొత్త పార్లమెంట్ భవనంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం వంటివి ప్రస్తావించారు. ఆశావాదం, అవకాశాలు, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తపరచగలిగే చోటే యువత రాణిస్తుంది. గొప్పగా ఆలోచించండి ఇదే యువతకు నా సందేశం అని ప్రధాని మోడీ అన్నారు.

# అణ్వాయుధాలే ప్రయోగిస్తే అంతం చేస్తాం!

## కిమ్‌కు దక్షిణ కొరియా హెచ్చరిక



**సియోల్, సెప్టెంబరు26:** వరుస క్షిపణి ప్రయోగాలు, కవ్వింపు చర్యలతో ఉత్తర కొరియా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న వేళ దక్షిణ కొరియా సేనలు సియోల్ వీధుల్లో కదం తొక్కాయి. 75వ సాయుధ బలగాల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన సైనిక కవాతులో భాగంగా పెద్దఎత్తున ఆయుధ సంపత్తిని ప్రదర్శించాయి. ఈ స్థాయి ప్రదర్శన పదేళ్లలో ఇదే మొదటిసారి. ఉత్తర కొరియా ఆగడాలను కట్టడి చేసేందుకు పటిష్టమైన సైన్యాన్ని నిర్మిస్తామని దేశ అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలే ప్రయోగిస్తే అమెరికాతో కలిసి కిమ్ పాలనను అంతం చేస్తామని హెచ్చరించారు. యుద్ధ ట్యాంకులు, ఫిరంగి వ్యవస్థలు, డ్రోన్లు, ఉత్తరకొరియాలోని ఏ మూలకైనా చేరుకోగల శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధ వ్యవస్థలను దక్షిణ కొరియా ప్రదర్శించింది. వేలాది మంది సైనికులు రైఫిళ్లు, జెండాలతో పరేడ్‌లో పాల్గొన్నారు. 300 మంది అమెరికన్ సైనికులు ఇందులో భాగమయ్యారు. 2013 తర్వాత ఇదే అతిపెద్ద మిలిటరీ పరేడ్ అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. శత్రువులో భయాన్ని పుట్టించే బలమైన మిలిటరీని నిర్మించేందుకు కృషి చేస్తానని దేశాధ్యక్షుడు యోల్ ఈ సందర్భంగా చెప్పారు. ఉత్తరకొరియా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే వెంటనే ప్రతికారం తీర్చుకుంటామన్నారు. ఒకవేళ అణ్వాయుధాలే ఉపయోగిస్తే దక్షిణ కొరియా, అమెరికా కూటమి ప్రతిస్పందనతో కిమ్ పాలన అంతం అవుతుందని పేర్కొన్నారు. గతేడాది అధికారం చేపట్టిన యూన్ సుక్ యోల్ దక్షిణ కొరియా సైనిక సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేస్తున్నారు. ఉత్తరకొరియాను ఎదుర్కొనేందుకు, దాని అణ్వాయుధ ఆశయాలను నిలువరించేందుకుగాను అమెరికాతో కలిసి సైనిక కసరత్తులను విస్తరిస్తున్నారు. మరోవైపు ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఇటీవల రష్యాలో పర్యటించడం అమెరికా సహా దాని మిత్రదేశాలను ఆందోళనకు గురిచేసింది. రష్యాకు ఉత్తర కొరియా నుంచి ఆయుధాల సరఫరా, ప్రతిఫలంగా కిమ్ క్షిపణి కార్యక్రమాలకు మాస్కో సాయం అందేలా ఒప్పందాలు జరుగుతాయేమోనని అనుమానం వ్యక్తం చేశాయి. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘిస్తూ ఇటువంటి ఒప్పందాలు చేసుకుంటే ఊరుకోమని యూన్ సుక్ యోల్ ఇప్పటికే స్పష్టం చేశారు.

# పెంబర్తి, చంద్లాపూర్ గ్రామాలకు అరుదైన గౌరవం

● ఉత్తమ పర్యాటక గ్రామాలుగా ఎంపిక



**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లాలోని చంద్లాపూర్ గ్రామం దేశంలోనే అత్యుత్తమ గ్రామీణ పర్యాటక గ్రామంగా అరుదైన ఘనత సాధించింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రంలోని చిన్న గ్రామీణ ప్రాంతాన్ని ప్రాంత ప్రత్యేకత, వివిధ రంగాలలో సాధించిన విజయాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేసింది. 4500 జనాభా ఉన్న ఈ గ్రామం అరుదైన చేనేతకు ప్రసిద్ధి చెందింది. వైవిధ్యమైన గొల్లభామ చీరలతో సహా ప్రత్యేకమైన చేనేత రకాలను కలిగి ఉన్న ఈ గ్రామం పురాతన, సంప్రదాయ చేనేత కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందింది. ఈ గ్రామం గ్రామీణ పర్యాటకానికి ప్రసిద్ధి చెందిన రంగనాయకస్వామి ఆలయ పరిధిలో ఉంది. నలువైపులా కోమటి చెరువు సరస్సు, వర్గల్ సరస్వతి దేవాలయం, చేరియాల నకాశి పెయింటింగ్ క్లస్టర్‌తో ప్రత్యేకత సంతరించుకుంది. ఈ గ్రామీణ ప్రాంతంలోనే పర్యాటక ఆకర్శణలలో ఒకటైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం కూడా ఉంది. అదనంగా రంగనాయకసాగర్ రిజర్వాయర్ చంద్లాపూర్ గ్రామానికి మరో మణిహారంగా మారింది. రిజర్వాయర్ ఈ ప్రాంతానికి అరుదైన విశిష్టతను తీసుకొచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

సిద్దిపేట పట్టణానికి సమీపంలో ఉన్న కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు యొక్క లింక్ రిజర్వాయర్‌లలో రంగనాయక సాగర్ కూడా ఒకటి. రంగనాయక సాగర్‌ను మెగా టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ భాగాన్ని రూ.10 కోట్లతో తీర్చిదిద్దింది. ఈ గ్రామం తెలంగాణకు హరితహారం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ విరివిగా మొక్కలు నాటి పచ్చని గ్రామంగా తీర్చిదిద్దారు. ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకుంటూ ప్రణాళికాబద్ధంగా చేపట్టిన కార్యక్రమాలతో గ్రామం సాధించిన ప్రగతి నేడు గ్రామాన్ని జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపింది. చంద్లాపూర్‌తో పాటు జనగాం జిల్లాలోని పెంబర్తి గ్రామం ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపికైంది. 795 గ్రామీణ ప్రాంతాలలో పెంబర్తికి గ్రామీణ కళాకారుల కార్యకలాపాలను పరిరక్షించడం, ప్రోత్సహించడంతో ఈ గుర్తింపు వచ్చింది.



మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సబితారెడ్డి

## 23 లక్షల మంది విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్

27,147 స్కూళ్లలో అమలు

సక్రమంగా అమలు జరిగేలా చూడాలి

విద్యా అధికారులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని 23 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్)ను అందించనున్నట్టు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దసరా నుంచి అమలు చేయనున్న ముఖ్యమంత్రి అల్పాహారం పథకంకు సంబంధించిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. పథకం అమలుపై మంత్రి మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎంవో కార్యదర్శి స్మిత సభర్వాల్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు దసరా పండుగ రోజు నుంచి ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన మెనూను త్వరగా నిర్ణయించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పథకానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. దేశంలో పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న రెండవ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిపోనుందన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా చేపట్టిన ఈ పథకంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులను మంత్రి సబిత ఆదేశించారు. పథకం అమలును జిల్లా అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని సూచించారు. పథకంకు సంబంధించి అవసరమైన వంట పాత్రలను సమకూర్చే ఏర్పాట్లను ప్రారంభించాలని మంత్రి సబిత అధికారులను ఆదేశించారు.

## రాజకీయాలకు నెలవుగా రాజ్‌భవన్

కోలేటి దామోదర్ ఎద్దేవా

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడాల్సిన గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బలహీనపరిచే మెకానిజంగా మారిపోయిందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన రాజ్‌భవన్ పార్టీల వ్యక్తులకు నెలవుగా మారాయని ధ్వజమెత్తారు. ఈమేరకు మంగళవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను తోసిపుచ్చే అవకాశం లేదనీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి మండలి నిర్ణయాన్ని గవర్నర్ ఎట్టి పరిస్థితుల్లోనూ పాటించాల్సిందేననీ, రాజ్యాంగంలో పొందుపర్చినప్పటికీ తెలగాణ గవర్నర్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు అని విమర్శించారు. రాజకీయ నేపథ్యం ఉందన్న సాకుతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను తొలగించడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయాలను అదుపుచేసే సాధనంగా గవర్నర్ మారడం శోచనీయమనీ, తక్షణం గవర్నర్ తన నిర్ణయాన్ని పున:సమీక్షించి మంత్రి మండలి నిర్ణయాన్ని గౌరవించి ఎమ్మెల్సీ అభ్యర్థులను నామినేట్ చేయాలని కోలేటి దామోదర్ డిమాండ్ చేశారు.

## నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** పంజాగుటన్ల నిమ్స్ ఆసుపత్రిని బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ సందర్శించారు. ఆసుపత్రిలో గత రెండురోజులుగా ప్రముఖ బ్రిటన్‌వైద్యులు దన్నపనేని రమణ, నిమ్స్ కార్డియో థెరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు సారథ్యంలో చిన్నారులకు కొనసాగుతున్న గుండె ఆపరేషన్‌లను ఆయన పరిశీలించి వారికి అందుతున్న సేవలపై ఆరాతీశారు. పుట్టుకతో గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వ సహకారంతో ఉచితంగా సేవలందించడం అభినందనీయ మన్నారు. ఎంతోమంది చిన్నారులకు కొత్తజీవితాలు ప్రసాదిస్తున్న ఈ కార్యంలో బ్రిటన్‌వైద్యులు పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. డాక్టర్ దన్నపనేని రమణ మాట్లాడుతూ బ్రిటన్ నుంచి తీసుకువచ్చిన వైద్య బృందంతో రెండురోజుల్లో ఆరు శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.

## ఎంఐఎం రజాకర్ల వారసత్వ పార్టీ

టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి రియాజ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఎంఐఎం రజాకర్ల వారసత్వ పార్టీ మాత్రమే కాకుండా బిజెపికి అన్ని రాష్ట్రాల్లో బి టీమ్‌గా పనిచేస్తుందని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి రియాజ్ విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మా ట్లాడుతూ రాహూల్‌గాంధీకి ఎక్కడ నుంచి పోటీ చేసి గెలిచే సత్తా వుందని నీవు హైదరాబాద్ వదలి మరెక్కడికైనా వెళ్లి పోటీచేసి నీ సత్తా ప్రదర్శించుకోవాలని ప్రతి సవాల్ చేశారు. బిజెపికి లబ్ధి కలిగించేందుకు రాహూల్ విమర్శిస్తున్నావు అని అన్నారు. దొరలకు వూడిగం చేసే చరిత్ర అసదుద్దీన్‌ది అని ఆయన అన్నారు. పూర్వం నిజామ్‌కు వూడిగం చేసింది ఎంఐఎం ఇపుడు కెసిఆర్‌కు బానిసగగా మారిందని ఆయన దుయ్య బట్టారు. భారత్ జోడో యాత్రతో రాహూల్ ప్రేమను పంచారని హిందు ముస్లిం సఖ్యతకు పూనుకొన్నారని ఆయన అన్నారు. హిందు ముస్లిం మధ్య విభేదాలు సృష్టిస్తున్నావని ఆయన అన్నారు. ముస్లింలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారని నీవు నిజమైన సెక్యులర్ అయితే అసదుద్దీన్ కాంగ్రెస్‌తో కలిసి నడవాలని హితవు చెప్పారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

## ఘనంగా చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను జిహెచ్ఎంసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. చాకలి ఐలమ్మ అన్నివర్గాల హక్కుల సాధన కోసం పోరా టం చేసిన ధీరవనిత, ప్రజాస్వామ్యవాది అని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కమిషనర్లు స్నేహ శబరీష్, సరోజ, విజయలక్ష్మి, యాదగిరి రావు, జయరాజ్ కెనడి, ఎస్టేట్ మేనేజర్ భాషా, యుసిడి చంద్రకాంత్‌రెడ్డి, సిపిఆర్ఓ ముర్తుజా, జాయింట్ కమిషనర్ జయంత్‌లు పాల్గొన్నారు.

**జలమండలిలో..**

తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జలమండలిలో ఘనంగా నిర్వహించారు. జలమండలి ఎండి దానకిషోర్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు వాసుదేవనాయుడు, రవికుమార్, మహ్మద్ అబ్దుల్ ఖాదర్, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైల్డ్‌లైఫ్ స్టాండింగ్ కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వైల్డ్ లైఫ్ సంరక్షణ కోసం స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అటవీశాఖ మంత్రి వైఎస్ చైర్‌పర్సన్‌గా ఉండనున్నారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ మెంబర్ సెక్రటరీగా నియమించారు. ఒక సభ్యులుగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ/ప్రన్సిపల్ సెక్రటరీ/ సెక్రటరీతో టూ గవర్నమెంట్, పిసిసిఎఫ్, వరల్డ్ వైల్ ఫండ్ చైర్మన్ అనిల్‌కుమార్‌ఈపూర్, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ జనరల్ సెక్రటరీ అవినాష్ విశ్వనాథన్, సిసిఎంబి సీనియర్ సైంటిస్ట్ డా.కార్తికేయన్, పిజెటిఎస్ఏయు సైంటిస్ట్ డా.వాసుదేవరావు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఫౌండర్ ఎస్.రాఘవేందర్, ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మి ఉన్నారు.

## అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోండి

భారీ ర్యాలీతో ఎస్పీకి రామరాజు వినతి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** నల్లగొండ నియోజకవర్గవ్యాప్తంగా నా కార్యక్రమాలకు అడ్డుపడుతూ నా ఫ్లెక్సీలను చించివేయిస్తూ దాడులకు ఉసిగొలుపుతున్న స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 8వ వార్డు కౌన్సిలర్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ నేత పిల్లి రామరాజు యాదవ్ మంగళవారం తన అనుచరులతో రామాలయం నుండి ఎస్పీ ఆఫీస్ వరకు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ భారీర్యాలీ నిర్వహించి జిల్లా ఎస్‌పి కె.అపూర్వ రావుకు వినతిపత్రం



అందజేశారు. వినాయక మండపాల వద్ద డిజె వాహనాలను అడ్డుకొని డిజెలను తీసుకెళుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నవేళ నల్లగొండ నియోజకవర్గంలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు అనేకమంది ప్రజలకు, యువకులకు విగ్రహాలు ఇప్పించారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కూడా విగ్రహాలు ఇప్పించారు. విగ్రహాల వద్దకు పూజా కార్యక్రమాలకు పిలిచినప్పుడు నేను నా కార్యకర్తలతో కలిసి పాల్గొంటున్నాను. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డైరెక్షన్‌లో పోలీసులు అనేక అవాంతరాలు కలిగిస్తూ వినాయక చవితి ప్రారంభమైన నాటినుండి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, పోలీసులు నన్నే టార్గెట్‌గా చేసుకొని అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యకర్తలతో కలిసి ఈ నెల 21న కనగల్ మండలం దర్వేశిపురానికి వెళ్లినపుడు ఎస్ఐ అంతిరెడ్డి డిజె వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసులు పెట్టాడని దాంతో మరుసటిరోజు నల్లగొండ డీఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. 25న సాయంత్రం గొల్లగూడ పెద్దబండలో వినాయక విగ్రహం వద్దకు వెళ్లినపుడు అక్కడ యువకులు డిజె ఏర్పాటు చేసుకుంటే పోలీసులు అక్కడకు వచ్చి డిజె వాహనాన్ని తీసుకుపోయారన్నారు.గణేశ శోభాయాత్రకు సంబంధించి నల్లగొండలో ఫ్లెక్సీలు కడుతున్న సమయంలోనూ టుటౌన్ ఏఎస్ఐ ప్రవీణ్ పర్మిషన్ ఉందా అంటూ కార్యకర్తలను బెదిరించాడని పేర్కొన్నారు. సోమవారం రాత్రికి రాత్రి భూపాల్‌రెడ్డి అనుచరులు ఫ్లెక్సీలను వరుసబెట్టి అన్నింటిని చించివేశారన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై, వారి అనుచరులపై వారికి సహకరిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని ఎస్పీకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## వ్యవసాయ కూలీలపై పిడుగు

ఇద్దరి పరిస్థితి విషమం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రోజువారి వ్యవసాయ కూలి పనులకు వెళ్తేగాని పూట గడవని నిరుపేదలు పిడుగుపాటుకు గురి కావటంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మద్ది వీరయ్య అనే రైతు వ్యవసాయ భూమిలో మిర్చి పంటలో అదే గ్రామానికి చెందిన సుమారు 8 మంది వ్యవసాయ కూలీలకు కలుపు తీస్తుండగా మధ్యాహ్నం భారీ వర్షం కురవటంతో ఒక్కసారిగా కూలీలంతా దగ్గరలో ఉన్న వేప చెట్టు కిందకు వెళ్ళారు. అదే సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో కూలీలంతా సొమ్మసిల్లిపోయారు. దగ్గర్లో ఉన్న రైతులు వారిని గుర్తించి వెంటనే ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. వీరిలో మద్ది వరమ్మ, గోకినపల్లి సావిత్రి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు పిడుగుపాటుకు గురైన కూలీలను పరామర్శించి మెరుగైన వైద్య అందించాలని వైద్యులతో మాట్లాడారు.

# బడుగు, బలహీనవర్గాలు చాకలి ఐలమ్మ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

● బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాలు చాకలి ఐలమ్మ పోరాట పటిమను స్ఫూర్తిగా, ప్రేరణగా తీసుకోవాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్‌తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కులవృత్తి మీద ఆధారపడి జీవించిన చాకలి ఐలమ్మ తెలంగాణ నిరంకుశ నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఆధిపత్య, పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాటం చేశారన్నారు. నిజాం తాబేరుగా వ్యవహరించిన విసునూరు రాంచంద్రారెడ్డి ఆగడాలు, ఆకృత్యాలు, దొరల పెత్తందారి తనంపై తిరగబడి దౌర్జన్యాన్ని ధైర్యం ఎదుర్కొన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న పేద వర్గాలకు అండగా, కులవృత్తులవారికి మద్దతుగా నిలిచారన్నారు. దేశంలోని కులవృత్తులను, చేతవృత్తులను బలోపేతం చేయటానికి ప్రధానమంత్రి నరేంద్రమోడి పిఎం విశ్వకర్మ యోజనలాంటి బృహత్తరమైన పథాలు తీసుకొచ్చాయన్నారు. హస్తకళా నైపుణ్యాలు, సాధనాలను ఉపయోగించి వారి సాంప్రదాయ నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ కార్యక్రమాలు ఇస్తూ ఇక అమూ ల్యమైన అవకాశాన్ని కల్పిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిసిలే ప్రధాన పాత్ర వహించా లన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలు బిసిలకు చేసిన అన్యాయాన్ని ఎండగడుతూ, నరేంద్రమోడీ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు, ఫలాల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. రాజ్యాధికారంలో బిసిలకు తమవంతు వాటా దక్కిననాడే పరిపూర్ణ న్యాయం జరుగు తుందన్నారు.



మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న ఎంపి లక్ష్మణ్


# రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జూబ్లిహిల్స్ నివాసంకు వైస్ ఎంపిపి నిర్మల, ఎంపిటిసి కృష్ణయ్య, శ్రీను, రాజు, మల్లయ్య, మాజి ఎంపిటిసిలు, రమాణారావు, శాంతయ్య, సర్పంచ్‌స్వామి, ఉపసర్పంచ్ భగవంత్‌గౌడ్, పిఏసిసి డైరెక్టర్లు, రామచంద్రరావు, తిరుపతయ్య, మాజి సర్పంచ్‌లు నర్సింహా,బుచ్చన్న, కుర్మయ్య, కౌన్సిలర్ శ్రీనివాస్‌లు వారి అనుచరులతో వచ్చి రేవంత్‌ను కలిశారు. నాగర్‌కర్నూల్ అభివృద్ధి జరుగాలంటే కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమని ఆరు గ్యారెంటీలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డ వారిని కోరారు. కర్నాటక తరహాలో తెలంగాణలో అధికారం వస్తుందని ఆయన జోస్యం చెప్పుకున్నారు.

**జిహెచ్ఎంసిలో బిఆర్ఎస్‌కు షాక్**

**మాణిక్ ఠాక్రేను కలిసిన మాజీ ఫ్లోర్ లీడర్ ప్రకాష్‌గౌడ్**

కాంగ్రెస్ పార్టీలోకి అధికార పార్టీ నుంచి వలసలు పెరిగిపోతున్నాయి.



బిఆర్ఎస్ నేత జిహెచ్ఎంపి మాజీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాశ్ గౌడ్ మంగళవారం మాణిక్‌రావ్ ఠాక్రే, మధుయాష్కీగౌడ్‌ను కలిశారు. వజీర్ ప్రకాశ్‌గౌడ్ తర్వలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సన్నాహాలు చేసకుంటున్నారు. గత కొంత కాలంగా బిఆర్ఎస్‌లో అసంతృప్తిగా వున్న ప్రకాశ్ తన అనుచరులతో కలిసి నిర్ణయం తీసుకుంటారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజామేనిఫెస్టో రూపకల్పన

విద్య, వైద్యం, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం

టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రజా మేనిఫెస్టో రూపొందించనున్నట్లు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ మేనిఫెస్టోలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో సోషల్ డెమోక్రటిక్ ఫోరం తరపున మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ప్రొ.కోదండరాంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీజేఎస్ మేనిఫెస్టోలో చేర్చవలసిన అంశాలపై నోట్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ విద్య, వైద్యం విషయంలో సోషల్ డెమోక్రటిక్ ఇచ్చిన అమూల్యమైన విషయాలను తప్పకుండా మేనిఫెస్టోలో చేరుస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో అవినీతిని ఎట్లా నిర్మూలించాలి ? విద్య ఎలా ఉండాలి ? వైద్య ఆరోగ్య సేవలు ఏ విధంగా ఉండాలి ? వ్యవసాయం ఎట్లుండాలి ? కులగణన ఏవిధంగా చేయాలి ? ఉద్యోగాల భర్తీ...ఉపాధి కల్పన ఏ విధంగా చేయాలి ? అనే అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. సమాజం బాగుండాలంటే విద్యకు పెద్ద పీట వేయాలనీ, రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తే పిల్లలకు నాణ్యమైన విద్య అందించవచ్చన్నారు.

కొఠారి కమిషన్ 20 శాతం అడిగితే, తాము 13 శాతం అడిగామన్నారు. వ్యవసాయం కమిషన్‌ని రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేయా లన్నారు. కౌలు రైతులను రైతులుగానే చూడాలనీ, అవినీతిని తగ్గించేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.

మాజీ ఐఏఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ చాలా మంది ప్రొఫెసర్లు, నిపుణులు కూర్చుని ఈ విషయాలను తయారు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

# నాసిరకం పనులతో పెచ్చులూడిన డబుల్‌బెడ్ ఇంటి శ్లాబ్

ప్రమాదం నుండి బయటపడిన కుటుంబీకులు

ప్రారంభించిన ఆరు నెలలకే ఘటన!

**రామయంపేట,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** కోట్లాది రుపాయలను ఖర్చు చేసి, బడుగు బలహీనవర్గాల వారికి మౌలిక వసతులను కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండు పడకగదుల గృహ సముదాయంలో (డబుల్ బెడ్ ఇళ్లు), నాణ్యత ప్రమాణాలు లోపించడంతో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి.... తాము ఎన్నికల సంర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం కోసం ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టడం జరిగింఇ. అందులో భాగంగానే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పథకం... పేద ప్రజలకు ఈ పథకం బాగానే ఉన్నా, ఇండ్ల నిర్మానంలో సంబం ధిత కాంట్రాక్టర్‌లు తమకు గిట్టుబాటు కావడం లేదని భావించాడేమో, లేదా కాసులకు కక్కుర్తిపడి సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఇండ్లు దెబ్బతిం టున్నాయి. ఇలాంటి వాటిలో రామాయంపేటలో నిర్మించిన రెండు పడక గదుల నిర్మాణంలో స్లాబ్ పెచ్చులూడి పడటంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద తప్పిపోయింది. వివరాల్లోకి వెళితే.. గత ఏప్రిల్ 5వ తేదిన రాష్ట్ర మంత్రి తన్నీరు హరిష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా రామాయంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన 304 డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించారు. అయితే ఇండ్లు నిర్మించి ఏడాది అవుతున్న కొన్ని పనుల కారణంగా ప్రారంభోత్సవం జరగలేదు. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార యంత్రాంగం నామ మాత్రంగా ఇండ్ల నిర్మాణం పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించారు. 19 కోట్ల61లక్షల 39వేల రుపాయలతో సుమారు 250 ఇండ్లను పేదవారికి కేటాయించారు. ఇంత వరకు బాగానే ఉన్నా.... లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకొని ఆరు నెలలు కూడ కాకముందే స్లాబ్ పెచ్చులూడి పడటంతో మిగతా వారు భయాందోళనకు గురవుతున్నారు. 32 బ్లాక్‌లోని జీ ఇల్లును రామాయంపేటకు చెందిన సిహెచ్ సునిత- రమేష్‌లకు కేటాయించారు. సోమవారం సాయంత్రం అదృష్టవశాత్తు ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్లాబు పై పెచ్చులు ఊడిపడ్డాయి. రెండు పడక గదుల నిర్మాణం విషయంలో సంబంధిత పంచాయతీ రాజ్ అధికారుల నిర్లక్ష్యం, సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతా లోపం కారణంగానే ఇండ్లు పటిష్టంగా లేవన్నారు. స్లాబ్ నుండి పై పెచ్చులు ఎప్పుడు నెత్తి మిద పడుతాయో అని తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు.



నాణ్యతా లోపంతో పైనుండి పెచ్చులు ఊడిపడిన దృశ్యం



పరిటాల సునీతను అరెస్టు చేస్తున్న దృశ్యాలు

# పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం

## తీవ్రంగా ప్రతిఘటించిన టిడిపి శ్రేణులు, మహిళా నేతలు

### చివరకు బలవంతంగా ఆసుపత్రికి తరలించిన పోలీసులు

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నమైంది. పోలీసుల తీరును చూసి ఉరి అయినా వేసుకుంటాను కానీ దీక్ష విరమించబోనని పరిటాల సునీత పంతం పట్టడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అనంతపురం రూరల్ పరిధిలోని జొన్న ఐరదన్ మార్ట్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ దీక్షను మంగళవారం పోలీసులు భగ్నం చేశారు. సోమవారం రిలే దీక్షలో పాల్గొన్న పరిటాల సునీత, టీడీపీ చంద్రబాబు పరిస్థితిని తలచుకుని మెరుపు ఆమరణ దీక్షకు దిగారు. అయితే ఈ దీక్షను మంగళవారం ఉదయం పోలీసులు బలవంతంగా విరమింపజేసే ప్రయత్నం చేశారు. ఉదయం 7:30 గంటలకే పోలీసులు అధిక సంఖ్యలో దీక్షా శిభిరం వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు మరికొందరు మహిళ నేతలను బలవంతంగా దీక్షలు విరమింపజేసి ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అక్కడికి చేరుకున్న టిడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అడ్డొచ్చిన వారందరినీ లాఠీ చార్జ్ చేసి అరెస్టు చేసుకుంటూ పోలీసులు అక్కడి నుంచి తరలించారు. చివరకు మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు కొందరు మహిళా నేతలు ఉండిపోయారు. అయితే సరైన ఉమెన్ ఫోర్సు లేకుండానే వారితో దీక్ష విరమించాలని పోలీసులు మొండిగా వాదించారు. దీతంఠ పరిటాల సునీత ఆగ్రహంతో ఉరి అయినా వేసుకుంటాం కానీ దీక్ష విరమించబోమని చంద్రబాబు కోసం ప్రాణ త్యాగమైనా చేస్తామన్నారు. చివరకు మహిళాపోలీసుల ద్వారా పరిటాల సునీతను బలవంతంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోచికిత్సలకు సహకరించకుండా దీక్ష చేస్తానని పరిటాల సునీత తేల్చి చెప్పారు. దీంతో అక్కడ కూడాచాలా సేపు వాగ్వాదం జరిగింది. చివరకు ఆమెకు లో-బిపి ఉండడంతో బలవంతంగా వైద్య చికిత్సలు అందించారు. మరోవైపు పోలీసులు బలవంతపు అరెస్టులతో పలువురు మహిళా నేతలకు గాయాలయ్యాయి. ఒక మహిళకు వేలు విరిగింది. పోలీసులు వ్యవహరించిన తీరు మీద మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఇంత అత్యుత్సాహం ఎందుకని ప్రశ్నించారు. తన ఆరోగ్యం బాగుందని చెబుతు న్నప్పటికీ ఇలా మహిళా పోలీసులు లేకుండా దౌర్జన్యంగా దీక్షలు విరమింప జేశారని ఫైర్ అయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి పరిటాల సునీతను టిడిపిజిల్లానేతలు పలువురు పరామర్శించారు.

# సింగరేణి ఉద్యోగులకు లాభాల్లో 32 శాతం వాటా

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ ఉద్యోగులకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో వాటా ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సంస్థకు వచ్చిన లాభాల్లో 32 శాతం వాటాను ఉద్యోగులకు సింగరేణి కాలరీస్ యాజమాన్యం చెల్లించనుంది. ఈ లెక్కన మొత్తం 711 కోట్ల రూపాయల మేర ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో సింగరేణి కాలరీస్ యాజమాన్యం జమ చేయనుంది.

# ఎమ్మెల్యే సునీతకు హైకోర్టు రూ.10వేల జరిమానా

## అక్టోబర్ 3లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 26:** ఆలేరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు రూ.10వేల జరిమానా విధించింది. 2018 ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులను చూపకుండా, తప్పుడు సమాచారాన్ని ఇచ్చారని హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. గొంగిడి సునీత ఎన్నిక చెల్లదని సైని సతీష్‌కుమార్ అనే వ్యక్తి కోర్టులో పిటీషన్ వేశారు. ఇదే పిటీషన్‌లో ఆలేరుకు చెందిన కాంగ్రెస్ నేత బోరెడ్డి అయోధ్యరెడ్డి అనే వ్యక్తి కూడా ఇంప్లీడ్ అయ్యారు. 2018కి చెందిన కేసులో ఇప్పటి వరకు కౌంటర్ పిటీషన్ దాఖలు చేయకపోవడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గొంగిడి సునీతకు రూ.10వేల జరిమానా విధించింది. అక్టోబర్ 3వ తేదీలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఎమ్మెల్యే సునీతను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.

# మైనార్టీలకు రూ.10 వేల కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్ర సర్కార్ వినూత్న పథకాలను ప్రవేశపెట్టింది. 10 వేల కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ మేరకు వీటి వివరాలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి ఒక్క 2023-24లోనే 2,200 కోట్ల రూపాయలను కేటాయించింది. షాదీ ముబారక్ పేరిట 9 ఏళ్లలో 2.68 లక్షల ముస్లిం ఆడపిల్లల పెళ్లిళ్లకు 2,258.17 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. నిరుద్యోగ మైనార్టీ యువతకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి స్వయం ఉపాధి కల్పిస్తోంది. 554,07 లక్షల రూపాయలతో 3,110 మంది క్రిస్టియన్ మైనార్టీలకు ఉపాధి కల్పించింది. ఓన్ యువర్ ఆటో పేరిట 12.76 కోట్ల సబ్సిడీతో 1,744 మందికి అమలు చేసింది. 100 శాతం సబ్సిడీతో లక్ష రూపాయల సాయాన్ని ప్రకటించింది. డ్రైవర్ ఎన్‌పవర్‌మెంట్ కింద 31.97 కోట్ల సబ్సిడీతో 709 మందికి క్యాబ్‌లు ఇచ్చింది. మహిళ స్వయం ఉపాధికి 8.03 కోట్లతో 10,072 కుట్టుమిషన్‌లు పంపిణీ చేసింది. క్రియన్ భవన్ నిమిత్తం 2 ఎకరాల స్థలంతో పాటు, నిర్మాణానికి అయ్యే నిధులు సమకూర్చింది. అలాగే రాష్ట్రంలో 204 మైనార్టీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా మార్చింది. వీటికి 788.66 కోట్లను మంజూరు చేయగా, 649.07 కోట్లను ఖర్చు చేసింది. స్టడీ సర్కిల్ ద్వారా 9,319 మందికి వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. విదేశాల్లో ఉన్నత విద్య నిమిత్తం మైనార్టీ యువకుల కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద ప్రతీ విద్యార్థికి 20 లక్షలు, ఒక వైపు విమాన ప్రయాణ ఖర్చులు 60 వేలకు మించకుండా ప్రభుత్వం భరిస్తోంది. ఇప్పటి వరకూ 2,210 మంది లబ్ది పొందారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 118 కోట్లను కేటాయించగా, 59 కోట్లను ఖర్చు చేసింది. కాగా ముస్లిం అనాధల కోసం 39 కోట్లతో అనీస్ ఉల్ ఘుర్బా భవనాన్ని నిర్మిస్తోంది. అంతేకాకుండా పవిత్ర దర్గా అజ్మీర్ వెళ్లే భక్తుల సౌకర్యార్థం రుబాత్ నిర్మించేందుకు 5 కోట్ల రూపాయలు కేటాయించింది. మసీదు, మదర్సాల్లోని 10 వేల మంది ఇమామ్, మౌజమ్‌లకు ప్రతీ నెలా 5 వేల రూపాయలు చొప్పున గౌర వేతనాన్ని ఇస్తోంది. కొత్తూర్ జహంగీర్ పీర్ దర్గాకు భూసేకరణ కోసం 50 కోట్లను ఖర్చు చేసింది. కోకాపేట్‌లో



పాఠశాల, జూనియర్ కాలేజ్, మహిళా సాధికార కేంద్రంకు 20 కోట్లు, ఇక్కడే ఇస్లామిక్ కల్చరల్ కన్వెన్షన సెంటర్ ఏర్పాటుకు 40 కోట్లు మంజూరు చేసింది. రాస్రటం ఏర్పడి నతర్వాత 192 మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చసి, 5,862 మంది టీచర్లను నియమించింది.

# చాకలి ఐలమ్మ చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 26:** నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల(చాకలి) ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి దాయకమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. చిట్యాల ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న సందర్భంగా వారి త్యాగాలను పోరాట స్ఫూర్తిని సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. నాటి కాలంలోనే, తన హక్కుల సాధనమ కోసంమ న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని సిఎంమ కొనియాడారు.

నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతరం ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి వున్నదని సిఎం కెసిఆర్ తెలిపారు. చిట్యాల ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నదని సిఎం అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని సిఎం తెలిపారు. మహిళలు,బీసీ,ఎంబీసీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు సత్ఫలితాలనిస్తున్నాయని సిఎం అన్నారు. సబ్బండ కులాల జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మకంగా అభివృద్ధి పరుస్తున్నదని, బీసీ,ఎంబీసి మహిళల సంక్షేమం కోసం తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని సిఎం స్పష్టం చేశారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీనవర్గాల చైతన్యానికి ప్రతీక

తాను నమ్మిన విశ్వాసంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటాన్ని నడిపిన కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ బడుగు బలహీన వర్గాల చైతన్యానికి,ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి(సెప్టెంబర్ 27) సందర్భంగా,వారు తెలంగాణకు అందించిన సేవలను, చేసిన త్యాగాలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు.

దేశ స్వాతంత్ర్యోద్యమంలో,తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం నాటి తరాన్ని ఎంతో ప్రభావితం చేసిందని సిఎం అన్నారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించిన బాపూజీ,తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించి నిబద్ధత కలిగిన నేతగా చరిత్రలో నిలిచారని సిఎం అన్నారు.

బాపూజీ ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం తన కార్యాచరణ ద్వారా నెరవేరుస్తున్నదని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నదని సిఎం స్పష్టం చేశారు. వారి స్మారకార్థం పలు కార్యక్రమాలు చేపట్టామని, తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేటా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయనకు నివాళి అర్పిస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానమే కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళి అని సిఎం అన్నారు.

# భారత రాజ్యాంగమా, బిజెపి రాజ్యాంగమా?

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 26:** ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా గవర్నర్ తమిళిసై వ్యవహరించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రభుత్వం పంపిన జాబితాను గవర్నర్ ఆమోదించడం సంప్రదాయమన్నారు. దానికి విరుద్ధంగా అనేక కారణాలు చెప్పి సర్కార్ పంపిన పేర్లను తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా బిజెపి రాజ్యాంగం నడుస్తున్నదా అని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడులు అసెంబ్లీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత... ఐలమ్మకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అభ్యర్థులను గవర్నర్ తమిళిసై తిరస్కరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గవర్నర్లే ఇలా వ్యవహరించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యవస్థలకు పరిధులు,పరిమితులు ఉంటాయని తెలిపారు.



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో ఎంపిలతో కలిసి భేటీ అయిన టిడిపి నేత లోకేష్

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

## రాష్ట్రపతిని కోరిన టిడిపినేత లోకేష్

### కేశినేని, గల్లా జయదేవ్, మరికొందరు ఎంపిలతో కలిసి రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన లోకేష్

### అధికారపార్టీకి త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని హెచ్చరిక

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజ్ఞప్తి చేసారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని), గల్లా జయదేవ్, కింజరపు రామ్మోహన్‌నాయుడు, కనకమేడల రవీంద్ర కుమార్‌లతో కలిసి రాష్ట్రపతిని కలిసారు.ఆమెకు ఎపి ప్రభుత్వ విధానాలపై వినతి పత్రం అందజేసారు, స్కిల్ డెవ లప్‌మెంట్ కేసుపెట్టి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబుపై ఎపి ప్రభుత్వం వేధింపు చర్యలకు పాల్పడింద న్నారు. ఆయన అరెస్ట్ విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు దృష్టికి తీసుకుని వెళ్లారు.

జగన్ పాలన, ప్రతి పక్షాల అణచివేతపై రాష్ట్రపతికి వివరిం చారు. రాష్ట్రపతితో భేటీ అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ 2019 నుంచి ఎపిలో ప్రతిపక్షాలపై జరుగు తున్న అరాచకాలను రాష్ట్రపతికి వివరించామన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన అంశాలను వివరించినట్లు తెలిపారు.మా వద్ద ఉన్న ఆధారాలన్నింటిని రాష్ట్రపతికి అందజేసామన్నారు.సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తానని నిన్న తాను ప్రకటించిన తరువాతనే తనను ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఇరికించారన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు,ఫైబర్‌గ్రిడ్, స్కిల్ డెవలప్‌మెంట్‌తో నాకేంటి సంబంధమన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు లేకపోయినా కేసు ఎలా పెట్టారో అర్థం కావట్లేదన్నారు.ఢిల్లీలో ప్రతిపక్షపార్టీల నేతలను కలిసి ఎపిలో అరాచకాలపై వివరించామన్నారు. రోజుకో వదంతి,రోజుకో కేసులతో వేధిస్తున్నారన్నారు. తప్పకుండా రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చే బాధ్యతను తీసుకుంటానన్నారు. జగన్ ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి మమ్మల్ని వేధిస్తోందన్నారరు. కేసులకు సంబందించి ప్రభుత్వం వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. కేసు పెట్టాక ఆధారాలు ఇవ్వాలని సీఐడీ అధికారులు కోరుతునారు.

చంద్రబాబుపై కక్ష సాధించడానికి తప్పించి ఆయనపై పెట్టిన ఒక్క కేసులోను చంద్రబాబు పాత్రలేదన్నారు.తనకు,తన కుటుంబ సభ్యులకు పైసా రాలేదన్నారు.ఆయా కంపెనీల వద్ద ఒక కప్పు టీ కుడా తాగలేదన్నారు.

# తెలుగువారి గుండెల్లో చిరస్థాయి నటుడు అక్కినేని

## ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా ఉండే వ్యక్తి సుప్రసిద్ధ సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. మంగళవారం రాత్రి విఖ్యాత సినీనటుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుగ్రహీత, అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి పురస్కరించుకుని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అభినందన, అక్కినేని-అన్నపూర్ణ పేరిట ఆదర్శ దంపతులకు పురస్కార ప్రదానోత్సవ సభ నిర్వాహక సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ, గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ కె.వి.కృష్ణకుమారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.వి.రమణాచారి పాల్గొని ఈ పురస్కారాలను నటులు తనికెళ్ళ భరణి-దుర్గాభవాని దంపతులకు, ప్రముఖ టీవీ, నటులు ప్రదీప్-సరస్వతి దంపతులకు బహుకరించే కార్యక్రమం ప్రముఖ సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. పురస్కారాలను అందించిన అనంతరం డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ భారతీయ సినీచరిత్రలో అజరామంగా ఉన్న వ్యక్తి అని, భారతీయ సినీజీవితంలో సుదీర్ఘంగా నటజీవితాన్ని గడిపిన వ్యక్తి అక్కినేని అని అన్నారు. అక్కినేని జీవితమే పాఠ్యాంశంగా భావించాల్సి ఉంటుందని, కోట్లాదిమందికి ఆరాధ్యుడు కథానాయుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు. సాంస్కృతికరంగానికి చెందిన సంస్థలకు ఆత్మీయతను పంచిన మహానుభావుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు. అనురాగ దాంపత్యానికి సౌందర్యం అక్కినేని-అన్నపూర్ణ దంపతులు కాగా వారి పేరిట ప్రముఖులకు అవార్డులు బహుకరించడం విశేషమని అన్నారు. జొన్నవిత్తుల మాట్లాడుతూ కాళిదాసు వంటి చిత్రాలలో పెద్దగా చదువు లేకున్నా పండిత పాత్రలో వొదిగిన నటుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు. మంచి చిత్రాలపై ప్రభావితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగ్రూప్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, సీల్‌వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు డి.ఎ.మిత్ర, సురేఖ, శశికళ, సురేఖ ల సినీ విభావరి ఉంటుందన్నారు.



సినీనటులు తనికెళ్ల భరణి, ప్రదీప్ దంపతులను సత్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి, జొన్నవిత్తుల, డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, ఇ.భవానీ తదితరులు

# కాంగ్రెస్ మిత్రపార్టీల్లో అనిశ్చితి

## విలీనానికి కోదండరాం విముఖత

## బిఎస్‌పితో మొదలుకాని చర్చలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్నా పొత్తుల ప్రసక్తి కాంగ్రెస్ చేయకపోవడంతో మిత్రుల్లో అనిశ్చితి నెలకొంది. భారత రాష్ట్ర సమితితో పొత్తు కోసం ఆశగా ఎదురు చూసిన ఉభయ కమ్యూనిస్టులు ఆ పార్టీ వందకుపైగా స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధపడ్డారు. కాంగ్రెస్‌తో సిపిఐ, సిపిఎం, తెలంగాణ జన సమితి, బహుజన సమాజ్ పార్టీ పొత్తు పెట్టుకొనే రాజకీయ హడావిడి బిఆర్ఎస్ జాబితా ప్రకటించిన తొలి నాళ్ళలో జరిగింది. సిడబ్ల్యుసి సమావేశాలు, తుక్కుగూడలో విజయభేరి సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం పెరగడంతో పాటు ప్రజాభిప్రాయం కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారింది. దీనితో ఇపుడు పొత్తుల విషయంలో కాంగ్రెస్ తనవైపు నుంచి ఏ సంకేతాలను మిత్రులకు పంపడంలేదు. దీనికి తోడు 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నుంచి పోటీ పడే అభ్యర్థులు కూడా పెరిగి పోయారు. వచ్చే పదిపదిహేను రోజుల్లో ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం వున్నప్పటికి రాష్ట్రస్థాయిలో పెద్దన్న పాత్ర వహించే కాంగ్రెస్ నుంచి ఎలాంటి సంకేతాలు, ప్రతిపాదనలు లేకపోవడంతో కాంగ్రెస్‌తో పొత్తు కోరుకునేవారు గందగోళపడుతున్నారు.ఇప్పటికే బిఆర్ఎస్‌తో శృంగభంగంకు గురై గాంధీభవన్ మెట్లెక్కి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రేతో చర్చలు జరిపిన సిపిఐ, సిపిఎం కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న వైఖరితో తీవ్ర అసహనంతో వున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్‌ఠాక్రే కమ్యూనిస్టులతో ఏకపక్షంగా చర్చలు జరిపి చివరకు తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో విమర్శలు ఎదుర్కొనాల్సి వచ్చింది.' ఇండియా' కూటమి సభ్యపార్టీలు కావడంతో లాంఛనంగా మాట్లాడానని ఆయన విమర్శలు రావడంతో అప్పట్లో వివరణ ఇచ్చుకున్నారు. ఏఐసిసి నేత కెసివేణుగోపాల్ హైదారబాద్‌లో సిపిఐ నాయకులు నారాయణతో చర్చలు జరిపారు. అంతకు మందు ఢిల్లీలో కూడా కమ్యూనిస్టులతో తెలంగాణలో పొత్తులపై చర్చ జరిపారు. కానీ ఇంత వరకు స్పష్టత రాలేదు. కమ్యూనిస్టులు కోరుకునే స్థానాల్లో కాంగ్రెస్‌కు బలమైన అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ మంది వున్నారు. హుస్నాబాద్ (ఇందుర్తి 2004 ముందు)ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటగా వుండేది. దేశిని చినమల్లయ్య, చాడవెంకటరెడ్డిలు సిపిఐ తరుపునా ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. తరువాత వారి ప్రాభవం క్రమంగా కనుమరుగైనది. కాంగ్రెస్ నుంచి బొమ్మవెంకటేశ్వర్లు తొలిసారి కమ్యూనిస్టేతర ఎమ్మెల్యేగా ఎన్నికై వారి కోటలోని ఓట్లబ్యాంకును కొల్లగొట్టారు. అనంతరం కాంగ్రెస్ అనుబంధ ఎమ్మెల్యేగా వ్యవహరించిన ప్రవీణ్‌రెడ్డి, బిఆర్ఎస్ నుంచి ఒడితెల సతీష్ ఎమ్మెల్యేగా గెలిచి కమ్యూనిస్టుల చరిత్రను మసకబారించారు. ఇపుడు కమ్యూనిస్టు ప్రభావం సిరిసిల్ల, ఇందుర్తి నియోజకవర్గంలో లేదు.

ఇలాగే తెలంగాణలో నల్లగొండ,ఖమ్మం, వరంగల్ జిల్లాలో వారికి పట్టున్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బలంగా పాతుకు పోయారు. ఒకనాటి కమ్యూనిస్టు నాయకుల ఇళ్ళ నుంచే ఇపుడు బిజెపి శ్రేణులు పుట్టుకొచ్చి ఎర్రజెండాను కాషాయరంగంలోకి మార్చుతున్నారు. వామపక్షాలు కోరుకొనే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఔత్సాహిక అభ్యర్థులు పోటీకోసం సన్నాహాలు చేసుకుంటున్నారు. వామపక్షాలతో పొత్తు అవసరం లేదని కాంగ్రెస్ ఔత్సాహికులు స్థానికంగా వారికున్న బలం ప్రదర్శిస్తు హైకమాండ్‌పై ఒత్తిడిపెంచుతున్నారు. హుస్నాబాద్ నుంచి మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌కుమార్ పోటీ పడుతున్నారు. ఇలాంటి కాంగ్రెస్ అభ్యర్థులు పొత్తులు పెట్టుకుంటే మహాకూటమి వలే కాంగ్రెస్ విఫలం చెందుతుందని అంటున్నారు. పొత్తుల విషయంలో కమ్యూనిస్టులకు కూడా త్వరగా క్లారిటీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా కోరుకుంటున్నారు.

### కాంగ్రెస్‌లో విలీనానికి కోదండరాం తిరస్కరణ

కాంగ్రెస్ సహజమిత్రుడు తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్‌రెడ్డితో అఃల భారత కాంగ్రెస్ వర్గాలు మంతనాలు జరిపి పార్టీని విలీనం చేయాలని ప్రస్తావించినట్లు విశ్వసనీయ సమాచారం, అయితే ప్రొఫెసర్ కోదండరామ్‌రెడ్డి సున్నితంగా తిరస్కరించారని పొత్తుకుమాత్రం ఆయన సై అన్నారని తెలుస్తుంది. ఒక వేళ పొత్తులో భాగంగా తెలంగాణ జనసమితి సూర్యాపేట, జహీరాబాద్, నర్సంపేట, ఎల్లారెడ్డి, గద్వాల, కోరుట్ల నియోజకవర్గాలనుంచి పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకొంది. పొత్తులేకపోయినా ఆ నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపేందుకు తెలంగాణ జనసమితి కసరత్తు చేస్తున్నది. బిఎస్‌పితో జాతీయస్థాయిలో సంబంధాలు ఎలా ఉన్నా రాష్ట్రస్థాయిలో పొత్తు పెట్టుకునే ఆలోచన తొలుత చేయాలనుకున్నారు. అయితే ఇప్పటికి ఆదిశగా అడుగులు వేయలేక పోతున్నారు. కాంగ్రెస్‌లో పొత్తుల విషయంలో భిన్నాభిప్రాయాలు వున్నాయి. పొత్తుల వల్ల ఎవరైతే నష్టపోతారో వాళ్ళు అసలు ఏ పార్టీతో పొత్తులు అవసరంలేదని అంటున్నారు. తమ సీటుకు ఎసరు రానివారు మాత్రం పొత్తులు వుండాలని కోరుకుంటున్నారు. అఃల భారత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో సంబంధం లేకుండా ఒప్పొందం చేసుకుంటే ఇబ్బంది తప్పదని పొత్తులు వ్యతిరేకించే నాయకులు అంటున్నారు. ఇక షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనం కూడా ఒక ప్రహసనంగా మారింది.

# ఈ నెలాఖరు వరకు కెవైసికి గడువు

## లేకుంటే పిఎం కిసాన్ సాయం ఉండదన్న కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం లబ్దిదారులకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. నవంబరు నెలలో పీఎం కిసాన్ 15వ విడత నగదు రైతుల బ్యాంకుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఈ కేవైసీని పూర్తి చేసుకుకోవాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇందుకు గాను ఈ నెల 30వ తేదీ లోపుగా ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని, లేకపోయినట్లయితే పీఎం కిసాన్ నిధులు బ్యాంకు అకౌంట్లలో జమ కావని తేల్చిచెప్పింది. ఈకేవైసీని రైతులు పూర్తి చేసుకోవాలని గతం నుండీ కేంద్రం చెబుతూ వస్తోంది. ఇప్పటికే చాలా మంద్రి రైతులు ఈకేవైసీని పూర్తి చేసుకోగా, మరి కొందరు రైతులు దాన్ని చేయలేదు. ఈ నేపథ్యంలో రైతులకు ఈ నెలాఖరు లోగా ఈకేవైసీని పూర్తి చేయాలని సూచించింది.

# 'స్కంద' కల్ట్ ఈవెంట్ జాతర

బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద'. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. టీజర్, ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది..ఈ చిత్రం ఈనెల 28న విడుదల కానుంది. ఈనేపథ్యంలో స్కంద కల్ట్‌జాతర ఈవెంట్‌ను కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు..వేదికపై ట్రైలర్‌ను విడుదల చేశారు.. రామ్ పోతినేని మాట్లాడుతూ, కరీంనగర్‌కు యువతకు మాస్‌కి హాయ్ అని చెప్పారు. ఇదివరకే ఈసినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగిందని, స్పెషల్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను ఇక్కడ విడుదలచేయటం ఆనందంగా ఉందన్నారు.. కేవలం ఫైట్స్ మాత్రమే



కాదు. వాటి వెనుక ఎమోషన్, ఆ ఎమోషన్‌ను ఎలా బిల్డ్ చేస్తారనేది స్కంద కీ ఎలిమెంట్ అన్నారు. మాస్ సినిమానే కాదని, చాలా అందమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని చెప్పారు.. బోయపాటి గారు ప్రతిసినిమాలో సోషల్ ఎలిమెంట్ పెడతారని, ఇందులో మెసేజ్‌ని కుటుంబ సభ్యులంతా ఎంజాయ్‌చేస్తారన్నారు.. బోయపాటి శ్రీనుమాట్లాడుతూ, ముందుగా జై బాలయ్య అని అన్నారు. కరీంనగర్‌లో స్కంద వేడుక జరగటం ఆనందంగా ఉందన్నారు.. నేను సినిమా తీసేట పుడు టెన్షన్ పడతానని, ఒక్కసారి అవుట్‌పుట్ వచ్చిన తర్వాత ఇంక టెన్షన్ ఉండనద్నారు. ఎందు కంటే చాలా బాగా తీశామనే నమ్మకం అన్నారు. స్కంద చాలా మంచి సినిమా అన్నారు. అందరూ మనస్ఫూర్తిగా ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సాయి మంజ్రేకర్, శ్రీకాం త్, ప్రిన్స్ తదితరులు మాట్లాడారు.

# ప్రేక్షకుల అభిమానం అందుకుంది

## 'అష్టదిగ్బంధనం' దర్శకుడు బాబా పి.ఆర్

ఎంకెఎం కెఎ ఫిలింప్రొడక్షన్ సమర్పణలో బాబా పి.ఆర్ దర్శకత్వంలోమనోజ్‌కుమార్ అగర్వాల్ నిర్మించిన చిత్రం అష్టదిగ్బంధనం.. సూర్య, నిషిక జంటగా నటించారు.. ఈచిత్రా ఈనెల 22న విడుదలైన మంచి టాక్‌తో హిట్ అందుకుంది.. ఈసందర్భంగా తాజాగా యూనిట్ ప్రసాద్ ల్యాబ్స్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించిందఇ.. నిర్మాత మనోజ్‌కుమార్ అగర్వాల్, సురేష్ కొండేటి చేతులమీదుగా జ్ఞాపికలను అందజేశారు..నిర్మాత మాట్లాడుతూ, అన్ని సెంటర్స్‌లో మంచి కలెక్షన్లు



రాబడుతోందని తెలిపారు. ప్రేక్షకులు తమ అభిమానంతో మమ్మల్ని అష్టదిగ్బంధనం చేస్తున్నారని అన్నారు. దర్శకుడు బాబాగారు కథను నేరేట్ చేసిన విధానంతోనే నాకు సినిమా కచ్చితంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకం కల్గిందన్నారు..ఆయన చెప్పినదానికంటే ఎంతో బాగా తెరకెక్కించటంతో ఈ సక్సెస్‌కు కారణమైందన్నారు.. గీతా ఆర్ట్స్ మాచిత్రాన్ని విడుదల చేయటం పెద్దఎత్తున మాకు థియేటర్లు దొరకటం వారి సహకారంతోనే సాధ్యమైందన్నారు. దర్శకుడు బాబా మాట్లాడుతూ, ముందు నుంచి ఈ సినిమావిజయం పట్ల నమ్మకంగా ఉన్నామన్నారు. ఆ నమ్మకం ఇవాళ నిజమైనందుకు సంతోషంగా ఉన్నామన్నారు. నిర్మాత ప్రోత్సాహం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో సురేష్ కొండేటి, హీరో సూర్య, హీరోయిన్ విషిక తదితరులు ప్రసంగించారు.

# 'ఏందిరా ఈ పంచాయతీ'



గ్రామీణ నేపథ్యంలోవస్తున్న సినిమాలకు ప్రేక్షకుల ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఈ కోవలోనే ఏందిరా ఈపంచాయతీ అంటూ ఓవిలేజ్‌బ్యాక్‌డ్రాప్‌లోతీసిన అద్భుత కథా చిత్రం రాబో తోంది. ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్‌కుమార్ ఎం ఈ మూవీని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం తో గంగాధర.టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. భరత్, విషికా లక్ష్మణ్ జంటగా ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రాన్ని అక్టోబర్6న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు..

# 'పెళ్లెప్పుడు' రిలీజ్ డేట్

శ్రీ సాయి సైంధవి క్రియేషన్స్ పతాకంపై రమాప్రభ, వినయ్‌ప్రసాద్, అరవింద్‌లు నటించిన చిత్రం పెళ్లెప్పుడు.. ఈచిత్రంట్రైలర్‌ను మంగళవారం ఫిలించాంబర్‌లో విడుదల చేశారు.. అక్టోబర్6న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..నిర్మాత పాండురంగారావు మాట్లాడుతూ, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. ట్రైలర్‌న తుమ్మలపల్లి రామసత్యానారయణగారు విడుదలచేశారని



తెలిపారు. సినిమా బాగా వచ్చిందన్నారు. గణేష్‌గారు మా చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్ 6న విడుదల చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ఏ.ఇరదయ రాజ్, తుమ్మలపల్లి రామ సత్య నారాయణ, ప్రసన్నకుమార్, లైన్ ప్రొడ్యూసర్ చలపతి,డిస్ట్రిబ్యూటర్ గణేష్ బారీ, రాజశేఖర్, సురేంద్ర తదితరులు మాట్లాడారు.





# ఆలియా నెక్స్ట్‌మూవీ రిలీజ్ డేట్

'రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ'మూవీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి ఆలియాభట్ తన తదుపరి ప్రాజెక్టును ఆవిష్కరించారు.. ఇందులో ఆమె నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగా కూడ వ్యవహరించటం విశేషం.. జిగ్రా అనే టైటిల్‌తో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈసినిమా మరోసారి టాక్ ఆఫ్‌ది టౌన్‌గా నిలిచింది.. ఆలియాభట్ తన సోషల్‌మీడియాలో ఒక ప్రత్యేక ప్రకటన చేశారు.. జిగ్రా వచ్చే ఏడాది సెప్టెంబర్ 27న విడులద చేయనున్నట్టు తెలిపారు. వాసన్ బాలా దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రలోవేదంగ్ రైనా ఒక ముఖ్యపాత్రలో నటించారు.. జిగ్రా అనేది కరణ్‌జోహార్ ధర్మ ప్రొడక్షన్స్, ఆలియాభట్ ఎటర్నల్ సన్‌షైన్ ప్రొడక్షన్స్‌పై తెరకెక్కుతోంది.. అచింత్ ఠక్కర్ సంగీతం అందిస్తున్నారు.

**విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ దర్శకుడు శ్రీకాంత్‌అడ్డాల దర్శకత్వంలోరూపొందిన చిత్రం పెదకాపు-1.. అఖండ చిత్రంతోబ్లాక్‌బస్టర్ అందుకున్న ప్రముఖ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి ఈచిత్రాన్ని ద్వారకా క్రియేషన్స్‌పై నిర్మించారు.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కుమంచి స్పందన వచ్చింది..ఈనెల 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.**



**పెదకాపు-1 టీజర్, ట్రైలర్‌తోచాలా పెద్ద బజ్ క్రియేట్ చేసింది. ఎలా అన్పిస్తోంది?**

ఇంత మంచి బజ్ రావటం ఆనందంగా ఉంది..పెద్ద సినిమా అవుతుందనే నమ్మకంతోనే మొదటి నుంచి పెద్దగానే చేశాం.

**కొత్తవాళ్లతో ఇంత పెద్దసినిమా చేయటం సాహసం అన్పించలేదా?**

ఇది సాహసం కాదు.. కొత్తవాళ్లతోనే వర్క్ అవుట్ అయ్యే కథ ఇది.. ఈ కథకు ఒక సామాన్యుడు కావాలి. కొత్తవారైతే దానికి సహజత్వం వస్తుంది.

# అరుదైన చిత్రంగా నిలుస్తుంది

**'అఖండ' బ్లాక్‌బస్టర్ తర్వాత పెద్దస్టార్‌తో సినిమా చేయొచ్చుకదా..కానీ ఈసినిమా చేయటానికి కారణం?**

'అఖండ' లాంటి విజయం తర్వాత ఏంచేయాలనే డైలమా నాలోకూడ వచ్చింది.,పెద్దస్టార్స్, దర్శకులకు అడ్వాన్సులు ఇవ్వాలని సన్నిహితుల నుంచి ఒత్తిడి వచినచంది...అయితేఎవరితో చేసినా మంచి కథ ఉంటే మంచి సినిమా అవుతుంది.. దానికి స్టార్ యాడ్‌అయితే ఇంకా పెద్ద సినిమా అవుతుందని నా నమ్మకం.. ఇలాంటి సమయంలో పెదకాపు కథ నచ్చింది.. తెలుగు చిత్ర పరిశ్రమలో చెప్పుకోదగ్గ సినిమాలు అరుదుగా వుంటాయి.. అలాంటి అరుదైన చిత్రంగా పెదకాపు నిలుస్తుంది.. ఈసినిమా తర్వాత ద్వారక జర్నీ మారుతుంది.

**ఈచిత్ర కథలో మీకు నచ్చిన అంశం ఏంటి?**

ప్రతి కథలోబలవంతుడు బలహీనుడు మధ్య పోరాటం ఉటుంది.. ఇందులోకి వచ్చేసరికి నేటివిటీ తోడైంది.. ఈ కథ తెరపై చూస్తున్నపుడు ఒక సినిమాలా కాకఉండా నిజ జీవితాన్నే తెరపై చూస్తునన అనుభూతి కలుగుతుంది.. శ్రీకాంత్‌గారు రాసిన మాటలు గుచ్చుకుంటాయి.. సినిమా చూస్తున్నపుడు జీవితంలో నెగ్గాలంటే ఒక సామాన్యుడు ఇంత పోనరాటం చేయాలా? అని అన్పిస్తుంది. సినిమా చూసి బయటకు వెళ్తున్నపుడు నిజమే కదా.. మనం ఎందుకు పోరాటం చేయకూడదు? అని అన్పిస్తుంది.

**రెండు పార్టులు తీయటం రిస్క్ అన్పించలేదా?**

లేదు.. ఈ కథ అనుకున్నపుడే రెండు పార్టులుగా అనుకున్నాం. ఇదొక చరిత్ర.. ఒక సామాన్యుడు అసమాన్యుడు కావటం ఒక పూటలో జరగదు. ఈపోరాటలో చాలా సవాళ్లు ఉంటాయి. ఇది రెండు పార్టులుగా చెప్పాల్సిన కథ.

**ఎపుడో జరిగిన ఒక సంఘటనను , ఒక కమ్యూనిటీ సూచించే పేరుతో సినిమాగా తీయటం వలన ఇపుడు పరిస్థితులను ప్రభావితం చేసే అవకాశం ఉంది కదా?**

లేదండి.. ఇందులోప్రత్యేకంగా ఏ కమ్యూనిటీ ప్రస్థావన ఉండదు.. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దీని గురించి స్పష్టంగాచెప్పాను.. పరిస్థితులు ఎలా మారిపోయినా. సమాజంలో బలహీనుడు, బలవంతుడు,, ఎపుడూ ఉంటారు.. ఒక సామాన్యుడు తనపరిస్థితులను తట్టుకుని బలవంతుడిని జయించాలంటే ఒక యుద్ధమే చేయాలి.. మనం అనుకున్నది సాధించాలంటే పోరాటం తప్పితే వేరే మార్గం ఉండదు.. అదే ఈసినిమా కథ.

**'పెదకాపు' అనే టైటిల్ పెట్టటానికి కారణం?**


మొదటి సినిమాకు కొన్ని టైటిల్స్ అనుకున్నాం. ఇది కర్ణ పాత్ర చేసే పోరాటం కదా.. కర్ణ టైటిల్ అయితే ఎలా ఉంటుందని చర్చించాం.. ఇలాంటి సమయంలో శ్రీకాంత్‌గారు లొకేషన్‌సచూడటానికి వెళ్లినపుడు పెదకాపు అనే పేరునుచూశారు.. దాని గురించిఅక్కడి వాళ్లని అడిగితే ఆయన ఆ ఊరికి మంచి చేసి వ్యక్తి అనిచెప్పారు.. అపుడు శ్రీకాంత్‌గారు మన కథ కూడ ఇదే కథ.. పెదకాపు పేరు బావుంటుందని చెప్పారు.. అలా ఈ కథకు పెదకాపు అనే పేరు పెట్టాం... కుటుంబం, సమూహం, ప్రాంతం, ఇలా ఏదైనా నా అనుకునేవారి కోసం కాపు కాపుకాచుకుని ఉండేవారికి ఈ పేరు ఉంటుంది. ఆ ఉద్ధేశ్యంలోనే ఈ టైటిల్ పెట్టటం జరిగింది.

**మీ ఇంటి నుంచి ఒక హీరోని పరిచయం చేయాలనే ఆలోచన మీకు ముందు నుంచి ఉందా? విరాట్ మీ అంచనాలను అందుకున్నాడా?**

విరాట్‌కి సినిమాలపై ఆసక్తి ఉంది.. తను హీరోమెటీరియల్ స్క్రీన్‌పై చూస్తున్నపుడు ఒక పెద్ద హీరోనిచూసిన అనుభూతి కలిగింది.. హీరోగా పరిచయం చేయొచ్చనే నమ్మకం కుదిరింది.. ఇది రెగ్యులర్ సినిమా కాదు. చాలా ఇంటెన్స్‌తో ఉన్న యాక్షన్ సినిమా.దీనికి ఒక సామాన్యుడు హీరో కావాలి.. దీనికి విరాట్ సరిగ్గా సరిపోయాడు.

# హ్యాండ్సమ్ లుక్‌లో సూపర్‌స్టార్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో'గుంటూరు కారం' మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులోశ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. భారీ అంచనాల మధ్య సినిమా రూపొందుతోంది.. ఈచిత్రం కోసం మహేష్ ఒకింత మేకోవర్ అయ్యారు. తన లుక్స్ పరంగా



ఎప్పటికపుడు ఫ్యాన్స్‌కి కిక్ ఇస్తున్న ఆయన తాజాగా మరో సాలిడ్ లుక్ ఇపుడు బయటకు వచ్చి వైరల్ అవుతోంది.. ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హకీమ్ మహేష్‌బాబు లేటెస్ట్ మేకోవర్ పిక్‌ను పోస్ట్‌చేశారు.. దీంతోఈ పిక్ వైరల్‌గా మారింది.. ఇందులోమహేష్‌బాబు సూపర్‌స్టైలిష్ అండ్ హ్యాండ్సమ్‌గా కన్పిస్తున్నారు.. ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అజయ్ భూపతి 'మంగళవారం'



ప్రముఖ దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'మంగళవారం'. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డ గునుపాటి, సురేష్ వర్మ, ఎం నిర్మిస్తున్నారు.. పాయ ల్ రాజ్‌పుత్ ఓ ప్రధాన పాత్రలో నటించారు. ఈచిత్రాన్ని నవంబర్ 17న తెలుగు,కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమన్నారు.. రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు.సినిమాలోఉన్న ప్రతి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుందన్నారు.. ఎవరు మంచి? ఎవరు చెడు? అనేది కనిపెట్టలేని విధంగా సినిమా కథనం ఉంటుందన్నారు.. క్యారెక్టర్లు మీద బేస్ చేసుకుని తీసిన చిత్రమని తెలిపారు. నవంబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. నిర్మాతలు స్వాతిరెడ్డి, సురేష్‌వర్మ మాట్లాడుతూ, దర్శ కుడు ఈచిత్రంతో మరోట్రెండ్ క్రియేట్ చేయబోతున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ చేయని విధంగా ఆయన ఈచిత్రాన్ని తీశారన్నారు. 99 రోజులు షూటింగ్ జరిగిందని అందులో 51 రోజులు రాత్రివేళ్లలో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. త్వరలో ట్రైలర్ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు.ఈచిత్రానికి అజయ్ భూపతి 'ఎ' క్రియేటివ్ వర్క్స్, నిర్మాణ భాగస్వామిగా ఉంది. ఇంకా ఈచిత్రంలో శ్రీతేజ్, చైతన్య కృష్ణ, అజయ్ ఘోష్, లక్ష్మణ్ తదితరులు నటిస్తున్నారు.

# 'మంత్ ఆఫ్ మధు' పెద్ద హిట్ సాధిస్తుంది: సాయిధరమ్‌తేజ్

నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మంత్ ఆఫ్ మధు'. దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈ చిత్రానికి రచన,దర్శకత్వం వహిస్తున్నారు. యశ్వంత్ ములుకుట్ల క్రిసివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్‌పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.. సుమంత్ దామ సహనిర్మాత.. రఘు వర్మ పేరూరి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ మంచి స్పందన రాబట్టాయి.. ఈచిత్రం అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న



నేపథ్యంలోట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. సుప్రీం హీరోసాయిధరమ్‌తేజ్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మంచి ఎమోషన్స్ ఉన్నాయనితెలుస్తోందన్నారు. నవీన్‌ను చూస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుందన్నారు.. అన్నిరకాల పాత్రలు చేస్తుంటారని అన్నారు.. ఇందులో కూడా చాలా అద్భుతంగా కన్పిస్తున్నారని అన్నారు. స్వామతి నాకుచాలా మంచి స్నేహితురాలు అని అన్నారు. ఈ సినిమాతో తనకు మంచి విజయం రావాలని కోరుకుంటున్నానని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలోనవీన్ చంద్ర మాట్లాడుతూ,ఈసినిమా విషయంలో చాలా నమ్మకంగా ఉన్నామని తెలిపారు. చాలా మంచి కథ అన్నారు. ఇందులోశ్రియా చాలా మంచి పాత్ర చేసిందన్నారు.తప్పకుండా అందరికీ నచ్చుతుందని తెలిపారు. స్వాతిరెడ్డి, దర్శకుడు శ్రీకాంత్, యశ్వంత్ తదితరులు మాట్లాడారు.,

# 'కుమారి శ్రీమతి' ఫ్యామిలీ ఎంజాయ్‌చేసే సిరీస్

నిత్యామీనన్ నటిస్తున్న అమెజాన్ ప్రైమ్ సిరీస్ 'కుమారి శ్రీమతి'. స్వప్న సినిమాస్ ఈ సిరీస్‌ను నిర్మించింది.. ప్రముఖ దర్శకుడు శ్రీనివాస్ అవసరాల ఈ వెబ్‌సిరీస్‌కు స్క్రీన్‌ప్లే, డైలాగులు అందించారు. గోమటేష్ ఉపాధ్యాయ దర్శకత్వం వహిస్తున్నారు.. కుమారి శ్రీమతి సెప్టెంబర్ 28న ప్రైమ్ వీడియో ఓటిటిలో ప్రసారం కానుంది... తాజాగా మంగళవారం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ప్రముఖ దర్శకుడు హను రాఘవపూడి మాట్లాడుతూ,టైటిల్‌చాలా బాగుందన్నారు. ఎక్కడా రాజీపడకుండా మేకర్స్ నిర్మించారని అన్నారు. క్వాలిటీలో అది కన్పిస్తోందని తెలిపారు.. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసేలా ఉం టుందని అన్నారు. కార్యక్రమంలో నందినిరెడ్డి, స్వప్నదత్, మనీష్, తాళ్లూరి రామేశ్వరి, నిరుపమ్ తదితరులు మాట్లాడారు.



# మేకప్‌లో షార్ట్‌కట్స్ వద్దు !



ప్రస్తుతం మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే ఈ విషయంలో కొంతమంది కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అయిపోతూ ఉంటారు. మరి, ఇవి మంచివో, కావో తెలుసుకుందాం రండి..

**మేకప్‌పై మేకప్ వద్దు..!** ఆఫీస్ పూర్తవగానే మీరు ఒక ఫంక్షన్‌కు వెళ్లాల్సి ఉంది. ఇంటికొచ్చి తయారై వెళ్లే సమయం లేదు. నేరుగా ఆఫీస్ నుంచే ఫంక్షన్‌కు వెళ్లాల్సి వస్తే ఏం చేస్తారు. ఉదయం వేసుకున మేకప్‌పై నుంచే తిరిగి టచప్ ఇస్తుంటారు చాలామంది కానీ అదే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. చర్మం బాగా ఎండిపోయినట్లు నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

**బ్రష్‌లు శుభ్రం చేస్తున్నారా? ...** మీరు ఉపయోగించే మేకప్ బ్రష్‌లను శుభ్రం చేసి ఎన్ని రోజులైంది? ఇలా అడుగుతున్నారేంటని అనుకుంటున్నారా? ఎందుకంటే.. తరచూ శుభ్రం చేయని బ్రష్‌లలో బ్యాక్టీరియా చేరుతుంది. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే. అందుకే మేకప్‌కు ఉపయోగించే బ్రష్‌లనుఎప్పటి కప్పుడు శుభ్రం చేయడం తప్పనిసరి.

**సన్‌స్క్రీన్ తప్పనిసరి...** చాలామంది మేకప్ వేసుకున్నాం కదా.. ఇంక సన్‌స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ అది పొరపాటు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా



మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ఎందుకంటే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేదా సన్‌స్క్రీన్ మాత్రమే. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుంది.

**డ్రయర్‌తో తల ఆరబెడుతున్నారా?** పొద్దున్నే లేచి తలస్నానం చేసే సరికే ఆఫీసు టైం దగ్గరపడుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఎక్కడుంటుంది? అందుకే గబగబా హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్



చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు చాలామంది. కానీ దానివల్ల జుట్టుకు, ఆరోగ్యానికి నష్టం .

**నిద్రపోయే ముందు....** పార్టీకో, పంక్షన్‌కో వెళ్లొచ్చి బాగా అలసిపోయారు. ఇక ఏపనీ చేసే ఓపిక లేక అలాగే వెళ్లి మంచం ఎక్కేస్తారు. ఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినల్లువుతుంది. ఎందుకంటే ముందు మీ



ముఖానికి ఉన్న మేకప్‌ను పూర్తిగా తొలగించుకోవాలి. లేందంటే మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

**గడుపు తేదీ గమనిస్తున్నారా? ......** మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలానే ఉన్నా వాటిని ఉపయోగిస్తూనే ఉంటాం. కానీ వీటి గడువు తేదీ కూడా ఎప్పటికప్పుడు గమనించా లంటున్నారు నిపుణులు. ఒకవేళ ఎక్స్‌పైరీ దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీ, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువంటున్నారు. కాబట్టి గడువుతేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిది. ❑

# అటవీ శాఖ తొలి అధికారిణి



కజిరంగా నేషనల్ పార్క్.. 430 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న ఈ అటవీ ప్రాంతానికి 118 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. వన్యప్రాణులు, ఖడ్గమృగాలు, వందలాది పక్షులు, క్షీరదాలు, చుట్టూ పచ్చదనంతో అలరారే ఈ జాతీయ ఉద్యానవన సంరక్షణ బాధ్యతలు ఇప్పటివరకు పురుషుల చేతుల్లోనే ఉన్నాయి. కానీ తొలిసారిగా ఈ పగ్గాలందుకోనున్నారు భారత అటవీ శాఖ అధికారిణి డాక్టర్ సొనాలీ ఘోష్. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కరు.

**ఆమె ప్రమేయంతో...** మన దేశంలోని సుప్రసిద్ధ జాతీయ ఉద్యానవనాల్లో కజిరంగా నేషనల్ పార్క్ ఒకటి. దేశంలోనే సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్న రెండో నేషనల్ పార్క్ ఇది. అసోంలోని బ్రహ్మపుత్ర నది ఒడ్డున 430 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న ఈ జాతీయ పార్కు, ఒంటి కొమ్ము ఖడ్గమృగాలకు నెలవు. ప్రపంచ వ్యాప్తంగా మూడింట రెండు వంతుల ఒంటి కొమ్ము ఖడ్గ మృగాలు ఇక్కడ ఉన్నట్లు ఖడ్గ మృగాల జనగణన నివేదికలు చెబుతున్నాయి. అయితే ఇది ఇప్పటి మాట. ఒక్కసారి 118 ఏళ్ల వెనక్కి వెళ్తే.. 1904లో ఈ ఖడ్గ మృగాల సంఖ్య శూన్యం. అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ కర్జన్ భార్య మేరీ కర్జన్. ఆ సమయంలో కజిరంగాను సందర్శించడంతో.. వేటగాళ్ల వల్లే ఈ ఖడ్గ మృగాలు అంతరించిపోయాయన్న విషయం తెలుసుకన్నారు. దీంతో ఈ విషయాన్ని ఆమె తన భర్త లార్డ్ కర్జన్‌తో చెప్పడం.. ఆయన చొరవ తీసుకోవడంతో 1908లో దీన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించారు. 1974లో జాతీయ ఉద్యానవనంగా హోదాను అందుకున్న కజిరంగాను 1985లో ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.

**అడవులపై ప్రేమతో...** ఇలా గత 118 ఏళ్లుగా ఒక్కో ఘనతను అందుకుంటూ వచ్చిన ఈ జాతీయ ఉద్యానవనానికి ఇన్నేళ్లుగా పురుషులే అటవీ అధికారులుగా ఉన్నారు. ఇకపై ఆ బాధ్యతల్ని ప్రముఖ మహిళా ఐఎఫ్‌ఎస్ ఆఫీసర్ డాక్టర్ సొనాలీ ఘోష్ అందుకోనున్నారు. తద్వారా ఈ జాతీయ ఉద్యానవనానికి తొలి మహిళా ఫీల్డ్ డైరెక్టర్‌గా చరిత్ర సృష్టించనున్నారామె. ఆర్మీ కుటుంబంలో పుట్టి పెరిగిన సొనాలీ.. తన తండ్రి ఉద్యోగ రీత్యా చిన్నతనం నుంచి అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా గడిపారు. దీంతో ప్రకృతి, వన్యప్రాణి సంరక్షణపై ప్రేమను పెంచుకున్నారు. ఈ మక్కువతోనే వన్యప్రాణి సంరక్షణ, అటవీ శాఖలోనే తన కెరీర్‌ను వెతుక్కోవాలనుకున్న ఆమె. అటవీ, వన్యప్రాణి శాస్త్రం ప్రధాన సబ్జెక్టులుగా పిజి పూర్తి చేశారు. 'ఎన్విరాన్‌మెంటల్ లా' విభాగంలో పిజి డిప్లొమా చేశాక.. ఇండో-భూటాన్ భూభాగంలో విస్తరించి ఉన్న మానస్ నేషనల్ పార్క్‌లోని పులుల సంరక్షణకు రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ ఎంతవరకు ఉపయోగపడుతుందన్న అంశంపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందారు. ఇక 2000-2003 ఐఎఫ్‌ఎస్ బ్యాచ్ టాపర్‌గా నిలిచిన సొనాలీ.. అసోం రాష్ట్ర జూ డివిజన్, కజిరంగా నేషనల్ పార్క్ పరిధిలోని అడవులకు అసిస్టెంట్ కన్జర్వేటర్‌గా తొలి బాధ్యతలు అందుకున్నారు.

**వివిధ హోదాల్లో....** తన 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో.. వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు సొనాలీ. 'సెంట్రల్ జూనియర్ అథారిటీకి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి)గా, స్వచ్ఛ భారత్ మిషన్'కి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆమె. ఢిల్లీలోని నేషనల్ జూలాజికల్ పార్క్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం గువహటి 'చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్' హోదాలో కొనసాగుతోన్న ఆమె. కజిరంగా నేషనల్ పార్ ఫీల్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. . ఈ క్రమంలో వన్యప్రాణి పర్యాటకానికి సంబంధించినకార్యక్రమాలు నిర్వహించడం, వన్యప్రాణి సందర్శన, పర్యటకాన్ని ప్రోత్సహించడం, సందర్శకుల అనుమతులు.. వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. గత కొన్నేళ్లుగా అటవీ శాఖలో మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతుండడం మంచి పరిణామం అంటున్నారామె.



**అది మంచి పరిణామం !..**2000లో నేను విధుల్లో చేరినప్పుడు మహిళా ఐఎఫ్‌ఎస్ ఆఫీసర్ల సంఖ్య వంద కంటే తక్కువగా ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా ఈ రంగాన్ని ఎంచుకునే మహిళలు పెరుగుతున్నారు. అయితే ఈ రంగంలో మహిళలు ఇంటిని-పనిని సమన్వయం చేసుకోవడం కష్టమే. ఈ విషయంలో నేనూ పలు సవాళ్లను ఎదుర్కొన్నా.ఎందుకంటే అడవుల్లో పిల్లల కోసం వైద్య, విద్యా సదుపాయాలు ఉండవు. పసి పిల్లల్ని చూసుకోవడానికి క్రెచ్ లాంటి వసతులు కూడా తక్కువే! నేను విధుల్లో చేరిన కొత్తలో అయితే బాత్‌రూమ్స్/ టాయిలెట్స్‌సదుపాయాల్లేక పలు ఇబ్బందులు ఎదుర్కొన్నా. నిజానికి ఈ పరిస్థితుల్లో క్రమంగా మార్పులొస్తున్నాయి. కానీ వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేసుకోవడానికి కావాల్సిన సదుపాయాలన్నీ సమకూరితే.. పురుషులతో సమానంగా మహిళలూ ఈ రంగంలో రాణించగలరు. అంతేకాదు. అటవీ వాతావరణంలో పెరిగిన పిల్లలు జీవితానికి సంబంధించిన బోలెడన్ని విషయాలు నేర్చుకోగలుగుతారు. అవి వారికి వ్యక్తిగతంగానే కాదు. కెరీర్‌లోనూ దూసుకుపోయేలా సహాయపడతాయి అంటోన్న సొనాలీ. ఎంచుకున్న రంగమేదైనా మనసు పెట్టి పనిచేస్తే ఎదురే ఉండదంటున్నారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ పరిరక్షణపై ఆయా వేదికలపై ప్రసంగాలు కూడా ఇస్తుంటారీ ఐఎఫ్‌ఎస్ ఆఫీసర్. ❑

## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపో తుంది. ❑

# శరీరం దృఢంగా..



ప్లాంక్స్.. సులువుగా చేయగలిగే వ్యాయామం. దీంతో శరీరం దృఢంగా మారుతుంది. ప్లాంక్స్ చేయడం మొదట్లో కష్టంగా అనిపించినప్పటికీ రోజూ సాధన చేయడం వల్ల లాభాలు చాలానే.. అవేమిటంటే...

- భుజాలు, చేతులు బలంగా తయారవుతాయి. చక్కని ఆకృతిని పొందుతాయి.
- ఎముకలు, కీళ్లు, కండరాల స్థానంలో మార్పు రాదు.
- ప్లాంక్ చేస్తే వెన్ను కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- రోజూ ప్లాంక్స్ చేస్తే అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి. జీవక్రియరేటు పెరుగుతుంది.
- కండరాల అలసట, ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ❑

# నువ్వులతో జ్ఞాపకశక్తి

పిల్లల్ని స్కూలుకి, ఆయన్ని ఆఫీసుకి పంపాలి. ఈ హడావుడిలో ఏ వస్తువు ఎక్కడ పెట్టామో మర్చిపోతాం. అంతే కాదు, రేపు బాబు స్కూలుకి వెళ్లేప్పుడు గుర్తుపెట్టుకుని మరీ పెన్సిల్ బాక్సు ఇవ్వాలనుకుంటాం. కానీ, ఆ ధ్యాసే ఉండదు. మన ఇంట్లో దొరికే నువ్వుల్లో ఆరోగ్యకరమైన విటమిన్లెన్నో ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి సహా పలురకాల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు న్నాయి.



అవేంటో తెలుసుకుందాం...

**బరువు తగ్గించే :** నువ్వుల్లో ఉండే లిగ్నాన్స్ బరువుని తగ్గిస్తాయి. హార్మోన్ల పని తీరుని మెరుగు పరిచి చెడు కొవ్వుని పెరగుండా చేస్తాయి.


**జీర్ణశక్తిని పెంచి...** వీటిల్లోని పీచు జీర్ణశక్తిని పెంచుతుంది. పేగు కదలికల్ని సులభం చేస్తుంది. కడుపు నిండిన భావన కలిగించి అతిగా తినకుండా చేస్తాయి. వీటిలో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచు తుంది.

**మెదడుకి మేలు..** వీటిలో మెగ్నీషియం ఎక్కువ ఇది మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జ్ఞా పకశక్తిని నాడీవ్యవస్థ పని తీరునీ మెరుగుపరుస్తుంది.

**గుండెకు ఆరోగ్యం....** వీటిఓ ఒమోగా 3ఫాటీ యాసిడ్లు ఎండుగా ఉంటాయి . ఇవి కొలెస్ట్రాల్‌ని కరిగించడమే కాకుండా, శరీరంలో చెడు కొవ్వుని పెరగకుండా చూస్తాయి. 5. రోగ నిరోధకశక్తి.. నువ్వులోని జింక్ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి శరీరానికి వ్యాధులో పోరాడశక్తినిస్తుంది. ❑

# పట్టు చీరెపై మరక సులువుగా..

పండగలకు వేడుకలకు వ్రత మూహూర్తాలకు పట్టు చీరెలు కట్టందే గడవదు. కానీ వాటిపై ఏవైనా మరకలు పడితే మాత్రం మనసు చివుక్కుమంటుంది. వాటిని సలువుగా తొలగించే చిట్కాలివి.



- పట్టు వస్త్రాల మీద చాక్లెట్ మరకలు పడితే గోరువెచ్చని నీళ్లలో జాడించి ఉతికితే పోతాయి. పెరుగు, వెన్న వంటి మరకలు పడితే మాత్రం మరకపై ఒక చుక్క కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను వేసి ఉతకాలి.
- కాఫీ, టీలు పడితే పట్టు వస్త్రంపై మరక ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. ఇలాంటప్పుడు కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను అద్ది ఆపై ఉతికితే మరకలు పోతాయి. అప్పటికీ పోకపోతే చన్నీటిలో కొద్దిగా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఆ నీటిలో ఉతికితే సరి.
- అసలే వర్షాకాలం. పేరంటానికో, ఏదైనా కార్యక్రమానికో రోడ్డుపై నడిస్తే.. బురద మరకలు అంటడం ఖాయం. వీటిని వదిలించడానికి కాస్త షాంపూ చాలు. అదే షూ పాలిష్ మరకలు పడితే కొద్దిగా లిక్విడ్ డిటర్జెంట్ వేసి రుద్దాలి. ఆపై రబ్బింగ్ ఆల్కహాల్ వేసి మరోసారి మృదువుగా ఉతికి ఆరేయాలి.
- పట్టు వాటిమీద ఇంక్ లేదా లిప్‌స్టిక్ డిటర్జెంట్ మరకలు పడితే ఆ భాగంలో పేపర్ టవల్‌ను ఉంచి వెనుక నుంచి డ్రైక్లీనింగ్ ద్రావణం లేదా ఆల్కహాల్ రాయండి. మరక పూర్తిగా పోయేవరకు నీటిని వాడకూడదు. అదే నెయిల్ పాలిష్ పడితే అసిటోన్‌లో ముంచితే సరిపోతుంది. ❑

# క్యారట్ మూంగ్‌దాల్ సలాడ్



పచ్చిగా, కచ్చాపచ్చాగా, ఉడికించి.. ఎలా తిన్నా టేస్టీగానే ఉంటుంది. క్యారట్ అందుకే కరకరల క్యారట్‌ను మరింత రుచిగా ఇలా కూడా వండుకోవచ్చు.

**తయారీకి కావల్సినవి :** క్యారట్ తురుము-కప్పు, పెసరపప్పు-పావు కప్పు, పచ్చికొబ్బరి తురుము-రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చితరుగు-రెండు టీస్పూన్లు, నిమ్మరసం-రెండు టీస్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-టేబుల్ స్పూను.

**తయారీ విధానం :** పెసరపప్పుని శుభ్రంగా కడిగి గంటసేపరు నానబెట్టుకోవాలి. నానిన పప్పులోనీళ్లు పంపేసి పప్పుని పెద్ద గిన్నెలో వేయాలి. ఈ పప్పులో క్యారట్ తురుము, కొబ్బరి, పిచ్చిమిర్చి తురుము, నిమ్మరసం, ఉప్పువేసి చక్కగా కలపాలి. చివరిగా కొత్తిమీర తరుగుతో వేసి సర్వ్ చేసుకోవాలి. ❑

# ఏది ఎక్కువ పుణ్యమంటే..

ఒక రోజు వశిష్ఠుడు విశ్వామిత్రుడి ఆశ్రమానికి వచ్చాడు. చాలాసేపు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాక అతడు తిరిగి వెళ్లేటప్పుడు కలకాలం గుర్తుండే కానుక సమర్పించాలని తన వెయ్యేళ్ల తపశ్శక్తిని ధారపోశాడు విశ్వామిత్రుడు. కొన్నాళ్లకు తన ఆశ్రమానికి విశ్వామిత్రుడు రాగా సకల ఉపచారాలూ చేశాడు వశిష్ఠుడు. పుణ్యానికి సంబంధించిన విషయాలు మాత్రం కొద్దిసేపే మాట్లాడుకున్నారు. వీడ్కోలు సమయంలో అందాకా తాము మాట్లాడుకున్న మంచి విషయాల పుణ్య ఫలాన్ని బహుమానంగా ఇస్తున్నట్టు చెప్పాడు వశిష్ఠుడు. విశ్వామిత్రుడు చిన్నబోయాడు. తానుకానుకగా ఇచ్చిన వెయ్యేళ్ల తపఃఫలానికి బదులు కొద్దిసేపు మాట్లాడుకున్న మంచి మాటల పుణ్యఫలం సాటి రాదుగా అనుకుని, ఆ మాటే అడిగాడు విశ్వామిత్రుడు. వాదన పెరిగి, ఏది గొప్పదో తెలుసుకోవడానికి ఇద్దరూ బ్రహ్మవద్దకు వెళ్లారు. ఆయన విష్ణువు వద్దకు వెళ్లమన్నాడు. విష్ణువు, పరమశివుడే సరైన సమాధానం చెప్పగలడన్నాడు. శివుడేమో పాతాళంలో ఉన్న ఆదిశేషుడు తప్ప మరెవరూ చెప్పలేరని అక్కడికి పంపాడు. సందేహాన్ని తీర్చాలంటే కొంత వ్యవధి కావాలని, అప్పటివరకు తాను మోస్తున్న భూలోకాన్ని ఇద్దరిలో ఎవరో ఒకరు మోయాలంటూ షరతు పెట్టాడు ఆదిశేషుడు. తలపై పెట్టుకుంటే బరువు కనుక గగనంలో నిలబెట్టగలిగితే మంచిదని సలహా ఇచ్చాడు. వెంటనే విశ్వామిత్రుడు 'నా వేయి సంవత్సరాల తపఃఫలాన్ని ధారపోస్తాను. ఆ తపశక్తితో ఈ భూమి ఆకాశంలో నిలబడుగాక అన్నాడు. కానీ భూమిలో చలనం లేదు. అప్పుడు వశిష్ఠుడు ' ఒక పూట సమయంలో మేం చర్చించిన ఆధ్యాత్మిక విషయాల వలన కలిగిన పుణ్యఫలం ధారుపోస్తున్నాను. ఆ శక్తితో భూమి ఆకాశంలో నిబడాలని కోరుకుంటున్నాను అన్నాడు. అంతే ఆదిశేషుని తలపై ఉన్న భూమి ఆకాశంలో తేలుతూ నిలబడింది. కాసేపయ్యాక ఆదిశేషుడు తిరిగి భూమిని తన తలపై పెట్టుకుని మీరిద్దరూ ఇక వెళ్లవచ్చు అన్నాడు. వెయ్యేళ్ల తపశ్శక్తి కంటే కొద్దిసేపటి మంచి మాటల పుణ్యఫలమే గొప్పదని గ్రహించారు. మంచి మాటల ప్రభావం గొప్పదంటూ రామానుజులు చెప్పిన కథ ఇది. ❑

ఆధ్యాత్మికం

# మనసుకి నచ్చినట్టుగా ..

మారిన జీవనశైలి పెరిగిన అంతర్జాల వినియోగం.. భార్యాభర్తలు కలిసి గడిపే సమయాన్ని తగ్గిస్తోందంటున్నాయి పలు అధ్యయనాలు. ఆ ఇబ్బందుల్ని అధిగమించి సంసారాన్ని సంతోషంగా సాగేలా చేయాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.



❖ ఆలుమగలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తే కానీ ఇల్లు గడవని రోజులు.. దాంతో మిగిలిన సమయాన్ని కుటుంబ బాధ్యతల నిర్వహణ, పిల్లల పెంపకం వంటి వాటికోసమే కేటాయించాల్సిన పరిస్థితి. ఈ ఇబ్బంది మీకూ ఉందా! అయితే, పనుల పంపకంతో కాస్త వెసులువాటు తీసుకోండి. ఇంట్లో ఎవరి పని వారు పూర్తి చేసుకోవాలన్న నిబంధన తీసుకురండి. అంటే ఉదయాన్నే వేసుకోవాల్సిన దుస్తులను ముందు రోజే ఎవరికివారు తీసి పెట్టుకోవడం, షూస్ పాలిష్ చేసుకోవడం వంటివన్న మాట. వీటితో మీకు కొంత తీరిక చిక్కుతుంది.

❖. ఇద్దరికీ కాస్త సమయం దొరికిందంటే చాలు.. ఫోనులు మాట్లాడటం, వీడియోలు చూస్తూ గడిపేయడం చేస్తున్నారా? దీనివల్ల ఇలా ఎవరికివారే పర్చువల్ ప్రపంచంలో మునిగి తేలుతుంటే మీ ఇద్దరి సంతోషం కోసం సమయందొరకదు. మీరు మాత్రమే ఉన్నప్పుడు ఓ అరగంటైనా ఫోనుల్ని, టీవిల్ని ఆపేసి మనసు విప్పి మాట్లాడుకోండి. ఆ టైమ్ మీ మధ్య అభతద్రను దూరం చేస్తుంది. ఆనందనంగా గడిపేందుకు బాటలు వేస్తుంది.

❖ మీ కోసం కేటాయించుకునే సమయం ఎంతో ఎప్పుడైనా గమనించుకున్నారా? అయినా అసలు అలా ప్రత్యేకంగా ఎందుకు కేటాయించుకోవాలి? ఇంక ఇంట్లో కలిసే ఉంటాం కదా అనేయకండి. మనసుకి నచ్చినవారితో మాట పంచుకోవడానికీ, ఏకాంతంగా గడపడానికి కొంత సమయం ఉంటేనే ఒకరికి ఒకరు తోడుగా ఉన్నామన్న భావన ఉంటుంది. లేదంటే ఒంటరితనం ఒత్తిడిని కలుగజేస్తుంది. అసహనానికి గురి చేస్తుంది. అలానే ఏం చేసినా ఎవరికి వారు కాకుండా ఇద్దరూకలిసి చేయండి కలిసి నడవండి. కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోండి. టివినే చూస్తున్నా.. సరదాగా ఆ సమయాన్ని వినియోగించుకోండి. అలా చేస్తుంటే మీ మధ్య దూరం పెరగదు. ❑

# ఆరోగ్య గుణాలు మెండుగా..



తీపి కోసం చక్కెరకు ప్రత్యామ్నా యంగా బెల్లం వాడు తాం. ఆరోగ్య గుణాలు మెండుగా ఉండే బెల్లం సత్వరమే శక్తి నివ్వడమే కాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బెల్లం తినడంవల్ల కలిగేప్రయోజనాలివి..

- బెల్లం జీర్ణాశయంలోని ఎంజైమ్‌లను ఉత్తేజం చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తుంది.
- కాలేయంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని మలినాలను బయటకు పంపుతుంది. సత్వర శక్తినిస్తుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు. జింక్, సెలీనియం వంటి లవణాలు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపుతాయి.
- మహిళలు రోజూ కొద్దిగా బెల్లం తింటే నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపులో నొప్పి, పోస్ట్ మోనోపాజ్ లక్షణాలు తగ్గిపోతాయి.
- బెల్లంలో అధిక మోతాదులో ఉండే ఐరన్, ఫోలిక్ ఆమ్లం రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు బెల్లం అన్ని విధాలా మేలు చేస్తుంది.
- వేడినీళ్లలో బెల్లం వేసుకొని తాగితే ఈ సీజన్ తరచుగా వేధించే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. బెల్లం తింటే ఒళ్లు వెచ్చగా ఉంటుంది. ❑

# బంగ్లాదేశ్‌పై న్యూజిలాండ్ విజయం

## సిరీస్ కైవసం!

**మిర్పూర్:** వన్డే ప్రపంచకప్ ముందు బంగ్లాదేశ్ పర్యటనను న్యూజిలాండ్ విజయంతో ముగించింది. మూడు వన్డేల సిరీస్‌ను 2,0తో సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఆఖరి వన్డేలో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 34.3 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ నజ్ముల్ హొస్సెన్ షాంటో ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే నాలుగు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా, కోల్ మెక్‌కోనిక్, ట్రెంట్ బౌల్ట్ రెండేసి వికెట్లు తీసారు. లూకీ ఫెర్గూసన్, రచిన్ రవీంద్ర తలో వికెట్



తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన న్యూజిలాండ్ 34.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్నందుకుంది. విల్‌యంగ్, హెన్రీ నికోల్స్ హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిఫుల్ ఇస్లామ్ రెండు వికెట్లు తీయగా నసుమ్ అమ్మద్ తలో వికెట్ తీసారు. హాఫ్ సెంచరీతో పాటు రెండు కీలక క్యాచ్‌లు అందుకున్న విల్ యంగ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కగా హెన్రీ నికోల్స్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరించింది. ఈ సిరీస్ తొలి వన్డే వర్షం కారణంగా రద్దవగా రెండో వన్డేలో న్యూజిలాండ్ 86 పరుగుల తేడాతో గెలుపొందింది. బంగ్లాదేశ్ నుంచి నేరుగా న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ కోసం భారత్‌కు రానుంది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా పాకిస్థాన్‌తో ప్రపంచకప్ వామప్ మ్యాచ్ ఆడనుంది. ఉప్పల్‌లో జరగనున్న ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులకు అనుమతి లేదు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో సెక్యూరిటీ కల్పించలేమని పోలీసులు సమాచారం ఇవ్వడంతో హెచ్‌సిఎ ప్రేక్షకులు లేకుండా మ్యాచ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. కేన్ విలియమ్సన్ సారథ్యంలోనే న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్ పర్యటనకు దూరంగా ఉన్న అతను భారత్‌లో జట్టుతో కలవనున్నాడు. న్యూజిలాండ్ వరల్డ్ కప్ టీమ్: కేన్ విలియమ్సన్, ట్రెంట్ బౌల్ట్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, జిమ్మీ నీషమ్, గ్లేన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, ఇష్ సోదీ, టీమ్ సౌథీ, విల్‌యంగ్.




# ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో స్వర్ణం

## ఈక్వస్ట్రియన్‌లో బంగారు పతకం

**హాంగ్‌ఝౌ:** ఆసియా క్రీడల్లో ఈక్వస్ట్రియన్ విభాగంలో భారత్ బంగారు పతకం సాధించింది. 41 యేళ్ల తర్వాత తొలిసారి ఈక్వస్ట్రియన్‌లో భారత్ బంగారు పతకం కైవసం చేసుకోవడం గమనార్హం. సుదీప్తి హాజెలా, హృదయ్ విపుల్, అనూష్ గార్వాలా, దివ్యకృతి సింగ్‌లతో కూడిన భారత బృందం ఈక్వస్ట్రియన్‌లో భారత్‌కి నాలుగో గోల్డ్‌మెడల్. మిగిలిన మూడు బంగారు పతకాలు 1982 ఆసియా క్రీడల్లో గెలుచుకోవడం విశేషం. మరోవైపు సెయిలింగ్‌లో భారత్ పతకాలవేట కొనసాగుతోంది. ఇప్పటికే సెయిలింగ్‌లో నేహా ఠాకూర్ రజత పతకం గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సెయిలింగ్‌లోనే మరో రెండు పతకాలు భారత్ ఖాతాలో చేరాయి. పురుషుల విభాగంలో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఎబాద్ అలీ ఆర్ఎస్ ఎక్స్ కేటగిరీలో విష్ణు శరవణన్ ఐఎల్‌సిఎ విభాగంలో విష్ణు శరవణన్ కాంస్య పతకాలు సాధించారు. భారత బాక్సర్ సచిన్ అదరగొట్టేశాడు. దీంతో రెండో రౌండ్‌లోకి ఎంటరయ్యాడు. 57 కేజీల విభాగంలో ఇండోనేషియాకు చెందిన అస్రి ఉదిన్‌పై 5,0 ఆధిక్యంతో విజయం సాధించాడు. ఇక 92 కేజీల విభాగంలో 16వ రౌండ్‌లో కర్గిస్తాన్ బాక్సర్ ఒమురబెక్‌తో భారత బాక్సర్ నరేంద్ర తలపడేందుకు సిద్ధమవుతున్నాడు. మరోవైపు ఈ స్పోర్ట్స్‌లో భారత ద్వయం అయాన్ బిస్వాస్, మయాంక్ అగర్వాల్ స్ట్రీట్ ఫైటర్ నాకౌట్ రౌండ్ల నుంచి ఎలిమినేట్ అయ్యారు. టెన్నిస్‌లో సుమిత్ నగల్ మూడో రౌండ్‌లో తలపడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించిన శ్రీలంక

## స్టార్ ఆల్‌రౌండర్ దూరం

**కొలంబో:** శ్రీలంక ఎట్టకేలకు వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించింది. మరో రెండు రోజుల్లో గడువు ముగుస్తుందనగా డాసున్ శనక కెప్టెన్‌గా 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. కుశాల్ మెండిస్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. చమిక కరుణరత్నెను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఆల్‌రౌండర్ వానిందు హసరంగను వన్డే ప్రపంచకప్ జట్టుకు ఎంపిక చేయలేదు. శ్రీలంక ప్రీమియర్ లీగ్‌లో గాయపడిన అతడు త్వరలో శస్త్రచికిత్స చేయించుకునే అవకాశముంది. హసరంగ లేకపోవడం శ్రీలంకకు గట్టిదెబ్బగానే చెప్పవచ్చు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో అతడు 7 మ్యాచుల్లో 22 వికెట్లు పడగొట్టి లంక ప్రపంచకప్‌కు అర్హత సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. పేసర్ దుష్మంత చమీరా భుజం గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. ఇదిలా ఉండగా ప్రపంచకప్‌లో పోటీపడే 10 జట్లతో ఇప్పటివరకు శ్రీలంకతో కలిపి తొమ్మిది దేశాలు తమ జట్లను ప్రకటించాయి. బంగ్లాదేశ్ ఒక్కటే ఇంకా జట్టును ప్రకటించలేదు. సెప్టెంబరు 28 వరకు గడువు ఉంది. డాసున్ శనక, కుశాల్ మెండిస్, కుశాల్ పెరీరా, పాథుమ్ నిశాంక, దిముత్ కరుణరత్నె, సదీర సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ డి సిల్వా, దుషన్ హేమంత, మహీశ్ తీక్షణ, దునిత్ వెల్లలాగె, మతీశా పతిరన, లహిరు కుమార, దిల్షాన్ మధుశంక.

# నం.1 ర్యాంక్‌తో మాకు కొమ్ములు రాలేదు

## - కెప్టెన్ రోహిత్ శర్మ

**రాజ్‌కోట్:** వన్డే ప్రపంచకప్ ముందు టీమిండియా నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం సానుకూలాంశమని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే ఈ నెంబర్ వన్ ర్యాంక్‌తో జట్టుకు ఒరిగేదేమీ లేదని, ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుందని అభిప్రాయపడ్డాడు. నెంబర్ వన్ ర్యాంక్‌తో తమకు ఏం కొమ్ములు రాలేదని పరోక్షంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డే నేపథ్యంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుతం తమ జట్టులో 13 మంది ఆటగాళ్లే అందుబాటులో ఉన్నారని చెప్పిన రోహిత్ శర్మ అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో చాలా మంది ఆటగాళ్లు చివరి వన్డేకు దూరమయ్యారని తెలిపాడు. మా జట్టులో కొందరు అస్వస్థతకు గురయ్యారు. మరికొందరు వ్యక్తిగత కారణాలతో ఇంటికివెళ్లారు. కొందరికి ప్రపంచకప్ నేపథ్యంలో రెస్ట్ ఇచ్చాం. దాంతో మూడో వన్డేకు 13 మంది ఆటగాళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ సీనియర్ ప్లేయర్. అతని అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు మేం ఎప్పుడూ సిద్ధం ఉంటాం. అతను అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. బౌలింగ్‌లో వేరియేషన్స్ కూడా చూపిస్తున్నాడు. అవకాశం ఉంటే అతను ప్రపంచకప్ జట్టులోకి రావచ్చు. ప్రపంచకప్ టోర్నీకి బ్యాకప్స్ కూడా సిద్ధంగా ఉండటం మాకు కలిసొచ్చే అంశం. మెగా టోర్నీకి ముందు నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం టీమిండియాకు సానుకూలాంశం. అయితే దీని వల్ల జట్టుకు ఒరిగేదీ ఏం లేదు. ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుంది. నెంబర్ ట్యాగ్‌తో వచ్చే ఉపయోగం ఏం లేదు అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను



ఇప్పటికే 2,0తో కైవసం చేసుకున్న టీమిండియా క్లీన్ స్వీప్‌పై కన్నేసింది. చివరి వన్డేలో విజయం సాధించి సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేస్తే టీమిండియా అరుదైన ఘనతను సొంతం చేసుకుంటుంది. ఆసీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన జట్టుగా చరిత్రకెక్కుతుంది. తొలి రెండు వన్డేలకు దూరంగా ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనుండగా శుభ్‌మన్‌గిల్, మహ్మద్ షమీ, శార్దూల్ ఠాకూర్, హార్దిక్ పాండ్యాలకు రెస్ట్ ఇచ్చారు. రుతురాజ్ గ్వైక్వాడ్ సైతం వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లిపోయాడు. దాంతో 13 మంది ఆటగాళ్లు మాత్రమే ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉన్నారు.



# 10 వేల మంది ఉన్న స్టేడియంలో పోయిన ఫోన్

## అయినా కనిపెట్టిన వలంటీర్లు

**హాంగ్‌ఝౌ:** పోగొట్టుకున్న ఫోన్ దొరకడం అంటే చాలా కష్టమే! అదీనూ స్విచాఫ్ చేసిన ఫోన్ రద్దీ ప్రదేశాల్లో పోతే ఇక దానిపై ఆశలు వదులుకోవాల్సిందే. చైనాలోని హాంగ్ ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఓ క్రీడాకారిణికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. 10వేల మంది ఉన్న స్టేడియంలో ఆమె తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుంది. అయితే అదృష్టమేమంటే ఆ ఫోన్ ఆమెకు దొరికింది. ఆసియా గేమ్స్ వాలంటీర్లు ఎంతో కష్ట పడి 24 గంటల్లోనే ఆమె ఫోన్‌ను కనిపెట్టేశారు. హాంకాంగ్‌కు చెందిన 12 యేళ్ల చెస్ క్రీడాకారిణి లియు తియాన్ యి హాంగ్‌ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో పాల్గొంది. టోర్నీలో పాల్గొనేందుకు స్టేడియంకు వచ్చిన లియు తన ఫోన్‌ను పోగొట్టుకుంది. పైగా అది స్విచ్ఛాఫ్ చేసి ఉంది. దీంతో ఈ విషయాన్ని నిర్వాహకులకు చెప్పింది. దీంతో టోర్నీలు పూర్తయిన తర్వాత వలంటీర్లు ఫోన్ కోసం వెతికారు. 10వేల సీట్ల సామర్థ్యం, 5,23000 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్టేడియంలో అణువణువు గాలించారు. సీట్ల వద్ద ఏర్పాటు చేసిన వేలాది వ్యర్థాల బ్యాగుల్లో రాత్రంతా వెతికారు. చివరకు ఓ బ్యాగులో లియు ఫోన్‌ను గుర్తించి ఆమెకు అందచేశారు. ఈ విషయాన్ని ఆసియా గేమ్స్ తన అధికారిక ఖాతాలో వెల్లడించింది. అసాధ్యమనుకున్న ఈ పనిని తమ వాలంటీర్లు 24 గంటల్లోనే పూర్తి చేసి ఆ క్రీడాకారిణి ఫోన్‌ను కనిపెట్టారని వారిని ప్రశంసించింది. ప్రస్తుతం ఈ పోస్టు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. సెప్టెంబరు 23 నుంచి మొదలైన ఆసియా క్రీడలు అక్టోబరు 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. 45 దేశాల నుంచి దాదాపు 12 వేల మందికిపైగా అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ మెగా టోర్నీలో భారత్ పతకాల వేట కొనసాగిస్తోంది.


# 10వేల కోట్లకుపైగా విదేశీ నిధుల ఉపసంహారణ!

**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ ఈక్విటీల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు డబ్బులు వెనక్కి తీసుకుంటున్నారు. సెప్టెంబరు మొదటి మూడు వారాల్లోనే విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) మన మార్కెట్ల నుంచి రూ.10వేల కోట్లకుపైగా నిధులను ఉపసంహరించుకున్నారు. అమెరికాలో వడ్డీ రేట్లు పెరగడం, మాంద్యం భయాలు, దేశీయంగా కంపెనీల షేర్లు ప్రీమియంలో ఉండడం వంటి అంశాలు ఎఫ్‌పిఐ అమ్మకాలకు కారణం. గడచిన ఆరు నెలల్లో మార్చి నుంచి ఆగస్టు మధ్య ఎఫ్‌పిఐలు వరుసగా కొనుగోళ్లను కొనసాగించారు. ఈ మధ్య కాలంలో మొత్తం రూ.1.74 లక్షల కోట్లకు విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టారు. భారత్ ఆర్థిక వృద్ధిలో అవకాశాలు, షేర్లు ఆకర్షణీయంగా ఉండడం, ప్రభుత్వ సంస్కరణలు విదేశీ పెట్టుబడులకు మద్దతిస్తున్నాయి. ఇటీవల కొంత అమ్మకాల ధోరణి కనిపించినప్పటికీ వచ్చే నెలలో విదేశీ పెట్టుబడులు తిరిగి ఈక్విటీల్లోకి వస్తాయని కూడా గణాంకాలు వెల్లడించాయి. తాజా డిపాజటరీ గణాంకాల ప్రకారం, సెప్టెంబరులో ఇప్పటి వరకు రూ.10,164 కోట్ల విదేశీ నిధులు బయటకు వెళ్లాయి. గత వారంలో ఎఫ్‌పిఐలు రూ.4,700 కోట్లకుపైగా ఉపసంహరించబడ్డాయి. దీంతో ఈ యేడాది ఇప్పటి వరకు భారత్ ఈక్విటీల్లోకి వచ్చిన మొత్తం నిధులు రూ.1.25 లక్షల కోట్లుగా ఉన్నాయి. డెట్ మార్కెట్లోకి రూ.28,476 కోట్లకు చేరాయి. ముఖ్యంగా విదేశీ ఇన్వెస్టర్లు మైనింగ్, ఎనర్జీ, సర్వీసెస్, ఆయిల్, టెలి కమ్యూనికేషన్ రంగాల నుంచి నిధులు వెనక్కి తీసుకున్నారు. ఫైనాన్స్, కేపిటల్ ఫుడ్స్, కన్స్యూమర్ సర్వీసెస్, ఐటి, రియాల్టీ రంగాల్లో కొను గోళ్లు జరిగాయి.




# ఎక్స్ డివిడెండ్ స్టాక్‌గా 'మహారాష్ట్ర స్కూటర్స్'!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇంతకు ముందు కరోనాతో అనేక వ్యాపారాలు కుదేలైనప్పటికీ, ప్రస్తుతం మంచి రాబడులను ప్రకటిస్తున్నాయి. దీంతో తమ పెట్టుబడి దారులకు కూడా తాము సంపాదించిన లాభాలను చాలా కంపెనీలు పంచుతూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర స్కూటర్స్ కంపెనీ ఇన్వెస్టర్లకు అతిపెద్ద గుడ్‌న్యూస్ అందించింది. దీంతో ఈ కంపెనీ షేర్లపై పందెం కాసిన ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. కంపెనీఒక్కో షేరుపై రూ.110 డివిడెంట్ రూపంలో చెల్లించాలని నిర్ణయించింది. రానున్న వారం స్టాక్ మార్కెట్లలో కంపెనీ ఎక్స్ డివిడెంట్ స్టాక్‌గా ట్రేడ్ అవుతోంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు ఈ స్టాక్‌పై దృష్టి పెట్టారు. మహారాష్ట్ర స్కూటర్స్ రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన ఒక్కో షేరుపై 1100 శాతం డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. అంటే అర్హులైన షేర్ హోల్డర్లకు ఒక్కో స్టాక్‌పై రూ.110 డివిడెండ్ అందనుంది. దీనికోసం కంపెనీ సెప్టెంబరు 15, 2023ను రికార్డు తేదీగా ప్రకటించింది. అంటే ఈ తేదీ నాటికి కంపెనీ రికార్డు బుక్‌లో పేరు ఉన్న ఏ పెట్టుబడిదారుడైనా ఒక్కో షేరుపై రూ.110 లాభాన్ని పొందుతారు. గత నెలలో కంపెనీ షేరు ధర దాదాపు 21శాతానికిపైగా పెరిగాయి. అదే 6 నెలల క్రితం ఈ కంపెనీలో షేర్లను కొనుగోలు చేసిన ఎవరైనా పెట్టుబడి దారులు ఇప్పటి వరకు తమ హోల్డింగ్‌లో 82శాతం లాభం పొందారు. ప్రస్తుతం కంపెనీ తన యేడాది గరిష్టస్థాయి అయిన రూ.7,799కి సమీపంలో ట్రేడయింది.




# స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ వేళల్లో మార్పులు!

**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ స్టాక్ మార్కెట్లను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో అనేక కీలక మార్పులకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం దేశంలో స్టాక్ మార్కెట్లపై అవగాహన పెరగడంతో చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. దీనికి తోడు స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ రోజురోజుకు పెరుగుతోంది. కరోనా కాలం నుంచి ట్రేడర్ల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం విదితమే. అందుకే మార్కెట్ రెగ్యులేటర్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ మార్పులు చేయడానికి సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో దేశంలోని అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజీ ఎన్ఎస్ఇ తన ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సమయాన్ని పొడిగించే పనిలో ఉంది. ఈ ప్లాన్ అమలైతే ఎఫ్అండ్ఒ ఇన్వెస్టర్లు రోజులో ఎక్కువ గంటలు ట్రేడింగ్ చేయవచ్చు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అర్ధరాత్రి వరకు ట్రేడింగ్ అనుమతించవచ్చని తెలుసోతనంది. ప్రస్తుతం మార్కెట్లు ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈక్విటీ, డెరివేటివ్ సెగ్మెంట్ల లో ట్రేడింగ్ జరుగుతున్నాయి. అయితే ఈ వేళల తర్వాత సాయంత్రం 6-9 వరకు ట్రేడింగ్ చేయవచ్చని ఎన్ఎస్ఇ సెబి ముందు ప్రతిపాదన ఉంచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రారంభ సమయాన్ని అర్ధరాత్రి వరకు పొడిగించవచ్చని నివేదికలు చెబుతున్నాయి. అంటే ఎన్ఎస్ఇ ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సెషన్‌లో రాత్రి 11:30 వరకు పొడిగించాలని ఆలోచిస్తోంది. ఎన్ఎస్ఇ తన ప్రతిపాదనను ఆమోదం కోసం సెబికి పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌ను రాత్రి 11:55 వరకు, స్టాక్ ట్రేడింగ్‌ను సాయంత్రం 5 గంటల వరకు కొనసాగించేందుకు వీలుగా సెబి ఇప్పటికే నిబంధనలను రూపొందించింది. సాయంత్రం వేళల్లో ట్రేడింగ్ గురించి కొన్ని నెలలుగా బ్రోకర్లు, ఇతరులతో ఎన్ఎస్ఇ చర్చలు జరిపింది. ఈ క్రమంలో సాయంత్రం సెషన్‌లో నిఫ్టీ, బ్యాంకు నిఫ్టీతో పాటు ఎఫ్అండ్ఒను అనుమతించాలని ప్రతిపాదించింది.




# అక్టోబర్‌లో బ్యాంకు సెలవులు ఇవే..


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** బ్యాంకులతో కస్టమర్లకు ఎప్పుడూ ఏదోక పని ఉంటుంది. పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయడం లేదా విత్ డ్రా చేసుకోవడం, ఏదైనా లోన్ తీసుకోవడం, చెక్ డిపాజిట్ చేయడం లాంటి పనుల కోసం బ్యాంకులకు ఖాతాదారులు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో బ్యాంకులకు ఏ రోజులు సెలవులు ఉంటాయనేది ముందుగానే తెలుసుకోవడం మంచిది. దీని వల్ల ముందే జాగ్రత్త పడి నగదు లావాదేవీలు నిర్వహించుకోవడంతో పాటు సమయం ఆదా అవుతుంది. ప్రాంతాలను బట్టి బ్యాంకు సెలవులు మారుతూ ఉంటాయి. ప్రాంతీయ పండుగలను బట్టి రాష్ట్రాల వారీగా బ్యాంకు సెలవులు వేర్వేరుగా ఉంటాయి. మొత్తం 15 రోజుల పాటు అక్టోబర్‌లో బ్యాంకులు మూతపడనున్నాయి. శనివారం, ఆదివారంతో పాటు గాంధీ జయంతి, దసరా, దుర్గాష్టమి సందర్భంగా బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. ఏయే రోజులు బ్యాంకులు మూతపడతాయనేది ఇప్పుడు తెలుసుకుందాం. తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్‌నెలలో 10 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. అక్టోబర్ 2 గాంధీ జయంతి, అక్టోబర్ 22 దుర్గాష్టమి, అక్టోబరు 24 దసరా సందర్భంగా బ్యాంకులకు సెలవులు ప్రకటించగా, అక్టోబరు 1, 8, 15, 22, 29వ తేదీలు ఆదివారాలు, అక్టోబరు 14 రెండో శనివారం, అక్టోబరు 28 నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులకు సెలవు.




# వాణిజ్యం

# అకౌంటెంట్ల స్థానాలను భర్తీ చేయనున్న కృత్రిమ మేధ!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇటీవల టెక్ రంగంలో ఎక్కువగా వింటున్న పదం కృత్రిమ మేధ( ఏఐ). ముఖ్యంగా ఈ కొత్త టెక్నాలజీ కారణంగా ఉద్యోగాలు పోతాయనే ఆందోళన ఎక్కువ మంది నుంచి వినిపించింది. ఇదే సమయంలో ఏఐ కారణంగా ఉత్పాదకత పెరుగుతుందని, కొత్త ఉపాధి అవకాశాలు ఉంటాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఏఐ వల్ల కొన్ని రకాల ఉద్యోగాలు ప్రభావితం అవుతాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. తాజాగా ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఆడిటర్లు, అకౌంటెంట్లు ఏఐ కారణంగా ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉందని కేంద్ర ఆర్థిక కార్యదర్శి టివి సోమనాథన్ తెలిపారు. ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ వేగంగా చేయగలదని ఆయన పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాల్లో ఆటోమేషన్‌ను ఏఐ మరింత శక్తివంతంగా మార్చగలదు. కాబట్టి ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ భర్తీ చేయగలదు. భారత్ ఆర్థికవ్యవస్థలోలన క్రెడిట్ రుణాల విస్తరణ భవిష్యత్తులో పెరగనుంది. ప్రస్తుతం దేశ జిడిపిలో ప్రైవేట్ రంగం 55శాతం క్రెడిట్‌ని కలిగి ఉంది. చైనాలో 180 శాతం ఉంది, అయితే ఇది ఆరోగ్యకరమైనదని చెప్పట్లేదు. జిడిపిలో క్రెడిట్ విస్తరణ పెట్టుబడుల వృద్ధిని వేగవంతం చేస్తుందని సోమనాథన్ వివరించారు. ఈ నేపథ్యంలో క్రెడిట్ విస్తరణ ద్వారా అకౌంటెంట్లకు డిమాండ్ మరింత వేగంగా పెరుగుతుందన్నారు. దేశంలో ఆదాయ పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతుండడం కూడా దీనికి దోహదం కానుందని ఆయన వెల్లడించారు.




# టాప్‌గేర్‌లో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్స్ విక్రయాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కొత్తగా రిలీజ్ అయిన ఐఫోన్ 15 అమ్మకాల్లో ఆపిల్ దూసుకుపోతోంది. భారత్‌లో కూడా తొలిసారిగా మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్ విడుదల చేయడంతో సేల్స్ పీక్‌లో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే జోరులో భారత్‌కు ఆపిల్ మరో శుభవార్తను అందించనుంది.ఇండియాలో కొత్తగా ఐఫోన్స్ తయారీ ప్రారంభించిన ఆపిల్, మరో 5 యేళ్లలో తన ఉత్పత్తిని ఐదు రెట్లు పెంచాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తద్వారా గతేడాది 7 బిలియన్ డాలర్లు ఉన్న ప్రొడక్షన్‌ను ఏకంగా 40 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పాయి. కంపెనీ టాప్ 5 మార్కెట్లలో భారత్ ఒకటి కావడం వల్ల కంపెనీ ఆ దిశగా ఆలోచిస్తూ ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత్‌లో ఐఫోన్‌లను తయారు చేస్తున్న ఆపిల్, ఐప్యాడ్‌లు లేదా ల్యాప్‌టాప్‌ల ఉత్పత్తికి ప్రస్తుతమైతే ఎటువంటి ఆలోచన లేదని ఓ ప్రభుత్వాధికారి వెల్లడించారు. ఐటి హార్డ్‌వేవర్‌కు సంబంధించిన పిఎల్ఐ స్కీమ్‌లో పార్టిసిపేట్ చేసి ప్రణాళికలు ప్రస్తుతం లేవన్నారు. వారి దృష్టి అంతా ఉత్పత్తిని పెంచడంపైనే కేంద్రీకరించినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ ప్రపంచవ్యాప్తంగా 191 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లు, 38.36 బిలియన్ డాలర్ల విలువైన ఇతర వేరబుల్, ఇంటి ఉపకరణాలను విక్రయించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లో ఐఫోన్ల అమ్మకాలు 4శాతం మేర 156.77 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక మిగిలిన ఇతర విభాగాల్లో కూడా స్వల్ప క్షీణత నమోదైంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.